



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 350 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 6 సెప్టెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## పిల్లల బాధ్యత మీది..
# మీ బాధ్యత నాది

- నాడు అధ్యాపక ఉద్యోగం వద్దన్నా..
- ఎమ్మెల్యే అవుతానని చెప్పా
- నేర్చుకున్నవి ప్రజలకు ఎలా ఉపయోగపడతాయని ఆలోచిస్తానన్న సీఎం
- ప్రతి టీచర్‌కూ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఉండాలి
- పూర్వ విద్యార్థులు, స్థానికులను భాగస్వాముల్ని చేయాలి
- అప్పుడు పాఠశాలకు అవసరమైన నిధులొస్తాయి. విజ్ఞానం వస్తుంది
- పూర్వ విద్యార్థుల అనుభవాలను పిల్లలకు చెప్పించాలి
- మొదటి సంతకం మెగా డీఎస్సీ దస్త్రంపైనే పెడతానని మాటిచ్చి నిలబెట్టుకున్నాను
- నేను ముఖ్యమంత్రిగా 14 డీఎస్సీలు నిర్వహించాను
- గతంలో టీచర్లు బదిలీల కోసం రాజకీయ నేతల చుట్టూ తిరగాల్సి వచ్చేది




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

దేశంలోనే ఉత్తమ విద్యార్థులుగా మన పిల్లలను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు ఇబ్బంది రాకుండా చూసే బాధ్యత తనదని.. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత టీచర్లు తీసుకోవాలని కోరారు. పిల్లలకు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా వారిలో స్ఫూర్తి నింపి, నైపుణ్యాలను వెలికితీయాలని, నైతిక విలువలు నేర్పాలని సూచించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. 175 మంది ఉపాధ్యాయ, అధ్యాపక, ఆచార్యులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నీలో ప్రతిభ ఉంది.. ఆర్థికశాస్త్రం అధ్యాపకుడిగా పనిచేస్తావా? సిఫార్సు చేస్తానని మా టీచర్ అన్నారు. నేను చేరను.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తానన్నా. గెలుస్తావా అని ఆయన అడిగారు. కచ్చితంగా గెలుస్తాను, గెలిచి వచ్చిన తర్వాత కలుస్తాను అని చెప్పాను. ఎమ్మెల్యేగా గెలిచి, మంత్రినయ్యాను' అని పేర్కొన్నారు. 'గురుపూజోత్సవాన్ని పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తాను.

- మిగతా2లో



# చైనాతో సరిహద్దు వివాదమే అతిపెద్ద సవాల్

- పాకిస్తాన్ తెరచాటు యుద్ధం కూడా సమస్యాత్మకమే
- పొరుగు దేశాల్లోఅస్థిరత మనకు ఆందోళనకరం
- సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యలు

6



# సైనిక శక్తి బలోపేతానికి మెగా డిఫెన్స్ ప్లాన్

- అణుశక్తి యుద్ధనౌకలు, లేజర్ ఆయుధాలు
- సాయుధ దళాలకు హైపర్ సానిక్ క్షిపణులు
- 15 ఏళ్లకు రోడ్ మ్యాప్ సిద్ధం

6




# స్మార్ట్ టీచర్ల అవసరమే ఎక్కువ

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలతో రాష్ట్రపతి ముర్ము



# రాష్ట్రం మీ జాగీరా?

## సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగిన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

- కమీషన్ల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను మీ వాళ్లకు పందేరం చేస్తారా?
- ప్రజల ఆస్తులను దోచుకున్న వ్యక్తిగా ఇదివరకే మీకు పేరుంది
- 2019కి ముందే మూడు దఫాలు సీఎంగా ఉన్న మీరు ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా పెట్టారా?

6

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆరోగ్యశ్రీ బాధ్యత నుంచి మీరు తప్పుకుని ప్రైవేటుకు ఇవ్వడం ఘన కార్యంగా ప్రచారం చేయించుకోవడం సిగ్గుగా లేదా? మా ప్రభుత్వ హయాంలోనే ఏటా రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఈ పథకాన్ని వర్తింపచేశాం. తద్వారా రాష్ట్రంలో 95% కుటుంబాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. ఇక మీరు కొత్తగా చేసేది ఏముంది? అసలు మీ ఇన్సూరెన్స్ పథకం పరిధి రూ.2.5 లక్షలకేనా? లేక రూ.25 లక్షలకా? ఆరోగ్యశ్రీ కింద ఏడాదికి రూ.3,600 కోట్లు ఖర్చు చేయలేని మీరు రూ.5 వేల కోట్లు ప్రీమియంగా ఖర్చు చేస్తారా? ఇది నమ్మదగ్గ విషయమేనా? 'మా ప్రభుత్వ హయాంలో మేం పెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కమీషన్ల కక్కుర్తితో మీ వాళ్లకు పందేరం చేస్తారా? ఈ రాష్ట్రం మీ జాగీరు అనుకుంటున్నారా?' అని సీఎం నారా చంద్రుబాబునాయుడుపై వైఎస్సార్‌సీపీ

- మిగతా2లో

# వివాదాల పరిష్కారానికి.. మధ్యవర్తిత్వం మేలైన మార్గం

- భారత్‌కు కొత్తేమీ కాదు, సమర్థుడైన మధ్యవర్తి శ్రీకృష్ణుడు
- ఈజ్ ఆఫ్ జస్టిస్ వ్యవస్థతోనే సత్వర న్యాయం
- ఏసీఐఏఎం సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

5




# నా లైఫ్ టీచర్ చంద్రబాబు

- అందరం కలిసికట్టుగా ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను సాకారం చేద్దాం
- విద్య గురించి మాట్లాడితే ఏపీ గురించే మాట్లాడాలి
- సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు గురువులంతా ఆచరిస్తే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్(లీప్) విజయవంతమవుతుంది
- మంత్రి నారా లోకేశ్




**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రభుత్వ విద్య గురించి మాట్లాడితే ఏపీ గురించే మాట్లాడాలని, అందరం కలిసికట్టుగా ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను సాకారం చేద్దామని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. "నా లైఫ్ టీచర్ సీఎం చంద్రబాబు. నన్ను తీర్చిద్దింది టీచర్ మంజుల, ప్రిన్సిపల్ రమాదేవి, ఆ తర్వాత పి.నారాయణ, ప్రొఫెసర్ రాజిరెడ్డి. ఈ రోజు విద్యాశాఖ మంత్రిగా మీ ముందు ఉన్నానంటే కారణం ఈ ఐదుగురే. సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు గురువులంతా ఆచరిస్తే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ (లీప్) విజయవంతమవుతుంది.

చంద్రబాబు 13

- మిగతా5లో




## డేంజరస్ చైనాతో..
# దోస్తీయా?

## భారత్, రష్యాపై ట్రంప్ రుసరుసలు

- డ్రాగన్ దుష్ట కౌగిలికి దాసోహం అయ్యాయంటూ భగ్గు... కొత్త పొత్తులు ఎంతకాలమో చూద్దామంటూ సవాళ్లు
- ఎస్‌సీఓ ఫొటో షేర్‌చేస్తూ నిష్టూరాలు.. ట్రంప్‌నకు దీటుగా బదులిస్తున్న రష్యా, చైనా
- విక్టరీ పరేడ్ వేదికగా చైనా బలప్రదర్శన.. ఉక్రెయిన్‌లోకి వచ్చే ఏ దేశమైనా మా శత్రువే: పుతిన్

6

# డయల్ యువర్ కలెక్టర్‌కు రైతుల నుంచి విశేష స్పందన

## ఆలకించారు.. సమస్యను పరిష్కరించారు.. ఎరువుల సరఫరా, సమస్యలపై రైతుల సందేహాల నివృతి

విజయవాడ

నమస్తే సార్.. అంటూ ఓ అన్నదాత నుంచి ఫోన్.. చెప్పండి.. మీ పేరు ఏమిటి? ఎక్కడి నుంచి కాల్ చేస్తున్నారు? ఎలా ఉన్నారు?.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆత్మీయ పలకరింపు.. ఎరువుల సరఫరా, సమస్యలపై రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు శుక్రవారం ఉదయం 8.30 గం. నుంచి 10.30 గం. వరకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి రైతుల నుంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట, ఎ.కొండూరు, తిరువూరు, నందిగామ, గొల్లపూడి.. ఇలా వివిధ ప్రాంతాల నుంచి 45 ఫోన్ కాల్స్ వచ్చాయి. ప్రతి ఫోన్ కాల్‌ను స్వీకరించి.. రైతు చెప్పిన సమస్యను విని, ఆ సమస్యపై అక్కడే ఉన్న అధికారులను ఆరా తీసి, పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. ఎంత విస్తీర్ణంలో పంట వేశారు? ఇప్పటివరకు ఎన్ని కట్టలు తీసుకెళ్లారు? ఇప్పుడు ఎన్ని సంచులు కావాలి? క్షేత్రస్థాయిలో మీకు ఎదురైన ఇబ్బంది ఏమిటి? ఇంత వరకు సంబంధిత సొసైటీకి ఎంత సరఫరా చేశారు? ఈ రోజు ఎంత మొత్తం అందుబాటులో ఉంది.. ఇంకా ఎంత వస్తుంది.. ఇలా





ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా వివరించారు. మోతాదుకు మించి వాడకుండా సూచనలు చేశారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహా ప్రకారం.. వరి నాటు వేసినప్పుడు ఒకటో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు వేసిన 30 రోజులకు రెండో విడతగా ఎకరానికి 30 కిలోలు, నాటు వేసిన 60 రోజులకు మూడో విడతగా ఎకరానికి 30 కిలోలు వేయొచ్చన్నారు. రెండు, మూడో విడతల్లో అధిక దిగుబడులకు, పర్యావరణ పరిరక్షణకు, నేల సారాన్ని కాపాడుకునేందుకు నానో యూరియాను ఉపయోగించాలని సూచించారు. అర లీటర్ నానో యూరియాను స్ప్రే చేస్తే ఒక సంచి యూరియాను వినియోగించినట్లని వివరించగా.. తప్పనిసరిగా నానో యూరియాను వినియోగిస్తామని, తోటి రైతులను కూడా నానో యూరియా ఉపయోగించేలా ప్రోత్సహిస్తామని కొందరు రైతులు చెప్పారు. పంట విస్తీర్ణం, విడతల వారీగా అవసరమైన ఎరువులను పంపిణీ చేసే విషయంలో ఎక్కడా ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వదంతులు నమ్మవద్దని, కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కమాండ్ కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని.. రైతులు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా సహకార అధికారి డా. ఎస్.శ్రీనివాసరెడ్డి, మార్క్ ఫెడ్ అధికారి నాగ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో జునిపర్ ఏఐ-డ్రివెన్ క్యాంపస్ - సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

విజయవాడ

కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఇటీవల తన క్యాంపస్‌లో జునిపర్ ఏఐ-డ్రివెన్ క్యాంపస్ – సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించడంతో డిజిటల్ పరివర్తనలో ఒక మార్గదర్శక అడుగు వేసింది. ఏఐ-డ్రివెన్ నెట్‌వర్కింగ్‌లో ప్రపంచ నాయకుడైన జునిపర్ నెట్‌వర్క్స్ సహకారంతో స్థాపించబడిన ఈ కేంద్రం, భారతదేశంలో ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్, ఏఐ-ఆధారిత డిజిటల్ మౌలిక సదుపాయాలను విద్యా వ్యవస్థలోకి తీసుకురావడానికి ఒక చొరవను సూచిస్తుంది. ఈ ప్రారంభోత్సవానికి జునిపర్ అకాడమీ గ్లోబల్ హెడ్ అర్చన యాదవ్ ముఖ్య అతిథిగా, ఎడ్యు స్కిల్స్ సీఈఓ శుభజీత్ జగదేవ్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. కేఎల్ జునిపర్ ఏఐ-డ్రివెన్ క్యాంపస్ కేవలం ల్యాబ్ కాదు, ప్రతి భాగం – వై-ఫై, వైర్డ్ ల్యాన్ , వ్యాన్, భద్రత మరియు సహకార ప్లాట్‌ఫారమ్‌లు – ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఇంటిగ్రేట్ చేయబడి ఆప్టిమైజ్ చేయబడిన ఒక జీవన డిజిటల్ పర్యావరణ వ్యవస్థ. సాంప్రదాయ నెట్‌వర్కింగ్ ల్యాబ్‌ల మాదిరిగా కాకుండా, ఈ సెంటర్ అఫ్ ఎక్సెన్స్ విద్యార్థులకు కృత్రిమ మేధ



ఆధారిత నెట్‌వర్క్ నిర్వహణ వ్యవస్థలను పరిచయం చేస్తుంది. ఇవి నేర్చుకుంటాయి.. అంచనా వేస్తాయి, స్వీయ-స్వస్థతను అందిస్తాయి, అవి నిరంతరాయంగా కనెక్టివిటీ, అత్యుత్తమ భద్రతను నిర్ధారిస్తాయి. విద్యార్థులు, అధ్యాపకులు గ్లోబల్ డిజిటల్ ఎంటర్‌ప్రైజెస్‌లో అమలు చేయబడిన అదే ప్లాట్‌ఫారమ్‌లైన మిస్ట్ కృత్రిమ మేధ, క్లౌడ్-నేటివ్ ఆర్కెస్ట్రేషన్ టూల్స్, ఎంటర్‌ప్రైజ్-స్కేల్ ఆటోమేషన్ ఫ్రేమ్‌వర్క్‌ల వంటి సాంకేతికతలతో నేరుగా పాల్గొంటారు. కేఎల్ డీమ్డ్-టు-బి యూనివర్సిటీ ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ, తమ విశ్వవిద్యాలయంలో ఏఐ ఆధారిత నెట్‌వర్కింగ్‌ను సమగ్రపరచడం ద్వారా, ప్రపంచవ్యాప్తంగా పరిశ్రమలను రూపొందిస్తున్న సాంకేతికతలకు విద్యార్థులు ప్రత్యక్షంగా బహిర్గతం అయ్యేలా మేము నిర్ధారిస్తున్నామని అన్నారు. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మౌలిక సదుపాయాలతో పాటుగా, ఇది విద్యార్థులను నూతన ఆవిష్కరణలు ఆవిష్కరించడానికి, నాయకత్వం వహించడానికి, ప్రపంచ డిజిటల్ నాయకులుగా మారడానికి సాధికారత కల్పించడం కొరకు సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సీనియర్ నాయకత్వం, ప్రో వైస్-ఛాన్సలర్ (విద్యావేత్తలు) డాక్టర్ కె. రాజశేఖరరావు, డీన్ – స్కిల్లింగ్ డాక్టర్ ఎ. శ్రీనాథ్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రాజేష్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కోసం అకడమిక్ స్టాఫ్ కాలేజ్, ఎస్పీవోసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక రాణి చింతల పాల్గొన్నారు.

## జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్' ప్రారంభం

విజయవాడ




జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్'ను ప్రారంభించామని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌధరీ తెలిపారు. ఈ రగ్ ఉత్సవంలో చేతితో తయారు చేసిన 14 వేలకు పైగా రగ్స్ ప్రదర్శనలో కలవన్నారు. భారతీయ నేతదారులు మన సంప్రదాయ ఆత్మను ఆధునిక డిజైన్‌తో తీర్చిదిద్దారన్నారు. ఈ సారి ఉత్సవం మరింత వైభవంగా ఉందన్నారు. ఈ ఏడాది రగ్ ఉత్సవ్ 2025లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన కలెక్షన్‌లో ఆలం, జెనెసిస్, సవానా, కన్స్ట్రక్షన్, దా హాస్, వుండర్‌కమ్మెర్, కాలిడో, క్లాన్, బేసిస్, లాకునా, ఎర్త్, ఇండస్‌బార్, నోమాడిక్ థ్రెడ్స్, అకార్, కాంటూర్ వంటి సిగ్నేచర్ కలెక్షన్‌లు ఉన్నాయన్నారు. గ్రామీణ కళాకారుల ఊహాశక్తి నుంచి నేరుగా పుట్టుకొచ్చిన సుమారు 200 ప్రత్యేకమైన మంచాహ్ రగ్స్ కూడా ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణ అన్నారు. రెండు వేల వింటేజ్ రగ్స్ (30%–%50 ఏళ్లు), 250 యాంటిక్ రగ్స్ (100 ఏళ్లకు పైబడినవి) కలవన్నారు. ఇవన్నీ చూస్తే ఇది అత్యంత విస్తృతమైన రగ్ ప్రదర్శనల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ప్రపంచ వ్యాపార పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ఎగుమతులపై అధిక పన్నులు ఉన్న ఈ సమయంలో మొదటిసారి మొత్తం కలెక్షన్‌పై 60 శాతం వరకు తగ్గింపు అందిస్తున్నామని పేర్కొన్నారు.

## పిల్లల బాధ్యత మీది.. మీ బాధ్యత నాది

-మొదటిపేజీ తరువాయి

అందుకే సీఎం అయినప్పటి నుంచి ప్రతి ఏడాది దీనికి హాజరవుతున్నా. జీవితంలో ఎవరినైనా మర్చిపోతాం గానీ ఉపాధ్యాయులను మర్చిపోలేం. నాకు చిన్నతనంలో చదువు చెప్పిన భక్తవత్సలం మాస్టారు ఇంకా గుర్తున్నారు. నేను నిత్య విద్యార్థిని. నేర్చుకున్న అంశాలను ప్రజలకు ఎలా ఉపయోగించాలో ఆలోచిస్తుంటాను.

**ఆస్తులు కాదు.. విద్యను అందించాలి**

పిల్లలకు ఆస్తులు కాదు.. విద్యను అందించాలి. మార్కెట్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా పిల్లలకు బోధన అందించాలి. టీచర్లు టెక్నాలజీపై పట్టు సాధించాలి. నేను సీఎం అయిన కొత్తలో ఐఐటీల్లో తెలుగువారే కనిపించేవారు కాదు. ఆ రోజుల్లో చుక్కా రామయ్య ఐఐటీ ప్రవేశపరీక్షకు శిక్షణ ఇవ్వడానికి పరీక్ష పెడితే 10 వేల మంది హాజరయ్యేవారు. ఆయన 100 మందికే సీట్లు ఇచ్చేవారు. సీఎంగా నేను సిఫార్సు చేసినా ఇచ్చేవారు కాదు. ఇప్పుడు ఐఐటీల్లో తెలుగువారే ఎక్కువ సీట్లు సాధిస్తున్నారు. లోకేశ్ చదువు నా భార్య చలవే: సాధారణంగా రాజకీయ నాయకుల కుమారులు పెద్దగా చదువుకోరు. లోకేశ్ మాత్రం స్టాన్‌ఫర్డ్‌లో చదువుకున్నారు. ప్రపంచ బ్యాంకు వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఉద్యోగాలు చేశారు. లోకేశ్ చదువు విషయంలో క్రెడిట్ అంతా నా భార్యదే. నా మనవడు దేవాన్ష్ చాలా ఫాస్ట్‌గా ఉంటాడు. వాడు చెప్పేది నాకే అర్థం కాదు. నేను థియరిటికల్‌గా ఉంటే లోకేశ్‌ది ప్రాక్టికల్ మనస్తత్వం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# రాష్ట్రం మీ జాగీరా?



-మొదటిపేజీ తరువాయి

అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 కంటే ముందు మూడు దఫాలుగా సీఎం ఉన్న మీరు ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా పెట్టారా.. అని నిలదీశారు. కనీసం ఆ ఆలోచనైనా చేశారా అంటూ నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వ ఐదేళ్ల అతి కొద్ది కాలంలోనే తాము ప్రభుత్వ రంగంలో పెట్టిన 17 కాలేజీల్లో ఐదు చోట్ల క్లాసులు ప్రారంభమయ్యాయని, ఎన్నికలు ముగిశాక మరో చోట అడ్మిషన్లు జరిగాయని గుర్తు చేశారు. మిగిలిన పనులు మీరు బాధ్యతగా ముందుకు తీసుకెళ్లి ఉంటే గతేడాది మరో ఐదు.. ఈ ఏడాది మరో 7 కాలేజీల్లో క్లాసులు ప్రారంభమయ్యేవి కాదా? అంటూ సీఎం చంద్రబాబును నిలదీశారు. వాటిని ముందుకు తీసుకెళ్లకుండా ఈ రాష్ట్రానికి ఎందుకు ద్రోహం చేస్తున్నారంటూ సూటిగా ప్రశ్నించారు. తాము పెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్కాంల కోసం నిన్న (గురువారం) కేబినెట్లో ప్రైవేటుపరం చేస్తారా..? ఇది అవినీతిలో మీ బరితెగింపునకు నిదర్శనం కాదా? అంటూ దెప్పి పొడిచారు. దీంతో మీరు చరిత్రహీనుడిగా నిలిచిపోతారని స్పష్టం చేశారు. ఇన్ని పాపాలు చేస్తున్న మిమ్మల్ని ప్రజలు క్షమించరని హెచ్చరించారు. తాము అధికారంలోకి రాగానే ఈ నిర్ణయాలను రద్దు చేస్తామని, ఈ కాలేజీలను మళ్లీ ప్రభుత్వ రంగంలోకే తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

' చంద్రబాబు గారూ.. అనుకున్నంత పని చేశారు. సంపద సృష్టిస్తానని ఎన్నికలకు ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ఆస్తులను పప్పుబెల్లాల మాదిరిగా మీ వాళ్లకు కమీషన్ల కొరకు దోచిపెడుతున్నారు. మేం పెట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను స్కాంల కోసం కేబినెట్లో ప్రైవేటుపరం చేస్తూ నిర్ణయం తీసుకోవడం అవినీతిలో మీ బరితెగింపునకు నిదర్శనం. రాష్ట్రానికి శాశ్వతంగా చేస్తున్న అన్యాయం. ప్రజల ఆస్తులను దోచుకున్న వ్యక్తిగా ఇదివరకే మీకు పేరు ఉంది. దీంతో చరిత్రహీనుడిగా మీరు నిలిచిపోతారు చంద్రబాబు గారూ. ప్రజల కోసం కాకుండా దోపిడీ కోసం నిర్ణయాలు తీసుకోవడానికే మీరు మంత్రివర్గ సమావేశాలు పెట్టుకుంటున్నట్టుగా ఉంది.

' 1923 నుంచి 2019 వరకు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 11. పద్మావతి అటానమస్ కాలేజీతో కలుపుకుంటే మొత్తం 12. 2019కి ముందు మూడు దఫాలు సీఎంగా ఉన్న మీరు, ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా పెట్టారా? కనీసం ఆ ఆలోచన చేశారా? మీరెలాగూ చేయలేదు. కనీసం మా ఐదేళ్ల అతికొద్ది కాలంలో మేము పెట్టిన 17 కాలేజీల్లో 5 చోట్ల కాలేజీలు పూర్తయి, క్లాసులు కూడా ప్రారంభం అయ్యాయి.

ఎన్నికలు ముగిశాక మరో చోట అడ్మిషన్లు కూడా జరిగాయి. మిగిలిన పనులు మీరు బాధ్యతగా ముందుకు తీసుకెళ్లి ఉంటే, గత ఏడాది మరో 5, ఈ ఏడాది మరో 7 కాలేజీల్లో కూడా క్లాసులు స్టార్ట్ అయ్యేవి కదా? మరి వాటిని ముందుకు తీసుకెళ్లకుండా ఈ రాష్ట్రానికి ఎందుకు ద్రోహం చేస్తున్నారు? ప్రస్తుతం ఈ కాలేజీల రాకతో అక్కడ అమాంతంగా విలువ పెరిగిన ఆ కాలేజీల భవనాలు, భూములు కొట్టేయడానికి మీరు వేసిన ప్లానే కదా ఇది? అవినీతి కోసం ఇంతగా తెగిస్తారా?

' మా ప్రభుత్వం వచ్చే నాటికి రాష్ట్రంలో ఉన్న ఎంబీబీఎస్ సీట్లు 2,360. ఈ కొత్త మెడికల్ కాలేజీల ద్వారా సీట్లు మరో 2,550 పెరిగి, 4,910కి చేరుకుంటాయి. మేం పూర్తి చేసి, క్లాసులు ప్రారంభించడంతో కొత్తగా సుమారు 800 సీట్లు భర్తీ కూడా అయ్యాయి. వైద్య విద్యలో ఇదొక అద్భుత కార్యక్రమం అయినప్పుడు దీన్ని దెబ్బ తీయడం ఎంత వరకు సమంజసం? రాష్ట్రంలో అభివృద్ధికి, అత్యాధునిక వైద్యానికి చిరునామాగా నిలిచిన కాలేజీల్లో సగం సీట్లు ఉచితంగా, మరో సగం సీట్లు ప్రైవేటు వాళ్లతో పోలిస్తే తక్కువ ఫీజుతో విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి కదా? కళ్ల ముందే ఫలితాలు కనిపిస్తున్నా, ఈ కాలేజీలను ఎందుకు నాశనం చేస్తున్నారు? ఇక్కడ సరిపడా మెడికల్ సీట్లు లేక పోవడంతో తమ పిల్లలను డాక్టర్లుగా చూడాలనుకుంటున్న తల్లిదండ్రులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఇక్కడ ప్రయివేటు మెడికల్ సీట్లు కొనే స్తోమత లేక, ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్మి ఇతర రాష్ట్రాలకు, జార్జియా, ఉక్రెయిన్, రష్యా, పిలిప్పైన్స్ లాంటి ఇతర దేశాలకు పంపిస్తున్న మాట వాస్తవం కాదా?

ఇలాంటి పరిస్థితుల్లో కూడా పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కౌన్సిల్) మెడికల్ సీట్లు ఇస్తే, వద్దంటూ మీరు లేఖ రాసినప్పుడే మీ కుట్ర ఏంటో బయటపడింది. పేదలకు ఆ జిల్లాలోనే ఉచితంగా సూపర్ స్పెషాలిటీ సేవలు అందాలన్న గొప్ప ఉద్దేశాన్ని నిలువునా దెబ్బ కొడుతున్నారెందుకు చంద్రబాబు గారూ?

' ప్రతి జిల్లాలో వైద్య ఆరోగ్య రంగంలో ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ రంగం కూడా ఉండాలని, అప్పుడే అక్కడ ఈ కొత్త కాలేజీల వల్ల అందుబాటులోకి వచ్చే ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ స్టూడెంట్లు, వివిధ రంగాల్లో ఫ్యాకల్టీలు, సూపర్ స్పెషాల్టీ సేవల కారణంగా మంచి మెడికల్ విద్యతోపాటు, ప్రజలకు కూడా వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని తెలియదా? అప్పుడే ప్రభుత్వ రంగం, ప్రైవేటు ఆస్పత్రులు.. రెండూ సమతుల్యతతో, స్వయం సమృద్ధితో పని చేస్తాయన్న కనీస జ్ఞానం లేదా? లంచాల కోసం, కమీషన్ల కోసం కక్కుర్తితో ప్రజల ఆస్తులను ఇలా మీ వాళ్లకు పందేరం చేస్తారా? ఈ రాష్ట్రం మీ జాగీరు అనుకుంటున్నారా? ఎప్పటికీ మీరే కుర్చీలో ఉంటారని కలలు కంటున్నారా?

' రాష్ట్ర ప్రజలకు సంజీవని లాంటి ఆరోగ్యశ్రీని కూడా మీరు బతకనివ్వలేదు కదా చంద్రబాబు గారూ.. నెట్‌వర్క్ ఆస్పత్రులకు నెలకు ఇవ్వాల్సిన దాదాపు రూ.300 కోట్ల చొప్పున ఈ 15 నెలల్లో రూ.4,500 కోట్లకు గాను, కేవలం రూ.600 కోట్లు మాత్రమే ఇచ్చారు. దాదాపు రూ.4,000 కోట్లు ఎగ్గొట్టి, పేదవాడి ఆరోగ్య భద్రతను భ్రష్టు పట్టించారు.

వైద్యం ఖర్చు రూ.వేయి దాటితే 3,257 ప్రొసీజర్లకు ఉచిత వైద్యం అందించేలా, రూ.25 లక్షల వరకు ప్రభుత్వమే ఉచితంగా భరించేలా ప్రజల కోసం తీసుకొచ్చిన గొప్ప ఆరోగ్యశ్రీ పథకాన్ని నాశనం చేశారు. చివరకు ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తికి ఆ విశ్రాంతి సమయంలో నెలకు రూ.5 వేలు అందించే 'ఆరోగ్య ఆసరా'ను కూడా సమాధి చేశారు. దీనికి సంవత్సరానికి ఇవ్వాల్సిన రూ.450 కోట్లు, ఈ 15 నెలలకుగాను దాదాపుగా రూ.600 కోట్లు పూర్తిగా ఎగ్గొట్టేశారు.

' ఆరోగ్యశ్రీ బాధ్యత నుంచి మీరు తప్పుకుని ప్రైవేటుకు ఇవ్వడం, అదో ఘన కార్యంగా ప్రచారం చేయించుకోవడం సిగ్గుగా లేదా? మా ప్రభుత్వ హయాంలోనే సంవత్సరాదాయం రూ.5 లక్షల లోపు ఉన్న వారందరికీ వర్తింప చేయడం ద్వారా మొత్తంగా రాష్ట్రంలో 95% కుటుంబాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చాం. ఇది వాస్తవం కాదా? ఇక మీరు కొత్తగా చేసేది ఏముంది? మీ ఎల్లో మీడియాలో మోసం చేయడానికి డబ్బా కొట్టుకోవడం ఏంటి?

ఒక్కోచోట, ఒక్కోమాదిరిగా మోసం చేసేందుకు ప్రచారం చేస్తున్నారు. అసలు మీ ఇన్సూరెన్స్ పథకం పరిధి రూ.2.5 లక్షలకేనా? లేక రూ.25 లక్షలకా? అసలు ఈ 3,257 ప్రొసీజర్లు అంటే.. ఆపరేషన్ల ఖర్చు రూ.25 లక్షలదాకా ఉచితం అంటే అప్పుడు ప్రభుత్వం కట్టాల్సిన ప్రీమియం ఏ రూ.5 వేల కోట్లో దాటుతుంది. ఇక్కడ ఆరోగ్యశ్రీ కింద రూ.3,600 కోట్లు ఖర్చు చేయడానికే మనసు లేనివారు... ఇక రూ.5 వేల కోట్లు ప్రీమియంగా ఖర్చు చేస్తారా? ఇది నమ్మదగ్గ విషయమేనా? అంటే దీని అర్థం మళ్లీ మోసం.

' ఒక బాధ్యతగా ప్రభుత్వం చేసే పనికీ, ప్రైవేటు కంపెనీలు చేసే పనికీ తేడా ఉంటుంది కదా చంద్రబాబు గారూ. దేశంలో అనేక ఆరోగ్య బీమా సంస్థల నుంచి క్లెయిముల పరిష్కారంలో వస్తున్న ఇబ్బందులు తెలియనివా? లాభాలు లేకుండా వారు ఇన్సూరెన్స్ వ్యాపారం చేస్తారా? కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చినప్పుడు అన్ని ఆరోగ్య బీమా కంపెనీలు, ప్రైవేటు ఆస్పత్రులు చేతులెత్తేస్తే.. రాష్ట్ర ప్రభుత్వమే ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా చికిత్స అందించింది.

ఇప్పుడు అలాంటి వెసులుబాటు ఉంటుందా? చికిత్సల జాబితాలో లేకపోయినా, ఏ కొత్త వ్యాధి అయినా ప్రభుత్వం తన విచక్షణాధికారాన్ని వినియోగించుకుని వెంటనే ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు అందించే అవకాశాన్ని ప్రజలు ఇప్పుడు కోల్పోతారు కదా.. కేవలం ప్రీమియం పేరిట మీ మనుషులకు చెందిన కంపెనీలకు దోచిపెట్టడానికే మీ ఈ నిర్ణయాలనే ఆరోపణలకు మీ సమాధానం ఏంటి?

' చంద్రబాబు గారూ.. ఇన్ని పాపాలు చేస్తున్న మిమ్మల్ని ప్రజలు క్షమించరు. ఇప్పటికే మీ పట్ల ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. మేం అధికారంలోకి రాగానే ఈ నిర్ణయాలను రద్దు చేస్తాం. ఈ కాలేజీలను తిరిగి ప్రభుత్వ రంగంలోకి తెచ్చుకుంటాం.

# అంబులెన్స్ డ్రైవర్లను ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలని కుట్ర

**పేషంట్ల వద్ద అధికంగా డబ్బులు వసూలు చేయడం మా పద్ధతి కాదు : కావాలనే మాపై బురద చల్లుతున్నారు**

**అంబులేన్స్ కు పదిహేను రోజులకు ఒక కిరాయి.. కిరాయిలు తగ్గిపోయాయి : ఆసుపత్రి అంబులెన్స్ డ్రైవర్ల ఆవేదన**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వెలుపల ఉన్న శ్రీలక్ష్మీ గణపతి అంబులెన్స్ అసోసియేషన్ సభ్యుల ఆవేదన వర్ణనాతీతం. అంబులెన్స్ డ్రైవర్ల వివరాల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రి లోపల మహా ప్రస్థానం,ఐటీడీఏ,పలు సేవా సంస్థలకు సంబంధించిన అంబులెన్స్ లు ఉన్నాయని ఏజెన్సీ ప్రాంతానికి పేషంట్లను తీసుకువెళ్ళడానికి ఐటీడీఏ అంబులెన్స్ ఉంటుందని అంతే తప్ప ఇక్కడినుండి ఏ అంబులెన్స్ ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లకూడదని అసోసియేషన్ సభ్యులు బంటి తెలియచేశారు. ఆయన మాట్లాడుతూ తమది సహజంగా ప్రభుత్వ ఆసుపత్రి బయట ఆటో స్టాండ్ అని ఇతర ప్రాంతాల నుండి పలు అంబులెన్స్ లు ఇక్కడికి వచ్చి తమ ఆటో స్టాండును ఆక్రమించేవారని ఆ సమయంలో పెద్దల సమక్షంలో ఈప్రాంతంలో ఆటో యజమానులే అంబులెన్స్ లు కొనుక్కుని నడుపుకునే విధంగా ఒప్పందం అయ్యిందని అప్పటినుండి అసోసియే షన్ ఆధ్వర్యంలో అంబులెన్స్ లు నడుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మజ్జి ఈశ్వర ప్రసాద్,కార్యదర్శి కాకర వీరబాబు మాట్లాడుతూ ప్రముఖ దినపత్రికలో ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల వద్ద అంబులెన్స్ డ్రైవర్స్ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని కథనం ప్రచురించారని ఆ కథనం పూర్తిగా నిరాధారమన్నారు. అంబులెన్స్ లు ప్రభుత్వ ఆసుపత్రి నుండి రంప చోడవరంకు






తీసుకెళ్లినట్లు ఆ కథనంలో ప్రచురించారని ఐటీడీఏ అంబులెన్స్ తప్ప ప్రైవేట్ అంబులెన్సు రంపచోడవరం వెళ్ళవని అన్నారు. ఆధారాలుంటే చూపమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే కుంభకోణాలు నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి తీసుకురాగా ఆయన అధికారులతో విచారణ జరిపి నలుగురిని సస్పెన్షన్ చేయడం జరిగిందన్నారు. ఆ విషయం గురించి కొంతమంది జీర్ణించుకోలేక అంబులెన్స్ డ్రైవర్లను ఏదో విధంగా ఇబ్బందికి గురిచేయాలనే ఉద్దేశంతో తమపై నిందలు వేస్తున్నారన్నారు. ఎంతో మంది తమ బంధువుల పార్థివ దేహాలను డబ్బులు తీసుకోకుండా ఉచితంగా వారి ప్రాంతాలకు చేర్చిన సంఘటనలు చాలా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే కుంభకోణాలు, పోస్టార్టం రూమ్ వద్ద జరిగే బేరసారాలపై నాయకులు, అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని అంబులెన్స్ డ్రైవర్లు కోరుతున్నారు. సంఘం సభ్యులు మహమ్మద్ భాషా, సత్తిబాబు, రాజేష్, ఉమాశంకర్, శివకుమార్, మణికంఠ, పాలిక ప్రసాద్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.. పేషంట్ల వద్ద అధికంగా డబ్బులు వసూలు చేయడం మా పద్ధతి కాదు.. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే కుంభకోణాలు, పోస్టార్టం రూమ్ వద్ద జరిగే బేరసారాలపై నాయకులు, అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని అంబులెన్స్ డ్రైవర్లు కోరుతున్నారు.

# రాష్ట్రంలో విద్యా వ్యవస్థ దారుణంగా ఉంది

**- చక్క దిద్దడానికి నారా లోకేష్ చర్యలు తీసుకోవాలి..**

**- డిసిసి అధ్యక్షుడు డాక్టర్ టీ.కే విశ్వేశ్వరరెడ్డి విజ్ఞప్తి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ పక్కనపెట్టి రాష్ట్రంలో విద్యావ్యవస్థను చక్కదిద్దడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. ఇప్పటికే జగన్ వెనక ఉన్న వ్యక్తులందరినీ లోపల వేసేసినందున ఇక ఆ వ్యవహారాన్ని పక్కకు పెడితే మంచిదని హితవు పలికారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ చాలా దారుణంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లక్ష నుంచి లక్షా 50 వేలు జీతం తీసుకుంటున్న విద్యా ప్రమాణాలు అంతంత మాత్రం గానే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లోనే చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు ముందుగా ప్రభుత్వ పాఠశాలలో టీచర్లుగా పనిచేస్తున్న వారందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు అసలు లోపం ఎక్కడ ఉందో కనుక్కొని ప్రభుత్వ పాఠశాలలో సీట్లు ఖాళీ లేవు అన్న విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత నారా లోకేష్ పైనే ఉందని పేర్కొన్నారు. ఇదే సమయం లో గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కూడా చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. చాలామంది విద్యార్థులు చదువు పూర్తయిన ఉన్నత ఉద్యోగాలు వచ్చిన వారి సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల వారి సర్టిఫికెట్లు కళాశాలలు



యూనివర్సిటీ ల్లోనే ఉండిపోయాయని తెలిపారు. అసలు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తుందా.. ఇవ్వదా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బొమ్మూరు సాహిత్య పీఠంలో ప్రారంభిస్తున్నట్టు జీవో ఇచ్చి ఆరు నెలలైనా ఇంతవరకు వీసీ, రిజిస్ట్రార్ ఇతర సిబ్బందిని నియమించలేదని ఇలాగైతే అడ్మిషన్లు ఎప్పుడు ప్రారంభిస్తారని నిలదీశారు. అల్లు రామలింగయ్య హోమియో కళాశాలలో పీజీ అడ్మిషన్లు ఈ ఏడాది నిలిచిపోయాయని మళ్లీ పునరుద్ధరించేలా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చొరవ తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కేంద్రం మంజూరు చేసిన 17 మెడికల్ కళాశాలలో 7 నిర్మాణం చేసిందని ఇప్పుడు ప్రభుత్వం మిగిలిన కళాశాలలను పద్ధతిలో ప్రైవేటుకు అప్పజెప్పాలని ప్రయత్నించడం సరికాదన్నారు ప్రైవేటు కళాశాలలో కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సీట్లు తెచ్చుకోవడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలు ఇలాగే కొనసాగితే పేద విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యేది ఎప్పుడు అని ప్రశ్నించారు.

**ఎస్పీ గంగిరెడ్డికి సత్కారం:**

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని టీకే విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సలహాదారు ఎస్పీ గంగిరెడ్డి ని ఘనంగా సత్కరించారు ఆయనకు తెలియటం అలంకరించి పుష్పగుచ్చం, అందజేసి దుస్సాలువాతో సత్కారం చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బతుకును ఇచ్చేవారు బడిపంతులు అని పిల్లల్ని మంచి పౌరులుగా తయారుచేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలి అని కోరారు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో రెండు ఏళ్లపాటు అధ్యాపకులుగా పనిచేయడం మనకు గర్వకారణం అని కొనియాడారు. మాతృదేవోభవ,పితృదేవోభవ ఆచార్యదేవోభవ అన్న నానుడి మేరకు ఉపాధ్యాయులు గౌరవింపబడాలని ఆకాంక్షించారు. టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని కొనియాడారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ గంగిరెడ్డి ఉపాధ్యాయుడుగానే కాకుండా ఎన్ఎస్ఎస్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శ ఉపాధ్యాయుడిగా గెలిచారని ప్రశంసించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జేటి రామారావు, కిషోర్ కుమార్ జైన్, ప్రజాపక్షం కన్వీనర్ దేశిరెడ్డి బలరామ నాయుడు, ఎస్ వి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డిసిసి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వర్ రెడ్డి, దేశిరెడ్డి బల రామనాయుడు స్థానిక ఆర్ట్స్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## విద్యా వ్యాప్తిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం

**రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు నివాళి**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** విద్యా, విజ్ఞాన వ్యాప్తిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమని ఏపీ శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. సెప్టెంబర్ 5వ తేదీన మాజీ రాష్ట్రపతి, ఉత్తమ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటున్న నేపథ్యంలో శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరామ్ ప్రసాద్ , ఏపీ శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి పాల్గొని రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాజశేఖర్, ఆహ్వాన కమిటీ చైర్మన్ పరుచూరి కృష్ణ,న్యాలెడ్జ్ సెంటర్ చైర్మన్ మల్లాది,తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొని రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు.



## మన ఊరు - మన ఎమ్మెల్యే - మన పల్లెబాట

**పి జి ఆర్ ఎస్/ జనవాణి ప్రజా సమస్యల పరిష్కార వేదిక**

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం నాగంపల్లి గ్రామంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మన ఊరు - మన ఎమ్మెల్యే - మన పల్లెబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మితో కలిసి ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజల బాగోగులు అడిగి తెలుసుకుని వారికి ఏదైనా సమస్య ఉంటె వాటి గురించి తెలుసుకుని, వెంటనే సంబంధింత అధికారులతో మాట్లాడారు. గ్రామంలో జనవాణి కార్యక్రమంతో పాటు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం మరియు ఉచిత కంటి వైద్య శిబిరాలను సందర్శించి, ఉచిత వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారితో మాట్లాడి, సదుపాయాలపైన ఆరా తీసి, సంబంధిత వైద్యులతో మాట్లాడారు. జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజల వద్ద నుండి అందుకున్న అర్జీలను విశితంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్పొటర్ కంపెనీలకు ఆగమేఘాలపై జీవోలు ఇస్తున్న కూటమి ప్రభుత్వం

**- కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వని ప్రభుత్వంపై మండిపడ్డ సీఐటీయు**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** బెస్ట్ ప్రైస్ షాప్ రాత్రి సమయంలో అనుమతిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చెయ్యాలని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్మికులకు కనీసవేతనం పెంచుతు జి.ఓ ఇవ్వాల సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ డిమాండ్ చేశారు. స్థానిక శ్యామల సెంటర్ వద్ద సీఐటీయు కార్యాలయంలో సీఐటీయు జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టి.అరుణ్ మాట్లాడుతూ బహుళజాతి కంపెనీ అయినటువంటి బెస్ట్ ప్రైస్ రాత్రి 11గంటల నుండి ఉదయం 6గంటల వరకు లోడింగ్, అన్ లోడింగ్,బిల్లింగ్ వంటి కార్యకలాపాలు నిర్వహించుటకు ప్రభుత్వాన్ని అనుమతి కోరారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం గత సంవత్సరం బడా కంపెనీకు షాప్స్ అండ్ అష్టబ్లిస్మెంట్ చట్టాన్ని సవరిస్తూ ప్రతేక జి.ఓ ఇచ్చిందని విమర్శించారు. ఒక సంవత్సరం కాలం ముగిసినదని బెస్ట్ ప్రైస్ యాజమాన్యం కోరిక మేరకు ప్రభుత్వం మరలా 2025,సెప్టెంబర్ మూడవ తేదీన జీవో నెంబర్ ఆర్ టి 244 విడుదల చేసిందని తెలిపారు. పరిశ్రమలలో కాంట్రాక్టు కార్మికులు ధరలు విపరీతంగా పెరిగాయని, కనీస వేతనాలు పెంచాలని 12 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్నో సార్లు విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలకు లక్షలాది కార్మికుల గోడు పట్టడం లేదుకని బడా కంపెనీల సేవలో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని విమర్శించారు. కార్మిక చట్టాలు రద్దు చేసి ప్రవేటు, కార్పొరేటర్ కంపెనీలకు అనుకూలంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. కార్మికులకు ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్ అమలు చెయ్యకపోయినా ప్రభుత్వాలు, కార్మిక శాఖ స్పందించడంలేదని విమర్శించారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎస్.ఎస్.మూర్తి, బి.పూర్ణిమరాజు,గంటి కృష్ణ,బేబీ రాణి, మాణిక్యాంభ,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## నన్నయ విశ్వవిద్యాలయం లో ఆచార్యుల పోస్టులన్నీ భర్తీ చేయాలి

**విద్యార్థి,యువజన, దళిత ప్రజా సంఘాలు డిమాండ్**



ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఆచార్యులు పోస్టుల ను భర్తీ చేయాలి విద్యార్థి, యువజన,దళిత సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం రాజమండ్రిలోని అంబేద్కర్ భవన్ ఆవరణలో విద్యార్థి, యువజన,దళిత సంఘాల ఉమ్మడి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి డి.వై.ఎఫ్.ఐ జిల్లా కో -కన్వీనర్ డి.అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పి.డి.ఎస్. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వై. భాస్కర్, కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి జవ్వల రాంబాబు,ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకులు కోరుకొండ చిరంజీవి,డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వి.రాంబాబు, మాలమహానాడు రాష్ట్ర నాయకులు జంగం సుబ్బారావు,ఎస్సీ ఎస్టీ గెజిట్రేట్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు పులిదిండి వేణుగోపాల్ తదితర నాయకులు మాట్లాడుతూ నన్నయ యూనివర్సిటీలో గతంలో వివిధ కారణాలు చూపిస్తూ మెయిన్ క్యాంపస్ లో పొలిటికల్ సైన్స్ విభాగంలో ఈ సంవత్సరం అడ్మిషన్స్ నిలుపుదల చేయాలని యాజమాన్యం నిర్ణయించడంతో అన్ని సంఘాలు ఉమ్మడిగా ఉద్యమించడంతో యాజమాన్యం ఈ విద్యా సంవత్సరంలో రాజమండ్రి మెయిన్ క్యాంపస్ నందు పొలిటికల్ సైన్స్ గ్రూపును యధావిధిగా కొనసాగిస్తామని యూనివర్సిటీ యాజమాన్యం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగానే వివిధ గ్రూపుల్లో ఖాళీగా ఉన్న ఆచార్యులు పోస్టులను భర్తీ చేయాలని ముఖ్యంగా పూర్తిగా ఖాళీగా ఉన్న పొలిటికల్ సైన్స్ గ్రూపులో పోస్టులను యుద్ధ ప్రాతిపదికన యాజమాన్యం,ప్రభుత్వం బాధ్యత వహించి భర్తీ చేసి క్లాసులు ప్రారంభానికి ఆటంకం లేకుండా చూడాలని కోరారు. యూనివర్సిటీలో వివిధ రకాల సమస్యలు ఉన్నాయని వాటిని కూడా యాజమాన్యం సకాలంలో పరిష్కరించాలని లేని పక్షంలో ఐక్య ఉద్యమాలు ఎదుర్కోవాల్సి వస్తుందని యూనివర్సిటీ యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఉమ్మడిగా అన్ని సంఘాలు కలిసి కట్టుగా చేసిన కృషి ఫలితంగా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ గ్రూపును ఈ విద్యా సంవత్సరం ఆటంకం లేకుండా కొనసాగించుకోగలిగామని, ఇదే స్పూర్తితో ఐక్యంగా విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం వివిధ సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమాల కొనసాగుతాయని సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు తెలియ జేశారు.ఈ సమావేశంలో పి. డి.ఎస్. యు జిల్లా అధ్యక్షులు భాను ప్రసాద్,రాజమండ్రి కార్యదర్శి దినేష్,కమిటీ సభ్యులు దర్నేశ్,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే.జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాననిధిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## ఉపాధ్యాయ దంపతులకు సన్మానం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం కేంద్రం స్థానిక జ్ఞాననిధి విద్యా నికేతన్ పాఠశాలలో ప్రతీ ఏడాది నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం ఈ ఏడాది ఎంతో ప్రత్యేకంగా పాఠశాల నిర్వాహకులు నిర్వహించారు.తమ సంస్థలో ఉపాధ్యాయులు గా విధులు నిర్వహించే వారికీ మరింత ప్రోత్సాహం కలిగించే విధంగా ఈ కార్యక్రమం జరిగింది. తాము ఎంచుకున్న వృత్తికి మరింత ప్రోత్సాహం ప్రతీ ఉపాధ్యాయుడికి కలిగించింది. ఉపాధ్యాయ దంపతులకు సన్మానం నిర్వహించడం ఎంతో విసిష్టతను సంతరించుకుంది. ఉపాధ్యాయ వృత్తిలో తాము రోజంతా పాఠశాలలో శ్రమించడానికి ఎంతగానో సహకరించే జీవితాభాగస్వామి కష్టాన్ని ఎవరోగాని గుర్తించరు. అటువంటిది తమ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఎంతగానో సహకరిస్తున్న జీవితాభాగ స్వాముల శ్రమను, కష్టానన్నీ గుర్తించి వారిని కూడా ఈ సందర్భంగా సన్మానించడాన్ని బట్టి యాజమాన్యం తమ ఉపాధ్యాయ కుటుంబాల పట్ల తమకున్న నిబద్ధతను తెలియపరిచిందని చెప్పుకోవచ్చు. మనదంతా ఒకే కుటుంభం అనే బలమైన సంకేతాన్ని తమ ఉపాధ్యాయులకు వారి కుటుంబాలకు ఈ కార్యక్రమం ద్వారా సంస్థ యాజమాన్యం బలపరిచింది.తమ సంస్థలో విధులు నిర్వహించే ప్రతీ ఉపాధ్యాయుడిని సత్కారించడం అనేది సర్వసాధారణం,కానీ ఆ ఉపాధ్యాయుడిని ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించే విధంగా వెనక ఉండి నడిపించే జీవిత భాగస్వామిని సత్కారించం అనేది ఎంతో గొప్ప విషయంగా చెప్పవచ్చు. ఈ సందర్భంగా సంస్థ కారస్పాండంట్ దాసరి ప్రసన్న లక్ష్మి, ప్రిన్సిపాల్ దాసరి మంగరాజు తమ ఉపాధ్యాయ దంపతులను సన్మానించారు. విద్యార్థుల కు మరింత మంచి విద్యాభుద్దులు నేర్పాలని తమ సంస్థలో చదువుకునే ప్రతీ విద్యార్థికి ఉన్నత ఆశయాలను కల్పిస్తూ మహోనత శిఖరాలను అధిరోహించే విధంగా బోధన సాగించాలని తమ ఉపాధ్యాయులకు సూచించారు.

# ఎడిటర్ వాయిస్

## అమెరికాను కట్టడి చేయలేమా!

భారత్‌లో ఆనాటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీనే మించిపోయింది ఈనాటి అమెరికా సామ్రాజ్యవాదం. మన దేశాభివృద్ధికి మన పాలకులు అనుసరించే ఆర్థిక అభివృద్ధి, సంరక్షణ విధానాలను ప్రశ్నించేందుకు, ఎదిరించేందుకు అమెరికా ప్రెసిడెంట్ ఎవరు? వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ మొదలైన ప్రాథమిక రంగాల నుంచి పారిశ్రామిక రక్షణ రంగాల వరకు మనం చేపట్టే విధానాలను ఎప్పుడూ వ్యతిరేకించడమేనా? అమెరికా పని. ఇలాంటి బెదిరింపులకు భారత్ లొంగకుండా స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి. జాతీయవాదంతో మనం వలస పాలనను పారదోలినట్టు ఈ సామ్రాజ్యవాదుల నయా వలస పాలనను కూడా పారదోలాలి. అమెరికాలో 50 లక్షల మంది ఇండియన్ అమెరికన్లు ఆ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని తరచూ అభినందిస్తూ ఉంటారు. వీరు పెద్ద టెక్ సంస్థలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫైనాన్షియల్ సంస్థలను నడుపుతున్నారు. విద్యా విధాన నిర్ణయాత్మక సంస్థల్లో కీలక పదవుల్లో ఉన్నారు. అమెరికాకు మనవాళ్లు ఇంత చేస్తున్నా.. ఇండియా పట్ల అమెరికా వ్యవహరిస్తున్న తీరు చూసి వారికి విచారం వేయడం న్యాయమే కదా! అమెరికా తాను ఆపాదించుకున్న ప్రపంచ పెద్దన్న పెద్దరికంతో తాను విశ్వసనీయ భాగస్వామిగా గుర్తించాలంటే అమెరికా కనుసనాల్లో ఉండాల్సిందేనా? వ్యతిరేకిస్తే నియంతగా వ్యవహరిస్తారా? భారతదేశపు మార్కెట్ చాలా పెద్దదని అమెరికాకు తెలుసు. అమెరికాతో మనం శాస్త్ర సాంకేతిక రంగాలలో పోటీ పడుతున్నామని కూడా తెలుసు. మన మానవ వనరులు అమెరికా దేశాభివృద్ధికి ఎలా తోడ్పడుతున్నాయో తెలుసు.. మన ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు, విద్యావంతులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌గా, డాక్టర్స్‌గా ఇతర సేవా రంగాలు, అమెరికా శాస్త్ర సాంకేతిక రంగాలలో తోడ్పడుతున్నారు. మార్కెట్ రీత్యా గాని మానవ వనరుల అభివృద్ధి పరంగా గాని భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అయితే పటిష్టవంతమైన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ నియంత్రణ లేనందున స్వయం పోషకత్వంలో చైనా లాగా మనం నిలదొక్కులేకపోతున్నాం. సామ్యవాద తరహా సమాజం నుంచి పెట్టుబడిదారి సమాజం వైపు అడుగులు వేశాం. దీనివలన ప్రపంచ పెట్టుబడిదారీ దేశాల కనుసనల్లో ముఖ్యంగా అమెరికా విధానాలకు లోబడిపోయే పరిస్థితి ఏర్పడింది. 78 సంవత్సరాలుగా అనేక సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాదం తన ఆదేశాలను పాటించాలని ఇండియా ను బెదిరిస్తుంది. బ్రిటిష్ రాజ్యం నుంచి బిలినియర్ల రాజ్యం వైపుగా భారత్ ఇప్పటికే పునాదులు వేసుకున్నది. ఎందుకంటే మన పెట్టుబడిదారీ వర్గం ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో మమేకమైపోయింది. బడా బుర్జువా వర్గ ప్రయోజనాలను నెరవేరుస్తున్న ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలను, దేశాభివృద్ధిని ఆర్థిక వ్యవస్థ స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకో గలదా? అగ్రరాజ్యం అని చెప్పుకునే అమెరికా తమ పెట్టు బడిదారులను ప్రోత్సహించి ప్రపంచ పెట్టుబడిదారులను నియంత్రించే పరిస్థితి ఉన్నది. నేడు ప్రభుత్వ పాలన పెట్టు బడిదారీ కనుసన్నల్లో కాకుండా ప్రజలను శాస్త్ర సాంకేతిక రంగాలలో మమేకం చేసి వస్తు ఉత్పత్తి చేస్తే ఎవరికీ ఏమీ మనం తీసిపోం. చైనాలో చాలామంది మంత్రులు శాస్త్ర సాంకేతిక రంగాలలో నిష్ణాతులు కావడం వలన అక్కడ ప్రజలు పాలన ఉత్పత్తి ప్రపంచ పోటీని తట్టుకొని అగ్రరాజ్యం అమెరికాను కూడా భయపెడుతున్నది. అటువంటి ప్రభుత్వాలు మనకు ఏవి? నరేంద్ర మోడీ, నెహ్రూ మాదిరి కాకుండా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. పారిశ్రామిక విధానాలలో అడ్డంకులు లేకుండా చేస్తున్నారు. కీలకమైన ఖనిజాలు, ఎలక్ట్రానిక్స్, రక్షణ ఎరువులు, తదితర రంగాలు అభివృద్ధి కోసం మనం ప్రయత్నం చేయాలని 79వ స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించారు. ఇది నెహ్రూ విధానాల కన్నా భిన్నమైనది. స్వావలంబన దిశగా మనదేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ మార్కెట్‌ను సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ప్రపంచ మార్కెట్‌ను ఎదుర్కోవడానికి ఏం చేయాలో ప్రణాళిక రూపకల్పన జరగాలి. ఇప్పుడు అగ్రరాజ్యాన్ని సవాల్ చేసే రీతిలో అభివృద్ధి మన దేశంలో జరగాలి. స్వావలంబనకు భారత్ ఇప్పుడు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# పరమాణు సిద్ధాంత కర్త జాన్ డాల్టన్



ద్రవ్యం, పరమాణువులు, రసాయనిక చర్యలపై అనేక పరిశోధనలు చేసి ఆధునిక పరమాణు సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త, వాతావరణ శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత శాస్త్రవేత్త, జాన్ డాల్టన్. రసాయన శాస్త్రం అభివృద్ధికి, పదార్థాల న్నింటికీ విద్యుత్ ధర్మం ఉందనడానికి, అణుశక్తి వినియోగానికి డాల్టన్ పరమాణు సిద్ధాంతమే బాటలు పరిచింది. ఆయన వాతావరణ శాస్త్రం, వర్ణాంధత్వం మీద కూడా పరిశోధనలు చేశాడు. అణు సిద్ధాంతానికి ఆధునికతను సమకూర్చినవాడుగా చంద్రుడి మీద ఒక క్రేటర్ కు ఈయన పేరు పెట్టారు. ఇంగ్లండ్ లోని ఈగల్స్ ఫీల్డ్ గ్రామంలో ఓ పేద చేనేత కార్మికుడి అయిదుగురి సంతానంలో ఒకడుగా 1766 సెప్టెంబరు 6న పుట్టిన డాల్టన్ చిన్నతనంలోనే సైన్స్, గణితం, ఇంగ్లిషుల్లో పట్టు సాధించాడు. వాతావరణ శాస్త్రం (మెట్రియాలజీ)పై ఆసక్తి పెంచుకుని పరిశీలనకు కావలసిన పరికరాలను స్వయంగా రూపొందించు కున్నాడు. వాతావరణ పీడనం, ఉష్ణోగ్రత, గాలి వేగం, తేమ లాంటి విషయాలను రోజూ నమోదు చేసుకోవడాన్ని ప్రారంభించి జీవితాంతం కొనసాగించాడు. చనిపోయే చివరి రోజు వరకు ఆయన నమోదు చేసిన అంశాలు 2 లక్షల పైమాటే అంటే ఆయన నిర్విరామ కృషి అర్థం అవుతుంది. స్కూల్లో పిల్లలకు చదువు చెప్పడం, తండ్రికి సాయపడడంతో పాటు లాటిన్, గ్రీకు భాషలు నేర్చుకున్నాడు. పాఠశాల ఉపాధ్యాయుడుగా, వాతావరణ శాస్త్రవేత్తగా, రంగు అంధత్వంపై నిపుణుడుగా రూపుదిద్దుకున్నా, ఇరవై ఏడేళ్లకల్లా కళాశాల అధ్యాపకునిగా చేరినా పరిశోధనలు మానలేదు. మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీ, ఆయనకు ఉత్తేజపరిచే మేధో వాతావరణం మరియు ప్రయోగశాల సౌకర్యాలను అందించింది. ఇంగ్లండ్‌లోని కొండలు, లోయలు, పట్టణాలు తదితర ఎన్నో ప్రాంతాల్లో వాతావరణాన్ని పరిశీలించి, ఎక్కడైనా గాలి సమ్మేళనం ఒకేలా ఉందని తేల్చుకున్నాడు. అలా ఆయన చేసిన పరిశోధనల ఫలితంగా 'పాక్షిక పీడన సిద్ధాంతం' చెప్పగలిగాడు. ఆపై రసాయన చర్యలపై దృష్టి సారించి పరమాణు సిద్ధాంతాన్ని అందించాడు. పరమాణువులు ఎలా సంపర్కం చెందుతాయో తెలిపేలా మూలకాలకు డాల్టన్ ఏర్పరిచిన సంకేతాలకు ఇప్పటికీ అదే ప్రాధాన్యత ఉంది. అలాగే మూలకాలు సమ్మేళనంగా ఏర్పడే అంశానికి సంబంధించి 'నిర్దుష్ట అనుపాత నియమం', బహుళ అనుపాత నియమం నిర్వచించాడు. వాతావరణ పీడనాన్ని సూచించే భారమితి, తేమని తెలిపే హైగ్రోమీటర్, మేఘాలు ఏర్పడే విధానాలు, వర్షపాతం, బాష్పీభవనం, తుషారస్థానం గురించిన పరిశోధనలు డాల్టన్ చేసినవే. తన పరిశోధనలకు ఎన్నో డాక్టరేట్లు, పురస్కారాలు పొందాడు. లావోయిసియర్, అతని అనుచరులు భావించినట్లు గాలి ఒక విశాలమైన రసాయన ద్రావకం కాదని , ఒక మిశ్రమంలో ప్రతి వాయువు ద్వారా వచ్చే ఒత్తిడి స్వతంత్రంగా ఉండే ఒక యాంత్రిక వ్యవస్థ ఇతర వాయువుల ద్వారా ఒత్తిడి, మరియు మొత్తం పీడనం ప్రతి వాయువు పీడనాల మొత్తం అని వివరించాడు. ఏకపక్ష వ్యవస్థను ఉపయోగించి, సమ్మేళనాల శాతం కూర్పుల నుండి పరమాణు బరువులను లెక్కించడం కొన సాగించాడు. మిళితం చేయగల రెండు అంశాలు ఉంటే, వాటి కలయికలు ఒక నిర్దిష్ట క్రమంలో సంభవిస్తాయని పేర్కొన్నాడు. డాల్టన్ తన అణు సిద్ధాంతాన్ని 1808 లో ప్రతిపాదించాడుబీ సిద్ధాంతాన్ని శాస్త్రవేత్తలు విశ్వవ్యాప్తంగా ఆమోదించడానికి మరో శతాబ్దం గడిచింది. డాల్టన్ పరమాణు సిద్ధాంతం ప్రకారం... అన్ని పదార్థాలను విడదీయరాని మరియు నాశనం చేయలేని అణువులను విభిన్న ద్రవ్యరాశి మరియు లక్షణాలతో కలిగి ఉంటుందని సూచించింది. దీని కలయిక వాటి మూలకాల యొక్క భౌతిక స్వభావాన్ని నిర్ణయిస్తుంది. ఒక మూలకం యొక్క అన్ని పరమాణువులు ఒకేలా ఉంటాయి. వివిధ మూలకాల అణువులు పరిమాణం మరియు ద్రవ్యరాశిలో విభిన్నంగా ఉంటాయి. పరమాణువుల విభిన్న సంఖ్యా కలయికల ద్వారా సమ్మేళనాలు ఉత్పత్తి చేయబడతాయి. ఆంటోయిన్ లావోసియర్ మరియు జోసెఫ్ ప్రౌస్ట్ రచనలను అధ్యయనం చేయడం, విస్తరించడం ద్వారా డాల్టన్ బహుళ నిష్పత్తిలో నియమాన్ని అభివృద్ధి చేశారు (మొదటి సారిగా 1803 లో సమర్పించారు). వివిధ ఉష్ణోగ్రతలలో గాలి ద్వారా నీటి ఆవిరిని శోషించడం, బాష్పీభవనం, వాయువుల ఉష్ణ విస్తరణపై ఆయనచేసిన కృషి, డాల్టన్ యొక్క పాక్షిక ఒత్తిళ్ల నియమావళికి దారితీసింది. ఇది అణువు యొక్క ఆధునిక సిద్ధాంతం 1803 లో అతని ప్రతిపాదనకు తెలియ జేసింది. ప్రయోగాత్మకంగా, అనుభవ పూర్వక పద్ధతిలో ఫలితాలను పరీక్షించడం ద్వారా డాల్టన్ తన నిర్ధారణలకు చేరుకున్నందున, ఇది అణువు యొక్క మొదటి నిజమైన శాస్త్రీయ సిద్ధాంతాన్ని గుర్తించ బడింది. శాస్త్రవేత్తగా తన ప్రారంభ కెరీర్‌లో, డాల్టన్ రంగు అంధత్వాన్ని కూడా పరిశోధించాడు .ఈ విషయం అతనికి ప్రత్యక్ష అనుభవం ద్వారా సుపరిచితం. పుట్టినప్పటి నుండి ఈ పరిస్థితి అతని మరియు అతని సోదరుడిని ప్రభావితం చేసింది కాబట్టి, అది తప్పనిసరిగా వంశపారంపర్యంగా ఉండాలని డాల్టన్ సిద్ధాంతం చేశాడు. అతను తన సొంత కంటి కణజాలం యొక్క జన్యు విశ్లేషణలో ఆకుపచ్చ రంగును గ్రహించడం కోసం ఫోటోరిసెప్టర్‌ను కోల్పోతున్నట్లు వెల్లడించి నప్పుడు తన సిద్ధాంతాన్ని నిజమని నిరూపించాడు. ఎరుపు – ఆకుపచ్చ రంగు అంధత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఆయన చేసిన కృషి ఫలితంగా, ఈ పరిస్థితిని ఇప్పటికీ "డాల్టోనిజం" అని పిలుస్తారు. డాల్టన్ నిరాడంబరమైన ఉనికిని కొనసాగించాడు. అనేక గౌరవాలను అందు కున్నాడు. డాల్టన్ 1844 లో మరణించే వరకు విస్తృత విషయాలపై తన శాస్త్రీయ పరిశోధనను కొనసాగించాడు. అతను మాంచెస్టర్ లిటరరీ అండ్ ఫిలాసఫికల్ సొసైటీలో క్రియాశీల సభ్యుడిగా,1822 నుండి, రాయల్ సొసైటీలో ఫెలోగా ఉన్నాడు. మాంచెస్టర్‌లో అతని అంత్యక్రియల ఊరేగింపులో 40,000 మందికి పైగా ప్రజలు ఊరేగారంటే ప్రజలకు ఆయనపై గల అభిమానం స్పష్టం అవుతుంది..

# చిరస్మరణీయులు శివారెడ్డి



రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డులకు ఎక్కిన అసమాన కంటి శస్త్ర చికిత్స నిపుణుడు శివారెడ్డి. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదారుగా, భారత రాష్ట్రపతి లి గౌరవ నేత్ర చికిత్సకులుగా పని చేసిన డాక్టర్ పెరుగు శివారెడ్డి (సెప్టెంబర్ 12, 1920 – సెప్టెంబర్ 6, 2005) ఆంధ్రప్రదేశ్ లోని ఒక ప్రఖ్యాత నేత్రవైద్య నిపుణుడు. పెరుగు శివారెడ్డి కర్నూలు జిల్లా దిన్నెదేవర పాడు గ్రామంలో 1920, సెప్టెంబరు 12 న జన్మించారు. ఈయన తండ్రి పి.హెచ్.రెడ్డి. (పెరుగు హుస్సేన్ రెడ్డి – దర్గా దగ్గర జన్మించటంతో ఈ పేరు పెట్టడం జరిగినది). ఆయన 1946లో మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఎం.బి.బి.యస్. (డాక్టరు) పట్టా పొంది 1952లో నేత్ర వైద్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.యస్. పట్టాను స్వీకరించారు. ప్రారంభ ఉద్యోగం మద్రాసు మెడికల్ సర్వీసెస్ లో అసిస్టెంట్ సర్జన్ (1949–53) ఆంధ్ర మెడికల్ కాలెజి, కె.జి (కింగ్ జార్జి) హాస్పిటల్, విశాఖ పట్టణంలో ఆఫ్తాల్మోలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా, అసిస్టెంట్ సర్జన్ గా (1953–56) పనిచేశారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాద్ (1958 – 61) సరోజినీ ఐ హాస్పటల్ ఆహ్వానం మీద అక్కడ సూపరిండెంట్ గా, అఫ్తాల్మాలజీ ప్రొఫెసర్ గా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. 1961–75 కాలంలో రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో చేరారు. అప్తాల్మాలజీ డైరక్టరుగా (1978–81) పోస్టు గ్రాడ్యుయేషన్ స్టడీస్ కు ప్రొఫెసరుగా (1975–78) వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదారుగా, దేశ ప్రథమ పౌరుడి (రాష్ట్రపతి) కి గౌరవ నేత్ర చికిత్సకులుగా నియమితు లయ్యారు. ఉస్మానియా మెడికల్ కాలేజీ అఫ్తాల్మాలజీ విభాగానికి ఎమెరిటస్ ప్రొఫెసర్ గా, చైనా లోని సన్–యట్ సెన్ యూనివర్శిటీ ఆఫ్ మెడిసన్ సంస్థకు విజిటింగ్ ప్రొఫెసర్ గా రాణించారు. గుండె పోటుతో మరణించే వరకు ఆయన హైదరాబాదులోని సరోజినీదేవి కంటి ఆసుపత్రికి డైరెక్టరుగా ఉన్నారు. అనేక దేశాలు పర్యటించారు. అమెరికా అకాడమీ ఆఫ్ అప్తల్మోలజీ వారు కొంతకాలం తమతో ఉండేందుకు ఆహ్వానించి, అపూర్వ గౌరవ మర్యాదలు అందించారు. అనేక దేశాల్లోని సన్నిహిత మిత్రులు తమ దేశాలు వచ్చి, స్థిరపడాలని కోరి ఒత్తిడి చేసినా ఈయన యిష్టపడలేదు.డాక్టర్ శివారెడ్డి ఆంధ్రప్రదేశ్ స్టేట్ అఫ్తాల్మోలాజికల్ అసోషియేషన్ అధ్యక్షులుగాబీ ఆల్ ఇండియా అఫ్తాల్మోజాలికల్ సొసైటీ అధ్యక్షులుగాబీ ఆసియా ఫసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాలజీ ఉపాధ్యక్షులుగాబీ స్థాపక సభ్యులుగాబీ అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ గౌరవ సభ్యులుగాబీ ఇండియన్ నేషనల్ ప్రోగ్రాం ఫర్ ప్రివెన్సన్ ఆఫ్ బ్లయిండ్‌నెస్ గౌరవ సభ్యులుగాబీ ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ఫ్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ మొదలగు పదవులను నిర్వహించారు. మద్రాసు యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ (1946), ఆంధ్ర యూనివర్శిటీలో పోష్ట్ గ్రాడ్యుయేషన్ (1952) పూర్తయిన తర్వాత కూడా మూడు దశాబ్దాల పాటు నేత్ర వైద్య చికిత్సను బోధించారు. 500 మందికి పైగా పోస్ట్ గ్రాడ్యుయేట్లకు శిక్షన అందించారు. దేశ, విదేశాలలో ఈయన శిష్యులు అఫ్తాల్మోజిక్ సర్జన్ లుగా అనేకమంది కీర్తి ప్రతిష్ఠలు పొందుతున్నారు. అనేక గ్రామాలలో కాటరాక్ట్ సమస్యలతో బాధపడే వారున్నారని, ఊరూరా క్యాంపులు నిర్వహించి ప్రజలను ఎడ్యుకేట్ చేశారు. ఆపరేషన్లు నిర్వహించారు. మన దేశంలో ఈ తరహాగా కంటి క్యాంపులు, నిర్వహించడం తొలిసారి. 500 క్యాంపులు, దాదాపు మూడు లక్షల కాటరేక్ట్ ఆపరేషన్లు చేశారు. సొంత డబ్బు చాలా ఖర్చు చేశారు. మొబైల్ సర్వీస్ కూడా ఆర్గనైజ్ చేశారు. రిటైర్ అయిన తర్వాత కూడా రెండు శతాబ్దాల పాటు క్యాంపులు నిర్వహించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలోకూడా క్యాంపులు నిర్వహించి, తద్వారా చికిత్సతో పాటు మందులు కూడా యిచ్చేవారు. ఫుడ్ కూడా పెట్టేవారు. అద్దాలు కూడా యిచ్చేవారు. స్వంత డబ్బు కూడా వ్యయ పరిచేవారు. దేశంలో అత్యున్నత హోదాలలో ఉన్న చాలామందికి చికిత్స చేసి, "విజన్" కల్పించారు. రెండు లక్షల యాభై వేలకు పైగా కంటి శుక్లాల ఆపరేషనులు చేసి అత్యధిక కంటి శుక్లాల ఆపరేషనులు చేసిన డాక్టరుగా గిన్నీస్ ప్రపంచ రికార్డుల కెక్కారు. భారత ప్రభుత్వం నుండి 1971లో పద్మశ్రీ, 1977లో పద్మభూషణ్ పురస్కారాలను పొందారు. ఈయన విశాఖపట్నం, వరంగల్, కర్నూలులలో ప్రాంతీయ నేత్ర వైద్యశాలల యేర్పాటుకు చాల కృషి చేశారు. 1990లో కర్నూలులో స్థాపించబడిన ప్రభుత్వ నేత్ర వైద్యశాల ఆయన పేరున స్థాపింప బడింది. ప్రఖ్యాత తెలుగు హీరో మెగాస్టార్ చిరంజీవి తన పేరున స్థాపించిన చిరంజీవి నేత్ర వైద్యశాల కొరకు శివారెడ్డి గారి సలహాలను కోరి, ఆయన సూచనలను పాటించారు.కంటి చికిత్సలతో పాటు సోషల్ యాక్టివిటీస్ కూడా అనేకం చేశారు. గ్రంథ రచనలు చేశారు. దేశ, విదేశీ ప్రత్రికల్లో సైంటిఫిక్ ఆర్టికల్స్ అనేకం రాసారు. 1985 నుంచి భారతీయ విద్యాభవన్ కు ఛైర్మన్ గా యున్నారు. సిబిఐటి బోర్డులో ఉన్నత పదవులను అలంక రించారు. అళాసాగర్ సాంస్కృతిక సంస్థకు అధ్యక్షులుగా కొంతకాలం ఉన్నారు. ఈ విధంగా పలు సోషల్ ఏక్టివిటీస్ లో ఉండేవారు. దేశంలోనే పేరెన్నిక గన్న సరోజినీ దేవి కంటి హాస్పటల్ కీర్తి ప్రతిష్ఠలను ఈయన సారథ్య నైపుణ్యం, మార్గదర్శకత్వాలే ప్రధాన కారణాలు. కార్నియల్ గ్రాఫ్టింగ్ రంగంలో ప్రత్యేకంగా ఘనకీర్తి నార్జించటనికి గల కారణం కూడా ఈయన ప్రతిభే. అంతర్జాతీయ మెడిసన్ జర్నల్స్ లో దాదాపు 30 పరిశోధనా పత్రాలను వెలువ రించారు. 1973 లో జర్మనీ దేశంలోని మ్యూనిచ్ లో జరిగిన ఇంటర్నేసహ్నల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఆఫ్తాల్మోలజీలో ఈయన కనుగొన్న చాలా అరుదైన క్రిమికి (అకసేరుక జీవి) సంబంధించిన సమాచారం అందించారు. తర్వాతి కాలంలో దానికి ఈయన పేరు మీదనే %+శీతీఎఖు =వఎఎ% అని నామకరణం చేశారు. డాక్టర్ శివారెడ్డికి అనేక ప్రతిష్ఠాత్మక గౌరవాలు, అవార్డులు అందాయి. 1970 లో పద్మశ్రీబీ 1977 లో పద్మభూషణ్‌బీ వెంకటేశ్వర యూనివర్శిటీ వారిచే డి.ఎస్.సి. (1980) బీ 1981 లో అమెరికన్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి గెస్ట్ ఆఫ్ హానర్‌బీ 1981 లో డాక్టర్ బి.సి.రాయ్ నేషనల్ అవార్డుబీ లక్ష కాటరేక్ట్ ఆపరేషన్లు పూర్తిచేసిన సందర్భంగా దేశ ప్రధానిచే మెమెంటో బహూకరణబీ 1985 లో ఆసియా–పసిఫిక్ అకాడమీ ఆఫ్ అఫ్తాల్మోలజీ వారి జీన్ రిజాల్ మెడల్ (ఆసియా – పసిఫిక్ అకాడమీ ఆఫ్ ఆఫ్తాల్ మొకజీ వారిచే) ఆడెన్ వాలా ఓరేషన్ గోల్డ్ మెడల్ మొదలగునవి. ఈయన 2005 ఆగస్టులో పార్కిన్సన్స్ వ్యాధికి గురై, సెప్టెంబరు 6న గుండెపోటుతో మరణించారు. 85 ఏళ్లు జీవించి, స్ఫూర్తిదాతగా నిలిచిన డాక్టర్ శివారెడ్డి తెలుగు వారికి గర్వకారకులు, చిరస్మరణీయులు.

# ఉపాధ్యాయ వృత్తి ని చేపట్టడం పూర్వ జన్మ సుకృతం





రాయవరం లో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురు ఉపాధ్యాయులు ఎంపిక

మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా 17 మంది కి సత్కారం

సంబరం లా సాగిన ఉపాధ్యాయ దినోత్సవం

**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్:** సమాజంలో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, అన్నిటికంటే విలువైన వృత్తి అని మండల విద్యాశాఖాధికారి వై సూర్యనారాయణ పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రాయవరంలో గల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశం మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి వై సూర్యనారాయణ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా ఇటీవల జిల్లాలో, మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన ఉపాధ్యాయులను సత్కరించారు. తొలుత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన కోరుమిల్లి వెంకటరమణ, ఎన్.ఆదినారాయణ, గరగ సీతాదేవి, ఎస్.సింగ్ బాబు లను ఉపాధ్యాయ సంఘాలు అధికారులు,అతిధుల సమక్షంలో ఘనంగా సత్కరించాయి. అనంతరం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులకు గౌరవం సత్కారాలు అందిస్తూ, ఉత్తమ ప్రధానోపాధ్యాయులు గా పసలపూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకట రమణ ను ఎంపిక చేసి సత్కరించారు. పసలపూడి కాంప్లెక్స్ నుండి జయలక్ష్మి,మాధవి,కుమారి, సోమిరెడ్డి లు, ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికవగా, రాయవరం కాంప్లెక్స్ నుండి శ్రీనివాస్, వీర శేఖరరావు,విజయ్ కుమార్, చంద్రకళ లు ఎంపికయ్యారు. చెల్లూరు కాంప్లెక్స్ నుండి సత్యకుమారి,విజయ్ కుమార్, కృష్ణ మోహన్,శ్రీరామ ప్రతాప్ లు, వెంటూరు కాంప్లెక్స్ నుండి హరి సూర్యనారాయణ, పుష్ప వాణి, మహాలక్ష్మి, వీర వెంకట రాజు లను మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారికి అవార్డు ల ప్రధానం చేసి గౌరవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ని చేపట్టడం పూర్వ జన్మ సుకృతం అని తమపై చూపిన అభిమానానికి పొంగిపోయారు. ఈ కార్యక్రమం అనంతరం మండల పరిపాలన శాఖ అధికారి వై.ఎన్.ఎన్.గోపాల్, ఉపాధ్యాయురాలు గా సేవలందిస్తున్న ఆయన సతీమణి రామలక్ష్మి లను ఉపాధ్యాయులు, అతిథులు కలిసి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు నల్లమిల్లి మంగతాయారు వెంకటరెడ్డి,లొల్లి గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు,యోగా గురువు వెలగల ఫణికృష్ణా రెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొనగా, మండల పరిపాలన అధికారి వై.ఎన్.ఎన్.గోపాల్, డివైఈవో రామలక్ష్మణ మూర్తి, యు.టి.ఎఫ్ నాయకులు కడలి శ్రీనివాస్, జి. మురలీకృష్ణ, జి.అప్పారావు, ఎస్.టి.యు నాయకులు వై. విశ్వేశ్వరరావు,పి. వెంకట రమణ, సి.పి.ఎస్ నాయకులు డి.సతీష్, కె.వి.ఆర్ నానాజీ మండలంలోని ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మండపేట లో ఘనంగా ఈద్ మిలద్ ఉన్ నబీ వేడుకలు






అంతర్జాతీయ ఇస్లాం ప్రసంగీకులు డాక్టర్ మహమ్మద్ అహమద్ మిజ్ బాహి ప్రసంగించారు...


**మండపేట టౌన్. విశ్వం వాయిస్ న్యూస్:** శాంతి సామరస్యం ద్వారా ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారని మండపేట జామియా మస్జిద్ ఇమామ్ గులాం మొహమ్మద్ ముర్షిద్ రజ్వీ పేర్కొన్నారు. సోదర భావంతో మెలగాలని ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం సందేశం అందించారని కొనియాడారు. మండపేటలో మహనీయ మహమ్మద్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లెం వారి 1500 వ మిలాద్ వున్ నబీ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జయంతి వేడుకలు సందర్భంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. కలువపువ్వు సెంటర్ వద్ద జామియా మస్జిద్ ఇమామ్ మహమ్మద్ గులాం మొహమ్మద్ ముర్షిద్ రజ్వీ పచ్చ జెండా ఊపి ర్యాలీ ఆరంభించారు. కలువపువ్వు సెంటర్ వద్ద వున్న జామియా మస్జిద్ నుండి ముస్లిం లు శాంతి ర్యాలీ నిర్వహించారు. టౌన్ హాల్ గౌరీశంకర్ వీధి, రైతు బజార్, గాంధీనగర్, పార్థసారథి నగర్,బిక్కిన అమ్మన నగర్, బస్ స్టాండ్, రాజారత్న సెంటర్ మీదుగా మెయిన్ రోడ్డు లో ర్యాలీ సాగింది. అనంతరం కేపీ రోడ్డు , రథం సెంటర్, టిడిపి కార్యాలయం రోడ్డు, వల్లూరి వారి వీధి మీదుగా రావులపేట లోని శ్రీమతి డొక్కా సీతమ్మ మునిసిపల్ కమ్యూనిటీ హాల్ వద్ద కు చేరింది.అనంతరం స్థానిక డొక్కా సీతమ్మ మున్సిపల్ కమ్యూనిటీ హాల్లో మహాప్రవక్త జీవిత విశేషాలు అనే అంశంపై ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. విదేశాల్లో పలుచోట్ల ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసి అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన డాక్టర్ మహమ్మద్ అహ్మద్ మిజ్ బాహి మాట్లాడుతూ ప్రతి సమాజంలోనూ అసమానతలు, అణిచివేత ఉంటాయన్నారు. సాంఘిక దురాచారాలు అధిగమించి అసమానతలు తొలగించి అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయ మహమ్మద్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లెం వారు సమాజంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. మానవులంతా సహోదర భావంతో మేలగాలని వర్ణ బేధం వర్గబేదం ,పేద ధనిక బేధాలు ఇస్లాంలో ఉండవన్నారు. ఇక్కడ అందరూ సమానమే అని పేర్కొన్నారు. దీనికి కారణం మహనీయ మహమ్మద్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లెం వారు జీవితాంతం సమానత్వం పై ఆచరించి చూపారని పేర్కొన్నారు. ప్రజలందరూ శాంతి సౌభాగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. మహనీయ మహమ్మద్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లెం వారి జీవితంలోని ముఖ్య సంఘటనలను వివరించారు. అనంతరం మండపేట హన్నపి అహలె సున్నత్ జామియా మస్జీద్ ఇమామ్ మొహమ్మద్ గులాం మహమ్మద్ ముర్షిద్ రజ్వి ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. శుక్రవారం కావడంతో జామియా మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి నుండి డొక్కా సీతమ్మ కళ్యాణ మండపానికి చేరుకొని అక్కడ విందు ఏర్పాటు చేశారు. అందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండపేట లోని నాలుగు మసీదులకు చెందిన బాధ్యులు కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ కన్వీనర్ సయ్యద్ ఇబ్రహీం, మండపేట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇబ్రహీం, మండపేట జామియా మసీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ అతవుర్ రహ్మాన్ ఎండి ఖాదిరి కరీం, సయ్యద్ రబ్బాని, మెకానిక్ కరీం,ఎండి గయసుద్దీన్ , సయ్యద్ అలీషా గాంధీ, సయ్యద్ ఇస్మాయిల్, అర్షద్, షేక్ గౌస్ మొహిద్దిన్, షేక్ బిలాల్, ఎండి సర్కార్,విజయలక్ష్మి నగర్ మజీద్ అధ్యక్షులు మౌలాలి, షేక్ మౌలానా, బాదుల్లా, మండపేట గాంధీనగర్ అల్ అమీనా మస్జిద్ అధ్యక్షులు ఎండి రహీం, సైదిల్ పేట హంజా మసీదు అధ్యక్షులు హర్షి తదితరులు తో పాటు పెద్ద సంఖ్యలో ముస్లింలు హాజరయ్యారు. మండపేట టౌన్ సి ఐ సురేష్ ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సావిత్రీబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి

ఛీత్కారాల మధ్య చదువు నేర్పిన భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలి సేవలు గుర్తించాలి

అకుంఠిత దీక్షతో సాగిన సావిత్రి భాయి పూలే కి తగిన గౌరవం దక్కాలి

ఎం.బీ.సి సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు డిమాండ్




**రామచంద్రపురం, ద్రాక్షారామ,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతికూల పరిస్థితుల మధ్య విద్యాభ్యాసం, విద్యా బోధన చేసి భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా పేరుగాంచిన మహాత్మా జ్యోతిరావు పూలే భార్య శ్రీమతి సావిత్రీబాయి పూలే కు దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చి గౌరవించాలని రామచంద్రపురం నియోజకవర్గ ఎం.బీ.సి సంఘం అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన సతీమణి మత్స్యకార మహిళా సహకార సంఘం అధ్యక్షురాలు, న్యాయవాది యాట్ల రోజారాణి తో కలిసి, ద్రాక్షారామ గ్రామంలోని మసీదు సెంటర్ నందు గల మహాత్మా పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాట్ల మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన, మహాత్మా జ్యోతిరావు పూలే తో కలిసి1848 జనవరి 1న మహారాష్ట్ర పూణే లోని విశ్రాంబాగ్ వాడ లో, దేశం లోనే తొలి బాలికల పాఠశాల సావిత్రి భాయి పూలే స్థాపించి నడిపారని, ఇది నచ్చని ఆనాటి అగ్రవర్ణ పెత్తందారీ కులాల వారు. పాఠశాలకు వెళ్ళే దారిలో సావిత్రీబాయి పై బురద జల్లుతూ, పేద ముద్దలు వేయడం, రాళ్ళు విసరడం, అసభ్యకర పదజాలం తో దూషించడం వంటి వేదింపులకు పాల్పడినా బెదరకుండా ప్రతీ రోజూ ఇంటి నుండి పాఠశాలకు వెళ్ళే ముందు సంచిలో ఒక చీర పెట్టుకొని వెళ్ళి, బురద పడినా తట్టుకుని,సంచిలో ఉన్న చీరను మార్చుకొని పాఠశాలలో బాలికలకు విద్యాబ్యాసం నేర్పించే వారని గుర్తు చేశారు. అంతటి గొప్ప మహనీయులైన దంపతుల విగ్రహాలు పెట్టడం మా అదృష్టం గా భావిస్తున్నామని పేర్కొన్నారు. దేశ ప్రగతి కోసం సావిత్రి బాయి పూలే చేసిన త్యాగాన్ని గుర్తించి, కేంద్ర ప్రభుత్వం ఆమె జయంతి ని అధికారికంగా నిర్వహించాలని, ఆమెకు అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ప్లకార్డులను ప్రదర్శించారు.

## జిఎస్టి రద్దు పై ఎల్.ఐ.సి యూనియన్ హర్షం వ్యక్తం చేసింది



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ఎల్ఐసి పాలసీలపై జిఎస్టి రద్దు పై ఎల్ఐసి యూనియన్ హర్ష వ్యక్తం చేసింది ఎల్ఐసి పాలసీ పై జిఎస్టి రద్దు పై ఈరోజు అమలాపురం ఎల్ఐసి ఏవో యూనియన్ అమలాపురం యూనియన్ అధ్యక్షుడు సానబోయిన వీరభద్రరావు ఆధ్వర్యంలో జిఎస్టిపై హర్షం వ్యక్తం చేశారు రద్దుకు సహకరించిన పార్లమెంట్ సభ్యులకు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గుమ్మలూరి వినాయక రావు ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగేంద్ర కుమార్ ట్రెజరర్ శివ స్వామి కడలి శ్రీనివాసరావు కేత వీరస్వామి మట్ట దుర్గా శ్రీనివాస్ గౌడ్ అధికారపు బాబ్జి కోరుమిల్లి మధు ఓలేటి లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## శాంతియుత వాతావరణంలో నిమజ్జనాలు జరగాలి...

రూరల్ సీఐ పీ దొరరాజు...



**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా గణనాధుల నిమజ్జనాలు శాంతియుత వాతావరణంలో జరగాలని మండపేట రూరల్ సీఐ పీ దొరరాజు సూచించారు. మండలంలోని ఏడిదలో శుక్రవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనాల సమయంలో అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యక్రమాలు, డీజేలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఊరేగింపుల్లో పిల్లలను తీసుకెళ్లరాదని, విద్యుత్ వైర్లకు దూరంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిర్దేశించిన ప్రదేశాల్లో, నిర్ణీత సమయానికే నిమజ్జనాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు.

## విజయ్ ను వరించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్హతలు, బోధనా పద్ధతులు విద్యార్థుల విజయాన్ని ప్రోత్సహించడం, విద్యార్థులతో అనుబంధం ఏర్పరుచు కోవడం, పరస్పరం బలమైన సమాచార నైపుణ్యాలు, జీవితకాల అభ్యాసం పట్ల నిబద్ధత కలిగి ఉండటం, ఒక బ్యాచిలర్ డిగ్రీ వంటి అధికారిక విద్యార్హతతో పాటు, విద్యార్థుల అవసరాలను అర్థం చేసుకోవడం, వారిని విజయం వైపు ప్రేరేపించడం వంటి సామర్థ్యాలు వంటి సుగుణాలు కలిగిన ఉపాధ్యాయులకు లభించే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ఏ కొద్ది మందికి లభిస్తాయి. ఆ కొద్ది మందిలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలు, కళాశాలకు ఉపాధ్యాయుడు డాక్టర్ వై.శేషు విజయ్ కిరణ్ ఒకరు. ఈయనకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. భారత దేశానికి రెండవ రాష్ట్రపతిగా, మొదటి ఉప రాష్ట్రపతిగా పని చేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి గురుపూజోత్సవం సందర్భంగా శేషువిజయ్ కు ఈ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం అలుమినీ ఆడిటోరియంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కాకినాడ నగరం, పెద్దాపురం ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ సంయుక్తంగా ఈ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని బహూకరించారు. కిరణ్ ను ఘనంగా సన్మానించారు. ఎంతో కష్టమైన ఫిజిక్స్ సబ్జెక్టును శంఖవరంలో 12 ఏళ్ళుగా విద్యార్థులకు సులభమైన రీతిలో బోధించడంలో మంచి నైపుణ్యంతో బోధిస్తున్నారు. ఎన్సీఈఆర్టీ, సిబిఎస్సి టెక్స్ట్ బుక్స్ రూపకల్పనలోను, ఫిజిక్స్ లెసన్ ప్లాన్ తయారు చేయడంలోనూ లోగడ రాష్ట్ర స్థాయిలో కిరణ్ ప్రధానమైన పాత్ర పోషించారు. ఈయన్ని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.వీర్రాజు, శంఖవరం మండలం విద్యాశాఖ అధికారులు సూరిశెట్టి వెంకటరమణ, టి.గోవింద్, స్కూల్ కమిటీ చైర్మన్ జి.లక్ష్మీజ్యోతి, పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగుదేశం పార్టీ పూర్వ ప్రచార కార్యదర్శి పర్వత సురేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సలాం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా, టీచర్స్ డే ను పురస్కరించుకుని అమలాపురంలో ప్రఖ్యాత, ప్రముఖ సలాం హాస్పిటల్స్ అధినేత ఆభూజి నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఎన్నో ఏళుగా సేవలందించిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.షాన్వాజ్, ఛాంబర్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వర రావు (చిట్టిబాబు), రాష్ట్ర హ్యాండ్ క్రాఫ్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన ఆర్.డి.యస్.ప్రసాద్, నల్లా నానాజీ పాల్గొన్నారు. సత్కారం పొందిన వారిలో ఉపాధ్యాయులు యల్లమిల్లి పాండురంగారావు, బి ఆర్ కామేశ్వర రావు, మన్యం మాస్టారు, చింతా రామారావు, బొక్క రామకృష్ణ, పి.ఎస్ శిరోమణి, కొప్పిశెట్టి వెంకటేశ్వర్లు, బి.యన్ వెంకటేశ్వర రావు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న శ్యామల




**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం పంచాయతీ కొర్లపాటి వారి పాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని చిక్కాల శ్యామల కుమారి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. పాఠశాల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులను సమన్వయపరిచి విద్యార్థుల సంఖ్య రెట్టింపు చేయడం లో కృషి చేసినందుకు స్వచంధ సంస్థలను ప్రోత్సహించి వరద బాధితులకు విరాళాలు సేకరించి సహాయం చేయడం లో శ్యామల కుమారి తోడ్పడ్డారు. దాతల సహకారంతో విద్యార్థులకు అవసరమైన వైట్ యూనిఫామ్స్ నోట్ బుక్స్ వగైరాలు అందించటంలో కృషి చేసినందుకు గాను ఈ పురస్కారం ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎం.పీ.పి.దొమ్మేటి వెంకటేశ్వర రావు, ఏం. పీ. డి. ఓ ఏ. పి ఎల్ నరసింహం, ఏం. ఈ. ఓ లు కే. వెంకటేశ్వర రావు, మోకా ప్రకాష్ పలువురు ఉపాద్యాయులు మరియు వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు పేరెంట్స్ కమిటీ సభ్యులు శ్యామల కుమారి ని అభినందించిన వారిలో ఉన్నారు.

## ఎల్ఐసి ఆఫ్ ఇండియా 69వ భీమ వారోత్సవాలు సందర్బంగా హెల్త్ వాక్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసి ఆఫ్ ఇండియా 69వ భీమ వారోత్సవాల సందర్భంగా 5 9 2025 న అమలాపురం బ్రాంచ్ కార్యాలయం ఆధ్వర్యంలో బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి నాయకత్వంలో హెల్త్ వాక్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉద్యోగులు డెవలప్మెంట్ ఆఫీసర్లు ఏజెంట్స్ హెల్త్ వాక్ నిర్వహించి ఎల్ఐసి యొక్క ప్రాముఖ్యతను 69 సంవత్సరాల నుండి సాధించిన ఘనతను, ఎల్ఐసి నూతన పథకాల వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను అందించారు ఈ కార్యక్రమంలో అంబాజీపేట సాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ కుమార్ ఏబీఎం మధుబాబు డెవలప్మెంట్ ఆఫీసర్స్ రమేష్ బాబు ఎన్ సుబ్రహ్మణ్యం దుర్గాప్రసాద్ శ్రీకాంత్ ఆఫీసర్స్ శేషగిరి, స్వామి, శ్రీ రాములు, చక్రవర్తి, స్టాప్ యూనియన్ నాయకులు అర్జున్ వీరేంద్ర జీవివి సత్యనారాయణ మరియు ఏజెంట్స్ ఏ నాగేంద్ర కుమార్, శ్యాంబాబు, సుబ్రమణ్యం మొదలగు వారు పాల్గొన్నారు

## నడిపూడి గ్రామంలో దారుణం


**అమలాపురం రూరల్ విశ్వం వాయిస్ న్యూస్** సెప్టెంబర్ 5 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ నడిపూడి గ్రామం శివారు మెట్ల రాంజీ కాలనీ రాత్రి భర్త దొమ్మేటి రాంబాబు పై భార్య అతి కిరాతకంగా దాడి చేసింది ఈ దాడిలో భర్త మృతి చెందాడు మృతుడు కాకినాడ ఆర్టీసీ చీఫ్ మినిస్టర్ లో పనిచేస్తున్నట్లు, అలాగే భార్య పట్ల నిర్లక్ష్యంగా ఉన్నాడని హత్యకు పాల్పడినట్లు పోలీసులు కు సమాచారంలో తెలియవచ్చు పూర్తి సమాచారం పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది



## తంటికొండ శ్రీవారి ఆలయానికి నూతన రూపకల్పన

**ఎమ్మెల్యే ,టిటిడి బోర్డు మెంబెర్ జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** తంటికొండ దేవస్థానాన్ని పునర్నిర్మాణం చేసి నియోజకవర్గ ప్రజలకు కానుకగా ఇస్తానని జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. ఇందుకు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నాడు గోకవరం మండలం తంటికొండ కొండపై వేంచేసియున్న స్వయంభు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దేవాదాయ అధికారులతో కలిసి ఆయన దర్శించుకోవడం జరిగింది. దేవస్థాన చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూకు , దేవాదాయ అధికారులకు వేద మంత్రోచ్ఛారణలతో వేద పండితులు ఘన స్వాగతం పలికారు.గుడిని విశాలంగా కట్టేందుకు దేవదాయ ఉద్యోగులతో ఇంజనీర్లతో సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే నెహ్రూ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ టిటిడి బోర్డు మెంబర్ గా నాకు ఉన్నటువంటి అవకాశాన్ని ఉపయోగించుకొని తంటికొండ గుడి పూర్తిగా అభివృద్ధి చేసి చూపిస్తానని, రానున్న 2027 పుష్కరాలకు జగ్గంపేట నియోజకవర్గం ప్రజలకు కానుక అందిస్తారని, అందుకుగాను ప్రణాలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆలయ పునర్నిర్మానంతోపాటు ముఖ మండపము, ప్రాకార మండపము, రాజగోపురము, ధ్వజస్తంభం అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు. తంటికొండకు ఈశాన్యంలో ఎంతో విశాలమైన చెరువు ఉండడం వల్ల దానిని కోనేరుగా అభివృద్ధి చేస్తామన్నారు .కాలినడకన వచ్చే భక్తులకు కోనేరు వద్ద నుంచి కొండకు నడిచి వచ్చే విధంగా ప్రత్యేక మార్గం ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి అన్నదాన భవనమును మరొక చోటుకు మార్చే విధంగా కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## హైదరాబాద్‌లో జరిగేవిశ్వజన కళామండలి 49వ వార్షికోత్సవ సభకు తరలిరండ

**రాష్ట్ర అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు**



**తాళ్ళరేవు, విశ్వంవాయిస్:** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో విశ్వజన కళామండలి 49వ వార్షికోత్సవ సభ ఈనెల 7వ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాదు రవీంద్రభారతిలో భారీసభ ఘనంగా నిర్వహించబడుతుంది, ఈ సభకు తరలిరావాలని విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు పిలుపునిచ్చారు. భారతదేశంలో దళితులు యొక్క స్థితిగతులపై చర్చ జరుగుతుందని తెలుగు రెండు రాష్ట్రాల నుంచి దళిత మేధావులు సంఘాల నాయకులు వస్తున్నారు. ఈ సభకు విచ్చేసి సభనుజయప్రదం చేయవలసిందిగా వడ్డిఏడుకొండలు పిలుపునిచ్చారు.

## లయన్స్ క్లబ్ 980వ రోజు అభాగ్యులకు అన్నదానం



**తాళ్ళరేవు, విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలోని తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం ద్వారా భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు తాళ్ళరేవు రీజియన్ చైర్ పర్సన్ బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నాటికి 980 రోజులునుండి నిరంతరాయంగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం దాతలు ఏర్పాటుచేసిన భోజనాలను మండలంలోని పలువురు అభాగ్యులకు అందజేశారు. చాలా రోజులుగా లయన్స్ క్లబ్ చేస్తున్న ఈ సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాతలు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మండపంలో రిఫరల్ ఆస్పత్రి ఉచిత వైద్య శిబిరం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం మండపంలో సీతయ్యమ్మపేట రిఫరల్ 24 గంటల ఎమర్జెన్సీ హాస్పిటల్ శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. స్థానిక సచివాలయం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో హైపర్ టెన్షన్, డయాబెటిస్, కంటి, చెవి, రక్త, బీపీ, గుండె, షుగర్ తదితర అనారోగ్య సమస్యలపై 200 మంది పెద్దలు, పిల్లలకు రిఫరల్ ఆస్పత్రి వైద్యుల బృందం డాక్టర్ వజ్రాణి, డా. విష్ణు, డా. ఫరూక్ లతో పాటు పారామెడికల్ సిబ్బంది పి.సత్యనారాయణ, దడాల సత్తిబాబు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి ఉచిత చికిత్సను చేసి, మందులను ఉచితంగా అందించారు. అలాగే తల్లి, బిడ్డల సంపూర్ణ ఆరోగ్యం, పోషకాహార సేవనంపై వైద్యుల బృందం ప్రత్యేక అవగాహన కల్పించింది.వైద్య శిబిరం విజయవంతం కావడానికి జర్తా వెంకటరమణ, జర్తా ముసలయ్య, బత్తిన పోతురాజు సహకారం అందించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలను, వైద్యాన్ని పొందడానికి రిఫరల్ ఆస్పత్రి వైద్య బృందం ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగ పడిందని గ్రామస్తులు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ తరహా ఉచిత వైద్య శిబిరాలను తరచుగా ఏర్పాటు చేసి ప్రతీ కుటుంబానికీ మరింత ఎక్కువ వైద్య సేవలను అందించాలని వైద్య బృందాన్ని గ్రామస్తులు కోరారు. రిఫరల్ ఆస్పత్రి వైద్యులు, నిర్వాహకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వాకచర్ల వరలక్ష్మి కుమారి




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు శుక్రవారం కాకినాడలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు.
గురుపూజోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షన్మోహన్,డి ఈ వో డి.రమేష్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా జగ్గంపేట మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికైన జగ్గంపేట ఎం పి పి ఎస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వాకచర్ల వరలక్ష్మి కుమారి కి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎమ్మెల్యే చేతుల మీదుగా మొత్తం ఉపాధ్యాయ అవార్డును అందజేసి, సత్కరించారు.ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత మాట్లాడుతూ తనకు ఈ అవార్డును రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, విద్యాశాఖ అధికారులకు సహచర ఉద్యోగులకు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ ఇతర పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు గ్రహీత జగ్గంపేటఎస్జిటి,మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంబేద్కర్ నగర్ పాఠశాలలో పనిచేస్తున్న వాకచర్ల వరలక్ష్మి కుమారి మండల విద్యాశాఖ అధికారులు ఆర్ స్వామి ఏ సుబ్రహ్మణ్యేశ్వర రావు సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రముఖులు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు పి వి వి సత్యనారాయణ,ఎం వి సాయిరాం, మండల అధ్యక్షులు గొర్రెల వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు,మారిశెట్టి భద్రం,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, బొండాడ నూకరాజు, మానేపల్లి బంగార్రాజు, కొత్త బైరవకృష్ణ ఆర్యవైశ్య ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు..

## ఏపీ స్టేట్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా సత్యవేణి గెద్దాడ

**అభినందించి ఆశీస్సులు అందించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాలనీకి చెందిన జగ్గంపేట టౌన్ టిడిపి మహిళ అధ్యక్షురాలు సత్యవేణి గెద్దాడ కు ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. శుక్రవారం ఆమె జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆమెను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని అనడానికి నిదర్శనం నేనేనని ఎన్నికలకు ముందు మహిళా శక్తి కమిటీలో పని చేసి సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం మేమందరం కృషి చేశామని అదే విధంగా జగ్గంపేట టిడిపి మహిళా అధ్యక్షురాలుగా పనిచేస్తున్న నాకు మా ఆరాధ్య దైవం మా ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నన్ను గుర్తించి ప్రభుత్వం ద్వారా ఈ కార్పొరేషన్ డైరెక్టర్ నియమించినందుకు వారికి జీవితకాలం రుణపడి ఉంటానని ప్రభుత్వం ద్వారా మా కార్పొరేషన్ రాష్ట్రస్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా పనిచేస్తానని సత్యవేణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాంద్రంగి రాంబాబు, ఏలేటి బాబి, రాయి సాయి, పీ లా మహేష్, కుంచే తాతాజీ, మురళి రాజు, కొండ్రోతు శ్రీను, సాంబత్తుల చంద్రశేఖర్, వేలిశెట్టి బుజ్జి, కోడూరి రమేష్, ముక్కా పాలు బాబు, హరి గోపాల్, బాలు రెడ్డి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉత్తమ ఉపాధ్యాయులకు టీచర్స్ డే సందర్భంగా ఎం పి జె ఘన సన్మానం




**కాకినాడ, విశ్వంవాయిస్:** కాకినాడలో ప్రైవేట్ మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో అత్యుత్తమ సేవలందిస్తున్న 40 ఉపాధ్యాయులను, టీచర్స్ డే సందర్భంగా శుక్రవారం ఎన్ ఎఫ్ సీల్ రోడ్డులో గల ఏ ఎం ఐ ఇ హాల్‌లో ఎంపీజే జిల్లా అధ్యక్షులు హలీమ్ గారి ఆధ్వర్యంలో లో ఘనంగా సన్మానించింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ప్రైవేట్ స్కూల్ హెడ్మాస్టర్స్, మండల విద్యాశాఖధికారులు , సామాజిక కార్యకర్తలు, ఎం పి జె సభ్యులు, మరియు ఆడిటర్ నిహారిక పాల్గొన్నారు. ఎం పి జె కాకినాడ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హలీం మాట్లాడుతూ, “ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర కలిగి ఉన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ప్రేరణాధారంగా ఉంటాడు. ఈ కార్యక్రమం ద్వారాఎం పి జె సంస్థ ఉపాధ్యాయుల కృషిని గుర్తించి వారిని ప్రోత్సహించడం లక్ష్యంగాను, ఉపాధ్యాయుల సేవలను గుర్తించడం సమాజానికి ఒక గౌరవ సూచిక అని పేర్కొన్నారు. ఆయన ఉపాధ్యాయుల కృషిని, సమాజంలో వారి పాత్రను, విద్యార్థుల జీవితాలపై వీరి ప్రభావాన్ని విశదీకరించారు. ప్రత్యేక అతిథి బాదం బాలకృష్ణ, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, మాట్లాడుతూ, “ఉత్తమ ఉపాధ్యాయులను ప్రోత్సహించడం సమాజానికి ఒక గొప్ప సందేశం. ఎం పి జె సేవలను ప్రత్యేకంగా ప్రశంసి%శీ%చారు. ఉపాధ్యాయుల కృషి వల్ల విద్యార్థులు మంచి వ్యక్తులుగా ఎదగగలుగుతారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుంది” అని తెలిపారు. కాకినాడ అర్బన్ మండల ఎం ఇ ఓ లు: కేవివి సత్యనారాయణ, రవి రూరల్ మండలఎమ్ ఇ ఓ లు: రంగారావు , బి. శ్రీనివాస్ గౌరవ అతిథులుగా హాజరై ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ అభినందనలు తెలిపారు. ప్రతి ఎం ఈఓ ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల భవిష్యత్తుపై వారిని ప్రభావితం చేసే శక్తిని గుర్తిస్తూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో 40 ఉత్తమ ఉపాధ్యాయులకు పుష్ప మాలలు , షాల్, మెడల్, మెమెంటో, ఫ్రూట్స్, సర్టిఫికెట్లు మరియు ఇతర బహుమతులు అందజేయబడ్డాయి. ఈ బహుమతులు ఉపాధ్యాయుల కృషిని గుర్తించడమే కాకుండా, వారిని మరింత ప్రేరేపించేలా రూపొందించబడ్డాయి. ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేకంగా గుర్తింపు పొందుతూ, వారిని ఉత్సాహభరితంగా సన్మానించడం జరిగింది. ఆడిటర్ నిహారిక మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశ నిర్మాతలు అని కొనియాడారు. ఆమె ఇందులో పాల్గొనడం చాలా సంతోషముగా ఉందని తెలిపారు. ఎం పి జె సభ్యులు కార్యక్రమంలో పాల్గొని, ఉపాధ్యాయుల కృషిని ప్రోత్సహిస్తూ, సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంలో సహాయపడ్డారు. హాజరైన హెడ్మాస్టర్స్, సామాజిక కార్యకర్తలు మరియు ఇతర ప్రముఖులు కూడా ఉపాధ్యాయుల కృషి, ఎం పి జె సేవలను ప్రశంసిస్తూ, కార్యక్రమానికి ఘనతను చేకూర్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ, వారి కృషి, దృఢనిశ్చయం, మరియు విద్యార్థుల భవిష్యత్తుపై వారిచ్చే సానుకూల ప్రభావం వివరించబడ్డాయి. ఎం పి జె సభ్యులు, హాజరైన ప్రతి అతిథి మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రత్యేక కృషి చేశారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుల ప్రేరణ, ఎం పి జె సేవల ప్రభావం, మరియు సమాజానికి విద్యా ప్రాధాన్యతను గుర్తించే విధంగా ఘనంగా ముగిసింది. ప్రతీ ఉపాధ్యాయుడు సన్మానానికి ఎంపిక చేయబడినందుకు గర్వంగా ఉన్నారని వ్యక్తం చేశారు. ఏం జె ఎఫ్ సేవలు మరియు ఉపాధ్యాయుల కృషిని గుర్తించే ఈ ఘన కార్యక్రమం స్థానిక మీడియా, విద్యాసంస్థలు, మరియు సమాజానికి ఒక ఉదాహరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో 150 మంది పాల్గొన్నారు. మొహమ్మద్ హలీమ్ జిల్లా అధ్యక్షులు, మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, కాకినాడ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. తొలుత డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ , విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించారని, రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి భారత దేశానికి రాష్ట్రపతి పదవి అలంకరించిన మహనీయుడన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి.శేఖర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే భాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.అప్పనమ్మ ,కె.శకుంతల,జి.హారతి,కె.శైలజ, ఎమ్. నాగమోహన్ రావు, ఆర్. మౌనిక,జి.సాయి కుమార్, బి.శ్రీనివాసరావు, ఎన్.ఆనంద్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట లైన్స్ క్లబ్ స్కూల్ కరస్పెడెంటు పి సురేష్ అధ్యక్షతన స్థానిక లైన్స్ క్లబ్ స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఉపాధ్యాయుడిగా ఉత్తమ సేవలు అందించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్ ఉమామహేశ్వరరావు లైన్స్ స్కూల్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. అవార్డు గ్రహీత ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ విలువలతో కూడిన విద్యను ఉపాధ్యాయుల ద్వారా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దేశానికి, రాష్ట్రానికి, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కంటే ఉదయ్ భాస్కర్ చౌదరి, లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ ఎం. బాలగంగాధర్ రావు, లైన్స్ క్లబ్ డిసి సభ్యులు కొత్త కొండబాబు, వి గంగాధర్, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న పి ఆదిలక్ష్మి, సెక్రటరీ వి రామారావు కోడూరి శ్రీనివాస్, స్కూలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



## ముగ్గురు బైక్ దొంగలు అరెస్ట్- డీఎస్పీ వై శ్రీకాంత్.

12 బైకులు స్వాధీనం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** గాదరాడ గ్రామానికి చెందిన ముగ్గురు బైక్ దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 12 బైకులు స్వాధీనం చేసుకున్నట్లు రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి వై శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం కోరుకొండ ఎస్సై నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో డీఎస్పీ శ్రీకాంత్ మాట్లాడుతూ గాదరాడ గ్రామానికి చెందిన అల్లాడి విజయకుమార్, వనం సురేష్, వనం లోవరాజు జూదం, మద్యం వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి, అక్రమంగా డబ్బు సంపాదించాలన దురుద్దేశంతో ఇళ్ల వద్ద పార్కు చేసిన వాహనాలను రాత్రి వేళలో దొంగిలిస్తున్నట్లు తెలిపారు. కోరుకొండ పోలీసులకు రాబడిన సమాచారం ప్రకారం గాదరాడలో వారిని అరెస్టు చేసి, వారి వద్ద నుండి 12 బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయి అల్లాడి విజయకుమార్ పై కోరుకొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కాగా, ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నాడన్నారు. ముద్దాయిలపై కేసు నమోదు చేసి, రాజమహేంద్రవరం కోర్టుకు తరలిస్తున్నామన్నారు. ఈ కేసులో చేకచక్యం ప్రదర్శించిన హెడ్ కానిస్టేబుల్ వి శ్రీను, పవన్, వరప్రసాద్, పాపినాయుడులను డిఎస్పి వై శ్రీకాంత్,సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్, ఎస్సై నాగార్జున అభినందించారు.

## వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

- వృద్ధులకు పింఛన్ల పంపిణి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** వాకర్స్ యోగా అండ్ లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక వి.టి.డిగ్రీ కళాశాల లోని ఆనందా గార్డెన్స్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం,వృద్ధాప్య పింఛన్ల పంపిణి కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఉపాధ్యాయులు మొల్లేటి సూర్య నారాయణ(రిటైర్డ్ టీచర్),తాళ్ళూరి సునీల్ కుమార్ (రిటైర్డ్ పిఈటి) షేక్ మదీనా బాషా (లెక్కల టీచర్)లను క్లబ్ సెక్రటరీ గుబ్బల గంగాభవాని వేదిక మీదకు ఆహ్వానించారు.
ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు నిర్వహించాల్సిన బాధ్యత గురించి,తమ అనుభవాల ను సభలో అందరికీ తెలియచేశారు.ఈ సంస్థ ఇటువంటి కార్య కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని,క్లబ్ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాను అందిస్తామని చెప్పారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా పదవ తరగతి చదువుతున్న ఒక పేద విద్యార్థికి రూ.8వేలు క్లబ్ తరుపున అందించడం జరిగింది.80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున రూ.40 వేలు వృద్ధాప్య పింఛన్లు రూపంలో ముఖ్య అతిథులు అందించారు. వృద్ధులకు అల్పాహారాన్ని క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు,బ్రెడ్,పండ్లను మొగల్తూరు అరుణ (సాఫ్ట్ వేర్,హైదరాబాదు), అందించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు క్లబ్ సభ్యులు చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భేరి రత్నాంబ,గీసాల సరోజిని, రాళ్ళబండి సత్యవాణి, కె.ధనలక్ష్మి, వి.అవనిజ, ఎల్.ప్రభాకర్, ఆర్ వి వి సత్య నారాయణ, వెంకటేశ్వర్లు, తొగరు సత్యనారాయణ,క్లబ్ సభ్యులు కాశీ విశ్వనాథం, అనసూరి శ్రీనివాస్,గీసాల బాపూజీ,రామి నాయుడు, బొల్లా పెద సత్తిబాబు,శీలం రామకృష్ణ,లంకే శ్రీదేవి, మొగల్తూరు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగంతో కక్షపూరిత రాజకీయాలు

- అరెస్టు చేసి రోజులు గడుస్తున్నా కేసు ట్రయిల్ ఎక్కడ ?
- ప్రజాస్వామ్యంలో ఈ విధానం మంచిది కాదు
- రేపొద్దున మా ప్రభుత్వం వచ్చాక పూర్తిస్థాయి విచారణ ఉంటుంది
- సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు కట్టి వేధింపులా?
- మీ ప్రభుత్వంలో చేసే తప్పులకు తగిన మూల్యం చెల్లించక తప్పదు
- సెంట్రల్ జైలు దగ్గర మీడియాతో మాజీ భరత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** చంద్రబాబు ప్రభుత్వంలో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరిట కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని మాజీ ఎంపీ, వైస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విమర్శించారు. సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డిని కలవడానికి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్, కర్ణాటకకు చెందిన శాసనసభ్యులు ఎన్.ఆర్ విశ్వనాథన్, సి. విష్ణు రెడ్డి లతో కల్సి సెంట్రల్ జైలు బయట భరత్ మీడియాతో మాట్లాడారు. విపక్షంలో ఉన్నపుడు ప్రస్తుత లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ రాష్ట్రంలో తిరిగారని, అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఏవిధంగా నడుపుతున్నారో అందరూ చూస్తున్నారని అన్నారు. మిథున్ రెడ్డిని అరెస్టు చేసి సుమారు 45రోజులు, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను అరెస్టు చేసి వందరోజులు, చెవిరెడ్డి భాస్కర రెడ్డిని అరెస్టు చేసి 80రోజులు అయిందని భరత్ ప్రస్తావించారు. అసలు ఈ కేసులో ఎప్పుడు ట్రయిల్ చేసారని ఆయన ప్రశ్నించారు. మనీ ట్రయిల్ ఎలా జరిగింది, ఎక్కడ జరిగింది అనేది ఏది తేల్చకుండా కేవలం జైలులో పెట్టాలనే ఉద్దేశ్యంతోనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని భరత్ విమర్శించారు. చంద్రబాబు కంటే ఎక్కువ రోజులు మిదున్ రెడ్డిని జైలులో పెడితే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీద కక్ష తీర్చుకున్నట్లు అవుతుందన్న భావన కన్పిస్తోందని ఆయన వాపోయారు. రేపొద్దున మా ప్రభుత్వం వచ్చాక, దీనిపై పూర్తిస్థాయి విచారణ ఉంటుందని, చేసిన వ్యవహారాలకు శిక్షార్హులు అవుతారని భరత్ అన్నారు. రైతులకు యూరియా అందించే విధానంపై సోషల్ మీడియాలో పోస్టులు పెడితే, నాన్ బెయిల్ బుల్ సెక్షన్లతో అరెస్టు చేయడం దారుణమని భరత్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎల్లకాలం చంద్రబాబు ప్రభుత్వం ఉండదని గుర్తుపెట్టు కోవాలన్నారు.తప్పులకు మూల్యం చెల్లించక తప్పదని ఆయన స్పష్టంచేసారు.

# తెలుగుదేశం హయాంలోనే అభివృద్ధి జరిగిందనేది వాస్తవం

అవగాహనగల నాయకత్వం ఉండడమే ఇందుకు కారణం
4...5ఏళ్లుగా ప్రజలు అడుగుతున్న సమస్యలను గత ప్రభుత్వం పెడచెవిన పెట్టింది
డివైడర్లు వేయడమో, వాటికి నాలుగు బిళ్ళలు పెట్టడమో అభివృద్ధి కాదు.
ప్రజావసరాలను తీర్చడమే అభివృద్ధి.. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
46వ డివిజన్లో డ్రైనేజి అభివృద్ధికి శంకుస్థాపన



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** గతంలో తెలుగుదేశం హయాంలో అభివృద్ధి చూసారని,ఇప్పుడు కూడా చూస్తున్నారని, వార్డులో అభివృద్ధి అనేది తెలుగుదేశం హయాంలోనే జరిగిందన్నది వాస్తవమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పష్టం చేసారు. స్థానిక 46వ డివిజన్ టీచర్స్ కాలనిలో రూ.16 లక్షలతో సీసీ డ్రైనేజి నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేసారు. అలాగే వెంకటాపురం రామాలయం వద్ద విద్యుత్ లో వోల్టేజి సమస్య పరిష్కారానికి ఒక ట్రాన్స్ఫర్మర్స్ ప్రారంభించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ అవగాహన గల నాయకత్వం ఇక్కడ ఉండడమే అభివృద్ధికి కారణమన్నారు. కూటమి పరంగా మరింత బలంగా ఉన్నామన్నారు. ప్రజలకు ఏది అవసరమో గుర్తించి అందుకు తగ్గట్టు పనులు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఇప్పుడు రూ. 16 లక్షల పనులే కాకుండా మరో రూ. 50 లక్షల పనులు టెండర్ ప్రక్రియలో ఉన్నాయని, త్వరలో అవి కూడా మొదలవుతాయని ఎమ్మెల్యే వాసు తెలిపారు. గడిచిన నాలుగైదు ఏళ్ళుగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఇక్కడి ప్రజలు అడుగుతూనే ఉన్నారని, అయితే గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఇప్పుడు డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేయడమే కాకుండా రూ 8లక్షలతో ఒక ట్రాన్స్ ఫార్మర్ కూడా ప్రారంభించుకున్నామని ఆయన చెప్పారు. సిటీ నియోజక వర్గంలో ఇటీవల 35 నుంచి 40 ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాటుచేసినట్లు ఎమ్మెల్యే వాసు తెలిపారు. ప్రజల సమస్యలపై స్పందించి అవసరమైన ప్రతిపనీ చేస్తామని ఆయన ప్రకటించారు. రోడ్లకు డివైడర్లు వేయడమే, వాటికి నాలుగు బిళ్ళలు పెట్టడమో అభివృద్ధి కాదని,అలాగే క్వారీ దగ్గరకొచ్చేసరికి ఎగిరిపోయే రాళ్లు పెట్టడమో అభివృద్ధి అనుకుంటే సరిపోదని ఎమ్మెల్యే వాసు వ్యాఖ్యానించారు. వీధుల్లో నివసించే ప్రజల అవసరాలు తీర్చడమే అభివృద్ధి అని ఆయన అన్నారు. అందుకే ఎప్పటికప్పుడు మమ్మల్ని గెలిపించుకుంటూ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశీ నవీన్ కుమార్, మొకమాటి సత్యనారాయణ, అగురు ధన్ రాజ్, తురకల నిర్మల, మండల రవి, పిడిమి ప్రకాష్, కేబుల్ మురళి, సందక లక్ష్మణరావు, మండల నాయుడు, జాకీ బూర రమణ,బూర కల్పన, కవులూరి వెంకటరావు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను సన్మానించుకోవడం అందరి కర్తవ్యం

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఆవిష్కరణలో పలువురు వక్తలు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :**భావి భారతపౌరులను తయారుచేసే భాధ్యత కలిగిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం అందరి కర్తవ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం కొంతమూరు గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రాధమిక మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్యవాన్ని పురస్కరించుకొని కొంతమూరు లయన్స్ క్లబ్ సౌజన్యంతో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం ప్రతిస్థాపన కార్యక్రమం జరిగింది. విగ్రహదాత పామర్తి నాగరాజు విరాళంతో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని జోన్ చైర్మన్ లయన్. ఆనంద్ కుమార్ ఆవిష్కరించారు. నాగరాజు అధ్యర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులను క్లబ్ మెంటార్ లయన్. బాబు సార్, లయన్ సలాది శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి భాస్కరరాజు,కోశాధికారి శంకర్,లయిన్ సభ్యులు శమంతకమణి,పామర్తి దుర్గా ప్రసాద్ లతో పాటు కాకినాడ పుష్కర్ క్లబ్ అధ్యక్షురాలు ఎస్. ఆదిత్య భార్గవి, షణ్ముఖ పీఠం వ్యవస్థాపకులు కంద స్వామి, గ్రామ పెద్దలు చెరుకూరి రత్నాజీ ప్రాధమిక సహకార కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ అడ్డాల శ్రీనివాస్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ యామన నారాయణ, తెలుగుదేశం నాయకులు బంగారాజు, రూరల్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఉమర్, జనసేన కోలమూరు గ్రామ వైస్ ప్రసిడెంట్ పఠాన్ బాషా, గార్డ్స్ ఫర్ ఆర్ టి జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు, జాతీయ మహిళా కన్వీనర్ విజయభారతిలు హెడ్ మాస్టర్ మోహినిని టీచర్స్ ను శాలువాలు, పూలమాలలు దండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు వక్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాధమిక సహకార కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ అడ్డాల శ్రీనివాస్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ యామన నారాయణ, తెలుగుదేశం పార్టీ రూరల్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ఉమర్, జనసేన కోలమూరు గ్రామ వైస్ ప్రసిడెంట్ పఠాన్ బాషా, వడ్లమూరి సుబ్రహ్మణ్యం, కోమలి నూకరాజు, బత్తుల వెంకట్రావు, మేస్త్రి కృష్ణార్జున, అమరావతి, మాస్టర్ ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాట్యాచార్య సప్పా దుర్గాప్రసాద్ కు గురుపూజ

- పాదపూజ చేసిన దేశ విదేశాల శిష్యులు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రముఖ నాట్యాచార్యుడు, నర్తన ఋషి డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ కు నటరాజ నృత్య నికేతన్ లో ఘనంగా గురుపూజ జరిగింది. దేశ విదేశాల నుంచి హాజరైన శిష్యులు ఆయన సత్కరించడమేకాకుండా పుష్పాలతో పాదపూజ చేసి గురువు పట్ల తమ అభిమానాన్ని,గౌరవాన్ని చాటుకున్నారు. విదేశాల నుండి శ్రీమతి హారిక, శ్రీమతి స్రవంతి, చేతివ్రాత నిపుణులు రాజేష్ ఖన్నా, డి. శ్రీనివాస్, తదితర ప్రముఖులు గురుపూజ చేసి సప్పాను నూతన వస్త్రాలతో, పూలదండలతో సత్కరించడమే గాక, పుష్పాలు సమర్పించి పాదపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు శిష్యులు, పాల్గొన్నారు.

## విద్యా బాల మందిర్లో డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ రాధాకృష్ణ విద్యావేత్త మరియు రాజనీతిజ్ఞుడుగా ఇరవై శతాబ్దపు విద్యా వర్గాలలో అత్యంత గుర్తింపు పొందిన మరియు ప్రభావవంతమైన భారతీయ ఆలోచన పరులలో ఒకరు,విద్యా సమాజానికి పునాది అని మరియు ఉపాధ్యాయులు దాని రూపశిల్పులు అని విశ్వసించారు.అందుకే ఆయన జన్మదినోత్సావాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారు భారత ఉపరాష్ట్రపతి 1952-1962 కాలంలో రాష్ట్రపతిగా 1962-1967 కాలంలో పనిచేసారు. ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, రామోజు, పూర్ణ చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న టీ.ఇ.ఎస్.రాజకుమారి

- అవార్డ్ అందుకోవడం చాలా ఆనందం గా ఉంది




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం వేదికగా తూర్పు గోదావరి జిల్లాలో ఉపాధ్యాయులకు ప్రతిష్ఠాత్మకమైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించడం జరిగింది. ఈ అవార్డులు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయి మరియు విద్యారంగంలో ప్రగతి సాధించిన ఉపాధ్యాయుల కృషిని గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా యంత్రాంగం చేపట్టిన చిరు సత్కారమని వక్తలు కొనియాడారు.ఈ సందర్భంగా రాజమహేంద్రవరం రూరల్ ఎంపీపీ స్కూల్ సాటిలైట్ సిటీ సి బ్లాక్ లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న టీ.ఇ.ఎస్. రాజకుమారి ఈ అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆ స్కూలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా రాజమహేంద్రిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం ఉదయం గోకవరం బస్టాండ్ సమీపంలో రాజమహేంద్రి మహిళా జూనియర్ డిగ్రీ, పీ.జీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ తేతలి ఉమా మహేశ్వరి,ఎకడమిక్ డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య,ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రాగు సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజల్వన చేసి డాక్టర్ రాధాకృష్ణకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ తేతలి ఉమా మహేశ్వరి మాట్లాడుతూ అధ్యాపకులు తమ విద్యార్థులను చదువుపై దృష్టి సాధించేలా వాళ్ళని ఏ విధంగా తీర్చిదిద్దాలో ఉపాధ్యాయ పాత్ర ఎంత ప్రాముఖ్యతతో కూడిందో వివరించారు. కళాశాల డైరెక్టర్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విశిష్టతను వివరించి, ఉపాధ్యాయుల విధి విధానాలు ఏ విధంగా ఉండాలో వివరించారు. తరగతి గదిలో ప్రతి విద్యార్థి పై అధ్యాపకుడు దృష్టి సారించి వారు ఏ విధంగా చదువుతున్నారు వెనుకపాటు తనం ఏమన్నా ఉందా అనేది గ్రహించి వాళ్ళని ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నది అని అన్నారు. ప్రిన్సిపాల్ ఎం కె ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయన జీవిత కాలంలో ఉపాధ్యాయుడిగా తన అనుభవాలను ఉద్దేశించి మాట్లాడుతూ తాను చదువు చెప్పిన పూర్వపు విద్యార్థులు వారి జీవితంలో స్థిరపడి వారు ప్రస్తుతం మంచి ఉద్యోగాలలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల పై ఉన్నటువంటి ప్రేమాభిమానాలు, గౌరవం ఈ సెప్టెంబర్ 5వ తారీఖున మరిచిపోకుండా ఉపాధ్యాయులను గుర్తుపెట్టుకుని శుభాకాంక్షలు తెలియజేస్తే అది ఆ ఉపాధ్యాయుడికి ఆనందదాయకమని చెప్పి అదే ఒక ఉపాధ్యాయునికి విద్యార్థి ఇచ్చే విలువైన బహుమతి అని వెల్లడించారు. కళాశాలలో అధ్యాపకురాలి గా పనిచేస్తున్న బయో కెమిస్ట్రీ అధ్యాపకురాలు సేనాధిపత్యం స్వాతిని కళాశాల యాజమాన్యం వారు శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు. అధ్యాపకులుకు కళాశాల యాజమాన్యం వారు అధ్యాపకుల శాలువా ప్రాణాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ను కలిసిన బిజెపి నాయకులు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్ నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు,రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తనుబుద్ధి సూర్య భాస్కరరావు,జిల్లా కార్యదర్శి స్వామి సూర్యకిరణ్,జిల్లా మీడియా ఇంచార్జి వీర వీరాంజనేయులు, కడియపులంక ఆంజనేయ పూలరైతువర్తక సంఘం అధ్యక్షులు నాగులాపల్లి వీరబాబు,మండల అధ్యక్షుడు షేక్ సాజిద్,బి వి రామారావు, కండేల్లి సురేష్, బొప్పన లోవరాజు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

# సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపూర్వం

- "వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవం"
- 87 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు
- ఉపాధ్యాయ వృత్తి నోబెల్ వృత్తి
- మంత్రి కందుల దుర్గేశ్, కలెక్టర్ ప్రశాంతి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక శ్రీవెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జిల్లా పాఠశాల విద్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొత్తం 87 మంది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్స్, స్పెషల్ గ్రేడ్ టీచర్స్, ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా గురుపూజోత్సవం జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ఒక చలోక్తి ద్వారా సభలో నవ్వులు పూయిస్తూ, "గంట కొడితే ప్రసంగం ఆపే వ్యక్తి ఉపాధ్యాయుడు అయితే, గంట కొట్టినా ప్రసంగం ఆపని వారు రాజకీయ నాయకులు" అని పేర్కొన్నారు. సమాజం ఉన్నతంగా ఎదిగేలా ఉపాధ్యాయులు తమ బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. గురువులను కించపరిచే భాష వాడరాదని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దిశగా సాగుతోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, ఒక వ్యక్తి సాధనతో ఎలాంటి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చో సర్వేపల్లి రాధాకృష్ణ ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నోబెల్ వృత్తి అని పేర్కొన్నారు. "మన జీవితాన్ని ప్రభావితం చేసే వ్యక్తి ఉపాధ్యాయుడే, అందులో ఎటువంటి సందేహం లేదు" అని అన్నారు. ఈ సందర్భంగా మరో గొప్ప వ్యక్తిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, "అబ్దుల్ కలాం కూడా ఒక ఆదర్శ ఉపాధ్యాయుడే. ఆయన తన జీవితమంతా విద్యార్థుల కోసం అంకితం చేశారు" అని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల ప్రభావం ఎప్పటికీ నిలిచిపోతుందని, వారు బోధించే అంశాలు తెలిసో తెలియకో జీవితంపై చెరగని ముద్ర వేస్తాయని అన్నారు. "నేను కూడా ఒక టీచర్ బిడ్డనే గర్వంగా చెబుతున్నాను" అంటూ ప్రసంగం ముగించారు. సభాధ్యక్షులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. తల్లిదండ్రులు తర్వాత పిల్లల జీవితాలను మలిచే గొప్పవారు ఉపాధ్యాయులని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ ఉందని తెలిపారు. ఈ సందర్భంగా లాలా చెరువు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని జుహితా కామన్వెల్త్ గేమ్స్‌లో 69 కేజీ విభాగంలో 96 కేజీలు బరువెత్తి గోల్డ్ మెడల్ సాధించడాన్ని ప్రస్తావించారు. ఆమెను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఒలింపిక్ పతకాన్ని సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, "మేమందరం మీ విద్యార్థులమే" అంటూ ఉపాధ్యాయులకు నమస్కారాలు తెలిపారు. ఉపాధ్యాయులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్వదేశీ వస్తువులు వాడాలని పిలుపునిచ్చారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఆధ్యాత్మిక గురువుల నుంచి ఆధునిక బోధకుల వరకు అందరూ పూజనీయులని అన్నారు. విద్యావిధానంలో సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భారతీయ సంస్కృతి, వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, ఉత్తర్వులను అమలు చేయడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు విజ్ఞానంతో పాటు విలువలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాజమండ్రి సిటీ శాసనసభ్యులు, ఆదిరెడ్డి శ్రీనివాస్, శాసనమండలి సభ్యులు, సోము వీర్రాజు,అనపర్తి శాసనసభ్యులు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,జాయింట్ కలెక్టర్ మేగాస్వరూప్, ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్ కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత,అడిషిన ల్ ఎస్పీ సుబ్బ రాజు,సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్ సుభాషిణి, జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవ రావు,శాప్ డైరెక్టర్ రవీంద్రనాథ్,అర్బన్ రేంజ్ డి.ఐ బి. దిలీప్ కుమార్,రూరల్ ఎమ్ ఈ వో.తులసి దాస్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ ప్రతి ఒక్కరూ ఆదర్శం..

- సమాజంలో గురువుల పాత్ర అత్యంత కీలకం
- ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజంలో గురువుల పాత్ర అత్యంత ప్రధానమైందని, అటువంటి గురువులను మనం నిత్యం గౌరవించుకోవాలని పలువురు వక్తలు కొనియాడారు .స్థానిక కందుకూరి వీరేశలింగం పుర మందిరంలో శుక్రవారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి వక్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం టౌన్ హాల్ ట్రస్ట్ బోర్డ్ కార్యదర్శి జమ్మి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాలరాయుడు,జూబ్లీ లైబ్రరీ కార్యదర్శి ఆకుల వీర్రాజు పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయుడిగా భారత దేశ తొలి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.రాజమహేంద్రవరంలో ఉపాధ్యాయునిగా ఒక ఏడాది పాటు ఆయన పని చేయడం ఎంతో గోదావరి తీర ప్రాంత వాసులందరికీ గర్వకారణమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులు అయిన ఆకుల వెంకటేశ్వర్లు, ఈదల సూర్య భాస్కరరావు, ఏవిడి ప్రసాదరావు, చిల్లి విజయ ప్రసాద్ రావు, గ్రంధి వెంకటేశ్వరరావు, యెలుమర్తి స్వరాజ్యలక్ష్మి లను అతిధుల చేతుల మీదగా ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో టౌన్ హాల్ ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు మద్దూరి శివ సుబ్బారావు, జూబ్లీ లైబ్రరీ అధ్యక్షుడు జగన్నాథం వెంకటరెడ్డి, ఉపాధ్యక్షుడు రెడ్డి రాజు, మాజీ కార్పొరేటర్ మంచాల బాబ్జి,టౌన్ హాల్ లైబ్రేరియన్ వి టి వి సుబ్బారావు, దేవిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.

# బంగారు భావిభారత నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

రాయవరం విజ్ఞాన్ విద్యాసంస్థలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

విద్యా బోధన పాటు విలువలు, నైతికత,క్రమశిక్షణ నేర్పేవారే గురువులు

విజ్ఞాన్ విద్యా సంస్థల డైరెక్టర్, అకడమిక్ అడ్వైజర్





**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదికవి నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, విజ్ఞాన్ విద్యాసంస్థల అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ అమ్మిరెడ్డి, విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ శేష వేణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత భారత మాజీ రాష్ట్రపతి, తాత్వికుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలతో నివాళు లర్పించారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ అమ్మి రెడ్డి మాట్లాడుతూ, "బంగారు భారత సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థుల్లో జ్ఞానం మాత్రమే కాదు, విలువలు, క్రమశిక్షణ, నైతికతను నేర్పించే వారే నిజమైన గురువులు అని పేర్కొన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో సాధించిన విజయాలను ప్రశంసిస్తూ, ఇకముందు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మల్లి శేష వేణి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తమ ప్రధాన లక్ష్యమని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయడమే గురుదక్షిణ అని అన్నారు. బీ.ఎస్.ఆర్ రూరల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం. సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విజ్ఞాన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ త్రివేణి మాట్లాడుతూ టెక్నాలజీని అభివృద్ధి కి ఉపయోగించుకుని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి గురువులకు గౌరవం అందించారు. అనంతరం ప్రతిభను కనబరిచిన విద్యార్థులను సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. త్రివేణి, విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్. అచ్చిరెడ్డి, బీ.ఎస్.ఆర్ రూరల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం. సతీష్ రెడ్డి, పోటీ పరీక్షల ఇంచార్జ్ సుబ్బిరెడ్డి, కె.వి.ఎస్ శర్మ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో మన ఊరు - మన ఎమ్మెల్యే - మన పల్లెబాట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం చీపురుపల్లి గ్రామంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మన ఊరు – మన ఎమ్మెల్యే – మన పల్లెబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి కలిసి ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజల బాగోగులు అడిగి తెలుసుకుని వారికి ఏదైనా సమస్య ఉంటె వాటి గురించి తెలుసుకుని, వెంటనే సంబంధింత అధికారులతో మాట్లాడారు. గ్రామంలో జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజల వద్ద నుండి అందుకున్న అర్జీలను విశితంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా చీపురుపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న కందికట్ల రత్నం రాజు ను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్‌గా మద్దాల ఏసుపాదం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురానికి చెందిన జనసేనపార్టీ నాయకులు మద్దాల యేసుపాదం ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా మండలంలోని పలువురు నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబరాన్ని తాకిన బుంగ సంజయ్ పుట్టినరోజు సంబరాలు...

సేవా కార్యక్రమాలతో అభిమానులు ఆదర్శంగా నిలిచారు...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ఏపీ ఏం అర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ మాదిగ పుట్టిన రోజు వేడుకలు మండపేట సూర్య కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఒక రోజు ముందే కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ లు ఆయన స్వగృహానికి చేరుకొని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తనకున్న మిత్రులలో సంజయ్ ఒకరని పేర్కొన్నారు.తన విజయానికి ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. సూర్య కన్వెన్షన్ హాల్ లో జరిగిన జన్మదినోత్సవ వేడుకల్లో అభిమానులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. మండపేట లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. 7 వ వార్డు ఆదర్శ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సూర్య కన్వెన్షన్ హాల్ లో మాజీ మంత్రి కే ఎస్ జవహర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఆయన మాట్లాడుతూ సంజయ్ నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తనపై ఉన్న ప్రేమాభిమానాలతో తన పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆత్మీయ సోదరులు గౌరవ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ , అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, ఏం అర్ పి ఎస్ ఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఎం రమేష్ అన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ సి, ఎస్ టి, బి సి ,మైనార్టీ సోదరులు, ఆటో యూనియన్ నాయకులు, యువకులు, విద్యార్థులు , మహిళలు ఎవరూ ఊహించని విధంగా పాల్గొన్నందుకు తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు .అంబేద్కర్ కోనసీమ జిల్లా సంజయ్ యువసేన ఆధ్వర్యంలో ఇంతకుముందెన్నడూ లేని విధంగా మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుపేదలకు ఉచితంగా మందులు పంపిణి చేసి వచ్చిన వారందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన తన అభిమానులకు, కార్యకర్తలకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తన జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేనన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన గ్రామ, మండల, జిల్లా , స్టేట్ నాయకులకు అందరికి పేరు పేరున మరొక్కసారి ధన్యవాదాలు తెలిపారు

## భారతీయ సంస్కృతిలో విద్య నేర్పించిన గురువులకు ప్రథమ స్థానం



**ఆలమూరు (విశ్వం వాయిస్ న్యూస్):** భారతీయ సంస్కృతిలో విద్య నేర్పించిన గురువులకు ప్రథమ స్థానం సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపూర్వమని శ్రీ సత్య విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముఖ్య సలహాదారుడు జీజే పుత్ర కుమార్ అన్నారు. మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా గురుపూజోత్సవం ఆలమూరు మండలం చెముడులంక శ్రీ సత్య విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం వేమవరం జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం కె ఉమాను శ్రీ సత్య విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజం ఉన్నతంగా ఎదిగేలా ఉపాధ్యాయులు తమ బాధ్యతను నిర్వహిస్తూ ఉంటారని, ఒక వ్యక్తి సాధనతో ఎలాంటి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చో సర్వేపల్లి రాధాకృష్ణ ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నోబెల్ వృత్తి అని పేర్కొన్నారు. మన జీవితాన్ని ప్రభావితం చేసే వ్యక్తి ఉపాధ్యాయుడేనని అందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల ప్రభావం ఎప్పటికీ నిలిచిపోతుందని, వారు బోధించే అంశాలు తెలిసో తెలియకో జీవితంపై చెరగని ముద్ర వేస్తాయని అన్నారు. నేను కూడా ఒక టీచర్ నే నని గర్వంగా చెబుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి విజయకుమార్ ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, పద్మావతి పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు

- పలువురు ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం ఉద యం తూర్పుగోదావరి జిల్లా అధ్య క్షులు పిక్కి నాగేందర్ ఆధ్వర్యంలో బిజెపి కోరి మార్కెట్ జిల్లా కార్యాలయంలో గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు విచ్చేశారు. వీర్రాజు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ చరిత్రని కార్యకర్తలకు వివరించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణకి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ వీర్రాజు,పార్టీ పెద్దలు ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొంత మంది ఉపాధ్యాయులకి సత్కరించడం జరిగింది. ప్రథమంగా వీ.టి కాలేజ్ రిటైర్డ్ లెక్చరర్ శ్రీరామ్ మూర్తి ని సత్కరించడం, పార్టీలో ఉన్న ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఉమా, మోహిని ను సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు రేలంగి శ్రీదేవి,జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, స్టేట్ సెక్రటరీ బొమ్ముల దత్తు,ఎనుముల రంగబాబు, మద్దిపాటి రజిని,కూరగంటి సతీష్, కాలేపు సత్య సాయిరామ్ , ఎర్ర నాగదేవి, తుమ్మగుంట రవణమ్మ, కందికొండ రమేష్, అడబాల రామకృష్ణ, రవిశంకర్, తంగిళ్ళ పద్మావతి, తంగిళ్ళ శ్రీనివాస్, డాక్టర్ ఉమా శ్రీరామ్ మూర్తి, మోహిని, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డేంజరస్ చైనాతో.. దోస్తీయా?

న్యూఢిల్లీ

చైనాకు రష్యా, భారత్ సన్నిహితం కావటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భగ్గుమంటున్నారు. దుష్ట చైనాతో చేతులు కలుపుతారా? అంటూ రుసరుసలాడుతున్నారు. చైనా అంధకారంలోకి మీరూ పడిపోతున్నారంటూ శాపనార్థాలు పెడుతున్నారు. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) సమావేశంలో మోదీ, పుతిన్, జిన్‌పింగ్ కలిసి ఉన్న ఫొటోను సోషల్‌మీడియాలో షేర్‌చేస్తూ అక్కసు వెళ్లగక్కారు. మరోవైపు అమెరికాకు దీటుగా చైనా తన సైనిక, ఆయుధ శక్తిని ప్రదర్శిస్తుంటే.. ఉక్రెయిన్‌లోకి ఏ ఇతర దేశం బలగాలు వచ్చినా దాడి చేస్తామని రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరించారు.

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులు.. ధీటుగా చైనా, రష్యా సవాళ్లతో ప్రపంచం ఉద్రిక్తంగా మారుతోంది. మధ్యేమార్గం అనేది మాయమై.. ప్రపంచం రెండు ముక్కలుగా చీలుతోంది. అమెరికా బెదిరింపులకు గురైనవారిని తాను కాపాడుతాను అన్నట్లుగా చైనా తన సైనిక బలాన్ని ప్రదర్శించటంతో రెండు ప్రపంచ మహాశక్తులు యుద్ధానికి ఎదురెదురుగా నిలబడినట్లయ్యింది. ఈ అసాధారణ పరిణామానికి ఈసారి భారత్ కేంద్ర బింధువుగా, బాధితురాలిగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల చైనాలో నిర్వహించిన షాంఘై సహకార సమాఖ్య (ఎస్సీఓ) సమావేశంలో కనిపించిన ఒకే ఒక్క దృశ్యం ఇప్పుడు ప్రపంచ దృక్పథాన్ని మార్చివేస్తోంది.

**ట్రంప్ నిష్టూరాలు**

ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యాను లొంగదీసుకునేందుకు భారత్‌ను వాడుకోవాలని భంగపడి.. సుంకాల పేరుతో బెదిరింపులకు దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఎస్సీఓ సమావేశంపై భయపడుతూనే నిష్టూరాలు ఆడారు. ఆ సమావేశంలో భారత ప్రధాని నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ నవ్వుతూ మాట్లాడుకుంటున్న ఫొటోను తన సొంత సోషల్‌మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్ సోషల్‌లో షేర్ చేస్తూ భారత్, రష్యాను తాము కోల్పోయామని రాసుకొచ్చారు. 'చూడబోతే మేము అంధకార అగాధమైన చైనాకు భారత్, రష్యాలను కోల్పోయినట్లు కనిపిస్తోంది. వారి భవిష్యత్తు అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నా'అని వ్యంగ్యంగా రాసుకొచ్చారు. దుష్ట చైనాతో చేతులు కలిపితే అంధకారంలోకి వెళ్లినట్లేనని భావాత్మకంగా చెప్పారు. అదే సమయంలో తన దారికి తెచ్చుకోవాలనుకున్న రష్యా, భారత్‌లు తన ప్రత్యర్థి అయిన చైనా వైపు వెళ్లిపోయాయన్న భయం కూడా ఆయన మాటల్లో కనిపించిందని నిపుణులు పేర్కొంటున్నారు.

**యుద్ధమా? శాంతా?**






ప్రపంచంపై అమెరికా ఆధిపత్యానికి ముగింపు పలికే సుముహూర్తం ఇదేనని చైనా భావిస్తోంది. ఈ నెల 3న ఆ దేశం విక్టరీ పరేడ్‌లో చేసిన బలప్రదర్శన ప్రపంచానికి ఈ అంశంలో స్పష్టమైన సందేశం ఇచ్చింది. అమెరికా పేరు ప్రస్తావించకుండానే 'శాంతియా? యుద్ధమా?'తేల్చుకోవాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ స్పష్టమైన హెచ్చరిక జారీచేశారు. ఆ సమావేశానికి అమెరికా ఆగర్భ శత్రువులైన ఉత్తరకొరియా, ఇరాన్ దేశాల అధినేతలు కూడా హాజరయ్యారు. అమెరికా బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, కాపాడేందుకు తాను ఉన్నానన్న భావన జిన్‌పింగ్ ప్రకటనలో కనిపించిందని నిపుణులు పేర్కొంటున్నారు. జిన్‌పింగ్ ప్రకటనకు కొనసాగింపు అన్నట్లుగా రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా అలాంటి ప్రకటనే చేశారు. ఉక్రెయిన్‌తో ఏ దేశం తన బలగాలను మోహరించినా వాటిపై దాడులు చేస్తామని శుక్రవారం హెచ్చరిక జారీచేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గురువారం యూరోపియన్ దేశాధినేతలతో సమావేశమై సైనిక మద్దతు కోరిన నేపథ్యంలో పుతిన్ ప్రకటన సంచలనంగా మారింది. ఎందుకంటే అమెరికాతోపాటు దాదాపు యూరప్ దేశాలున్నీ నాటోలో భాగస్వాములుగా ఉన్నాయి. ఒకవేళ నాటో బలగాలు ఉక్రెయిన్‌లోని అడుగుపెడితే.. వాటితో ముఖాముఖి యుద్ధానికి సిద్ధమని పుతిన్ తేల్చి చెప్పారు. దీంతో ప్రాంతీయ ఘర్షణలన్నీ కలిసి నిర్ణయాత్మక ప్రపంచ యుద్ధానికి దారితీస్తాయా? అన్న ఆందోళన ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది.

**భారతే కీలకం**

దశాబ్దాలుగా మధ్యేవాద విధానంతో ప్రపంచ ప్రధాన శక్తులన్నింటితో సుహృద్భావ సంబంధాలు కొనసాగిస్తున్న భారత్.. ప్రస్తుతం ఎటో ఒకవైపు మొగ్గాల్సిన సంకట స్థితిలో పడింది. తన ప్రమేయం లేకుండానే అమెరికా%–% చైనా శక్తుల మధ్య కేంద్ర బింధువుగా, బాధితురాలిగా మారుతున్నట్లు కనిపిస్తోంది. భారత్ జోక్యం చేసుకుంటేనే రష్యా%–% ఉక్రెయిన్ యుద్ధం ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే వాదిస్తున్నారు. అందుకు భారత్ స్పందించకపోవటంతో భారత వస్తువులపై 50 శాతం ప్రతీకార సుంకాలు విధించారు. దీంతో అనివార్యంగానే మనదేశం.. చైనా, రష్యాకు మరింత దగ్గర కావాల్సి ముస్తోయిదనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు అమెరికాను దెబ్బకొట్టాలంటే చైనా, రష్యాలకు కూడా భారతే కీలకంగా మారింది. ఎస్సీఓ సమావేశానికి 10 సభ్య దేశాధినేతలు, మరికొన్ని ఆహ్వానిత దేశాల నేతలు విచ్చేసినా.. అందరి దృష్టి భారత ప్రధాని నరేంద్రమోదీపైనే కేంద్రీకృతమైంది. ఈ సమావేశం తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై సొంత దేశంలో విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. భారత్‌ను అనవసరంగా దూరం చేసుకున్నామన్న బాధ ఆ విమర్శల్లో కనిపిస్తోంది. అయితే, చైనాతో భారత సంబంధాలు తక్షణం గొప్పస్థాయికి వెళ్తాయన్న నమ్మకం లేదనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. సరిహద్దు సమస్యే భారత్%–%చైనా ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి ప్రధాన అడ్డంకి అన్న చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ జనరల్ అనిల్ చౌహాన్ మాటలను గుర్తుచేస్తున్నారు.

# సైనిక శక్తి బలోపేతానికి మెగా డిఫెన్స్ ప్లాన్

న్యూఢిల్లీ

పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బదులిచ్చిన భారత్.. ఇప్పుడు తన సైనిక శక్తిని మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా అణుశక్తితో నడిచే యుద్ధ నౌకలు, నెక్స్ట్ జనరేషన్ యుద్ధ ట్యాంకులు, హైపర్ సానిక్ క్షిపణులు, లేజర్, ఏఐ ఆధారిత ఆయుధాలు,
స్టెల్త్ బాంబర్ డ్రోన్‌లు వంటి అత్యాధునిక ఆయుధాలను సైనిక దళాలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రచించింది. వచ్చే 15 ఏళ్లలో ఈ లక్ష్యాన్ని పూర్తిచేసేలా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక రోడ్‌మ్యాపను సిద్ధం చేసింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్ చేపట్టిన అతిపెద్ద డిఫెన్స్ అప్‌గ్రేడ్ ప్లాన్ ఇదే కావడం విశేషం. ఈ రోడ్‌మ్యాప్ ప్రకారం పాత టీ–72 యుద్ధ ట్యాంకులను 1,800 ఫ్యూచర్ ట్యాంకులతో భర్తీ చేయనున్నారు. వీటితోపాటు మరో 400 తేలికపాటి యుద్ధ ట్యాంకులను కూడా సైన్యానికి అందిస్తారు. యుద్ధట్యాంకులపై నుంచి ప్రయోగించే 50,000 యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్స్, 700 రోబోటిక్ కౌంటర్ ఐఈడీ వ్యవస్థలను అందించనుంది. వీటితోపాటు 6 లక్షల శతఘ్ని గుండ్లు, మానవ రహిత విమానాలను కూడా సైన్యానికి అందించనున్నారు.

**నేవీ కోసం తర్వాతి తరం యుద్ధ నౌకలు**

నౌకాదళం కోసం సరికొత్త విమానవాహక యుద్ధనౌక, పది తర్వాతి తరం యుద్ధ నౌకలు, ఏడు అధునాతన కార్వెట్‌లు, నాలుగు ల్యాండింగ్ డాక్ ప్లాట్‌ఫారమ్‌లు



సమకూర్చనున్నారు. వీటితోపాటు అణుశక్తితో నడిచే యుద్ధ నౌకలు, ఎలక్ట్రో మాగ్నెట్ ఎయిర్‌క్రాఫ్ట్ లాంచ్ సిస్టమ్ కూడా అందించనున్నారు. ఇక భారత వైమానిక దళం కోసం 75 హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్స్, 150 స్టెల్త్ బాంబర్ డ్రోన్లు, రిమోట్ సాయంతో పనిచేసే 100 విమానాలు, గైడెడ్ ఆయుధాలను అందిస్తారు. ఇవి కాకుండా యాంటీ స్వార్మ్ డ్రోన్ వ్యవస్థలు, లేజర్ ఆయుధాలు, ఏఐతో పనిచేసే ఆయుధాలు, మానవరహి విమానాల కోసం గగనతలం నుంచి భూమిపై ఉన్న లక్ష్యాలపైకి ప్రయోగించే క్షిపణు, అత్యాధునిక టార్గెటింగ్ ప్యాడ్స్ కూడా సమకూర్చనున్నారు.

## కొత్త దశలోకి భారత్-చైనా సంబంధాలు

న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌పై ఒత్తిడి పెంచిన నేపథ్యంలో, భారత్?చైనా సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెడుతున్నాయి. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబం ధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి. మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా?భారత్‌ను దగ్గర చేశాయి. ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్?అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ తీసింది. ఈ టారిఫ్‌లు భారత ఎగుమతులు, ముఖ్యంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా, భారత్ తన ఆర్థిక స్థిరత్వం కోసం చైనాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. 2024 అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీఓ) సమావేశాల్లో ఇరు దేశాల నాయకుల సమావేశం ఈ మార్పుకు నాంది పలికింది. అమెరికా ఒత్తిడి ఎదుర్కొనేందుకు భారత్, చైనా కలిసి నిలబడాలనే సందేశాన్ని ఈ సమావేశాలు ఇచ్చాయి. చైనా కూడా ఈ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ, భారత్‌తో సహకారాన్ని పెంచుకునే దిశగా చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చైనా రాయబారి జు ఫీహాంగ్, ఇరు దేశాల స్నేహం ఆసియా, ప్రపంచ ఆర్థిక వృద్ధికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.2020 గల్వాన్ లోయ ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికుల మరణం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీసింది. లద్దాఖ్‌లోని వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి ఇరు దేశాలు భారీగా సైన్యాన్ని మోహరించాయి, ఇది మూడు నాలుగేళ్లపాటు ఉద్రిక్తతలను కొనసాగించింది. అయితే, 2014 తర్వాత చైనా భారత భూభాగంలో ఒక్క అంగుళం కూడా స్వాధీనం చేసుకోలేదని, గల్వాన్, డోక్లాం వంటి ప్రాంతాల్లో భారత సైన్యం దృఢంగా నిలబడిందని గమనించాలి. ఇక 1962 భారత్?చైనా యుద్ధంలో చైనా అక్సాయ్ చిన్‌లో 30 వేల చ.కి.మీ భూమిని ఆక్రమించుకుంది. ఆ తర్వాత కూడా అనేక సందర్భాల్లో చైనా సరిహద్దు అతిక్రమణలకు పాల్ప డింది. అయితే, ఇటీవలి కాలంలో చైనా యుద్ధం కాకుండా శాంతి, సహకారాన్ని కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. 2024లో ఎస్సీవో సమావేశం తర్వాత చైనా సైనికులను ఉపసంహరించుకోవడం, కమాండెంట్ స్థాయి చర్చలు, విదేశాంగ మంత్రుల పరస్పర పర్యటనలు ఈ దిశలో సానుకూల సంకేతాలు.భారత ఆర్థిక స్థిరత్వం ఈ కొత్త విధానానికి పునాదిగా నిలుస్తోంది. 655 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు, 1% కన్నా తక్కువ జీడీపీ లోటు, నెలవారీ 68.7 బిలియన్ డాలర్ల ఎగుమతులు, 2.4% రిటైల్ ఇన్‌ఫ్లేషన్, 8.9% సివిల్ ఉత్పాదక రంగ వృద్ధి, 7.8% స్టీల్ వినియోగం వంటి గణాంకాలు భారత్ యొక్క ఆర్థిక బలాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచంలో ఐదో అతిపెద్ద స్టాక్ మార్కెట్‌గా, 81 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులతో భారత్ ఆర్థిక శక్తిగా ఉద్భవిస్తోంది.

# వయో వృద్ధ భారతం

న్యూఢిల్లీ

మన దేశ జనాభాలో వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రతి పది మందిలో ఒకరు 60 ఏళ్ల పైబడిన వారు ఉన్నారు. నమూనా నమోదు సిస్టం (ఎస్ఆర్ఎస్)– 2023 నివేదిక ఇటీవల ఆ గణాంకాలను వెల్లడించింది. పడిపోతున్న జననాల రేటు, పెరుగుతున్న ఆయుర్దాయంతో వయో వృద్ధ భారతంగా దేశం మారుతోందని నిపుణులు చెబుతున్నారు. వయోధికుల ఆరోగ్య సంరక్షణ, పింఛన్లు, సామాజిక భద్రత విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివేదిక ప్రకారం దేశ జనాభాలో ప్రస్తుతం 60 ఏళ్లు పైబడ్డ వృద్ధులు 9.7 శాతంగా ఉన్నారు. 2011లో అది 8.6గా మాత్రమే ఉంది. 65 ఏళ్లు పైబడ్డ వారిలో పెరుగుదల 6.4 శాతంగా నమోదైంది. 60 ఏళ్లు పైబడిన వయోధికుల జనాభాలో కేరళ 15 శాతంతో అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉంది. ఆ తర్వాత స్థానాల్లో తమిళనాడు, హిమాచల్, పంజాబ్, మహారాష్ట్ర వృద్ధుల జనాభా జాతీయ సగటు 9.7% కంటే ఎక్కువ ఉంది. ఇక బిహార్, మధ్యప్రదేశ్, యూపీ, జార?ండ్ రాష్ట్రాల్లో వయోధికుల జనాభా 8% లోపే ఉంది. అంటే ఈ రాష్ట్రాల్లో జనాభా వృద్ధి బాగా ఉన్నట్లు స్పష్టమవుతోంది. దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాల్లో జనాభా తగ్గుముఖం పట్టింది.

**పెరుగుదలకు కారణాలు, సవాళ్లు**

వృద్ధుల జనాభా పెరుగుదలకు రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, మొత్తం పునరుత్పత్తి రేటు (టీఎఫఆర్) జనాభా భర్తీ స్థాయి 2.1 కంటే తగ్గిపోవడం, రెండు.. ఆయర్దాయం పురుషులకు 68.5 ఏళ్లకు, మహిళలకు 72.5 ఏళ్లకు పెరగడం. టీఎఫఆర్ తగ్గడం వల్ల జనాభాలో పిల్లల సంఖ్య తగ్గిపోతోంది. ఆయుర్దాయం పెరగడం వల్ల వృద్ధుల జనాభా పెరుగుతూపోతోంది. దేశంలో తక్కువ మంది ప్రజలు మాత్రమే శ్రామిక శక్తిగా ఉంటారు. యువత ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు ఆర్థిక ప్రగతి సాధిస్తాయి. వృద్ధ జనాభా ఎక్కువ ఉన్న రాష్ట్రాల్లో శ్రామిక శక్తి తక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. సంప్రదాయ ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. వృద్ధులు ఒంటరిగా మిగిలిపోయి ప్రభుత్వంపైనో, సేవా సంస్థలపైనో ఆధారపడాల్సి వస్తోంది.

**భవిష్యత్ కోసం చర్యలు తీసుకోవాలి**

ఇప్పటికీ దేశంలో యువ జనాభా ఎక్కువగానే ఉన్నా.. వృద్ధ జనాభాలో పెరుగుదల, పిల్లల జనాభా తగ్గుదల ఓ హెచ్చరికగా నిపుణులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వృద్ధుల జనాభా అధికంగా ఉన్న చైనా, జపాన్, యూరప్ దేశాల సరసన భారత్ కూడా చేరడానికి ఎంతో సమయం పట్టదంటున్నారు. వృద్ధులకు సదుపాయాలు కల్పిస్తూనే, యువ జనాభా పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.

## చైనాతో సరిహద్దు వివాదమే అతిపెద్ద సవాల్

న్యూఢిల్లీ


అమెరికా టారిఫ్‌ల తర్వాత చైనాతో భారత్ బంధం క్రమంగా బలపడుతున్న నేపథ్యంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ చైనాతో సరిహద్దు వివాదమేనని చెప్పారు. ఈ వివాదం కొనసాగుతూనే ఉంటుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పాకిస్తాన్ చేసున్న తెరచాటు యుద్ధం కూడా మనకు సమస్యాత్మకంగానే మారిందని తెలిపారు. మన రెండు ప్రత్యర్థి దేశాలు అణ్వాయుధాలు కలిగిన దేశాలేనని గుర్తుచేశారు. ఆయా దేశాలకు వ్యతిరేకంగా ఆపరేషన్లు నిర్వహించే విషయంలో వాటివద్దనున్న అణ్వాస్త్రాలు మనకు ఒక సవాల్‌గానే ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో శుక్రవారం ఓ కార్యక్రమంలో అనిల్ చౌహాన్ మాట్లాడారు. పొరుగు దేశాల్లో అస్థిర పరిస్థితులు నెలకొనడం భారత్‌కు ఆందోళనకరమేనని చెప్పారు. అక్కడ సామాజిక, రాజకీయ, ఆర్థికపరమైన అస్థిరత, అశాంతి ఏర్పడిందని పేర్కొన్నారు. భారత్‌ను ఎలాగైనా దెబ్బకొట్టాలన్న లక్ష్యంతో పాకిస్తాన్ వ్యవహరిస్తోందని వెల్లడించారు. వెయ్యి సార్లు యుద్ధం చేసైనా భారత్‌కు గాయపర్చాలన్నది పాకిస్తాన్ విధానమని చెప్పారు. ప్రత్యక్షంగా ఎదుర్కొనే ధైర్యం లేక తెరచాటు యుద్ధం చేస్తోందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌పై మనమే పైచేయి సాధించామన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పకుండా భారత సైనిక దళాల చేతులు కట్టేశారంటూ వస్తున్న ఆరోపణలను అనిల్ చౌహాన్ ఖండించారు. మన సైన్యానికి ప్రభుత్వం అన్ని స్థాయిల్లో పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని స్పష్టంచేశారు. దాడులకు ప్లానింగ్‌తోపాటు లక్ష్యాలను నిర్దేశించుకోవడాన్ని మన దళాలకే అప్పగించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం పాక్‌పై కేవలం ప్రతీకార దాడి కాదని.. మన సహనానికి రెడ్ లైన్ ఏమిటో ప్రత్యర్థికి చూపించడమేనని వ్యాఖ్యానించారు. ఆ రెడ్ లైన్ దాటితే పరిణామాలు ఎలా ఉంటాయో పాకిస్తాన్‌కు తెలిసొచ్చిందని ఉద్ఘాటించారు. భవిష్యత్తులో యుద్ధక్షేత్రాల్లోని పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇప్పటినుంచే సన్నాహాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అనిల్ చౌహాన్ చెప్పారు. ఆధునిక కాలంలో యుద్ధరీతులు నానాటికీ మారిపోతున్నాయని, హైటెక్నాలజీ రంగ ప్రవేశం చేస్తోందని అన్నారు. సైబర్, అంతరిక్ష యుద్ధాలు కూడా జరుగుతాయన్నారు. సవాళ్లు అనేవి ఈ క్షణానికి సంబంధించినవి కాదని... అవి భిన్న కాలాల్లో భిన్న రూపాల్లో ఉంటాయని వ్యాఖ్యానించారు. ఎలాంటి సవాల్ అయినాసరే ఎదిరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

## స్మార్ట్ టీచర్ల అవసరమే ఎక్కువ

న్యూఢిల్లీ




విద్యార్థుల పురోభివృద్ధిని ఎప్పటికప్పుడు కనిపెడుతూ వారికి చదువుపై ఆసక్తిని పెంపొందించే స్మార్ట్ టీచర్ల అవసరం ఎంతో ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చెప్పారు. ఇటువంటి ఉపాధ్యాయులే దేశం, సమాజం అవసరాలకు అనుగుణంగా వ్యవహరించే సమర్థులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతారన్నారు. వివేకవంతులైన ఉపాధ్యాయులు పిల్లల్లో ఆత్మగౌరవం, భద్రతా భావాన్ని పెంపొందించడానికి కృషి చేస్తారన్నారు. శుక్రవారం రాష్ట్రపతి ముర్ము విజ్ఞానభవన్‌లో జరిగిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విశేష సేవలందించిన 60 మందికి పైగా ఉపాధ్యాయులను సన్మానించారు. స్మార్ట్ బ్లాక్ బోర్డులు, స్మార్ట్ క్లాస్‌రూంలు, ఇతర అత్యంత ఆధునాతన స్కూళ్లు, ఉన్నత విద్యా సంస్థల కంటే ఎక్కువగా స్మార్ట్ టీచర్లే ముఖ్యమని అనంతరం ఆమె తెలిపారు. ఉపాధ్యాయినిగా గడిపిన సమయమే తన జీవితంలో అత్యంత అర్థవంతమైందిగా భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థి నడవడికను తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుని ప్రాథమిక కర్తవ్యమని చెప్పారు. విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను జీవితాంతం గుర్తుంచుకోవడం, కుటుంబం, సమాజం, దేశానికి ప్రశంసనీయమైన సేవలందించడమే విద్యార్థులిచ్చే అతిపెద్ద కానుక అని రాష్ట్రపతి ముర్ము అన్నారు. అవార్డుల ప్రదానోత్సవానికి ముందుగా ప్రధాని మోదీ ఉత్తమ అధ్యాపకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా వారితో..'విద్యార్థులకు ఉపాధ్యాయులు హోం వర్క్ ఇవ్వడం సహజం. నేను కూడా మీ అందరికీ ఒక హోం వర్క్ ఇవ్వాలనుకుంటున్నా. అదేమంటే.. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం. మేక్ ఇన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ ఉద్యమానికి సారథులుగా ఉండటం..'అని పేర్కొన్నారు.



# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

డిప్రెషన్ అనేది ఒక తీవ్రమైన మానసిక ఆరోగ్య సమస్య. ఇందులో ఒక వ్యక్తి నిరంతరం నిరాశ, విచారం ప్రతికూల ఆలోచనలతో బాధపడతాడు. ఈ పరిస్థితి వ్యక్తి యొక్క ఆలోచనా విధానం, పని చేసే సామర్థ్యం, జీవితాన్ని ఆస్వాదించే ఆసక్తిని ప్రభావితం చేస్తుంది. హార్మోన్ల అసమతుల్యత, మెదడులోని రసాయన మార్పులు, ఒత్తిడి, దీర్ఘకాలిక అనారోగ్యాలు, లేదా ఏదైనా పెద్ద నష్టం డిప్రెషన్‌కు ప్రధాన కారణాలు. ఆధునిక జీవనశైలి, పని ఒత్తిడి, సోషల్ మీడియాకు ఎక్కువగా అలవాటుపడటం కూడా దీనికి దారితీయవచ్చు. జన్యుపరమైన కారణాలు అంటే కుటుంబంలో ఎవరికైనా డిప్రెషన్ ఉంటే, ఆ ప్రమాదం మరింత పెరుగుతుంది. డిప్రెషన్‌లో అనేక రకాలు ఉన్నాయి. ముఖ్యమైన వాటిలో మేజర్ డిప్రెసివ్ డిజార్డర్, ఇందులో వ్యక్తి దీర్ఘకాలం పాటు తీవ్రమైన నిరాశను అనుభవిస్తాడు. నిరంతర డిప్రెసివ్ డిజార్డర్లో లక్షణాలు తేలికపాటివిగా ఉన్నా, చాలా కాలం పాటు ఉంటాయి. ప్రసవం తర్వాత మహిళల్లో వచ్చే ప్రసవానంతర డిప్రెషన్, వాతావరణం మారినప్పుడు వచ్చే సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ కూడా ఉన్నాయి. మహిళలు, టీనేజర్లు, వృద్ధులకు డిప్రెషన్ వచ్చే ప్రమాదం ఎక్కువ. అలాగే మానసిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత లేదా కుటుంబ చరిత్ర ఉన్నవారు కూడా ఈ సమస్యకు ఎక్కువగా గురవుతారు. మద్యపానం లేదా మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి కూడా డిప్రెషన్ వచ్చే అవకాశం ఉంటుంది.డిప్రెషన్ సాధారణంగా చిన్న లక్షణాలతో మొదలవుతుంది. వ్యక్తి నిరంతరం విచారంగా లేదా ఏకాంతంగా ఉండటం, నిద్ర సమస్యలు, చిరాకు, అలసట, ఏ పనిపైనా ఆసక్తి లేకపోవడం దీని ప్రారంభ సంకేతాలు. తినే అలవాట్లలో కూడా మార్పు వస్తుంది. కొందరు ఎక్కువగా తినడం మొదలుపెడితే, మరికొందరు ఆకలి లేదని అంటుంటారు. ఆత్మవిశ్వాసం తగ్గడం, ప్రతికూల ఆలోచనలు, తమను తాము పనికిరానివారిగా భావించడం కూడా దీని లక్షణాలే. ఈ లక్షణాలు చాలా కాలం పాటు కొనసాగి, వ్యక్తి యొక్క పని, సంబంధాలు, రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసినప్పుడు పరిస్థితి మరింత తీవ్రంగా మారుతుంది. తీవ్రమైన డిప్రెషన్‌లో, ఆత్మహత్య ఆలోచనలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. అందుకే ప్రారంభ లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. సకాలంలో వైద్య సలహా, కుటుంబ మద్దతు, కౌన్సెలింగ్‌తో దీనిని నియంత్రించవచ్చు.

# గుమ్మడి గింజలు తింటున్నారా?




నేటి బిజీ జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యలు ఒత్తిడి, నిద్ర లేకపోవడం, బలహీనమైన ఎముకలు. అటువంటి పరిస్థితిలో మీరు మీ ఆహారంలో చిన్న మార్పులు చేస్తే ఆరోగ్యంపై పెద్ద ప్రభావాన్ని చూడవచ్చు. ఈ మార్పులలో ఒకటి గుమ్మడికాయ గింజల వినియోగం. ఆయుర్వేదం, ఆధునిక శాస్త్రం రెండూ దాని ప్రయోజనాలను వివరిస్తున్నాయి..గుమ్మడికాయ గింజలను పోషకాల నిధిగా పరిగణిస్తారు నిపుణులు. గుమ్మడికాయ గింజలను పోషకాల నిధిగా పరిగణిస్తారు. మెగ్నీషియం, జింక్, ఐరన్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా లభిస్తాయి. అయితే, ఇప్పటి వరకు ఈ గింజలను పచ్చిగా లేదంటే.. కొంచెం వేయించి తిని ఉంటారు. కానీ.. వీటిని రాత్రిపూట నానబెట్టి ఉదయాన్నే తినడం వల్ల శరీరానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. గుమ్మడికాయ గింజల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది మెదడులోని 'సెరోటోనిన్', 'మెలటోనిన్' హార్మోన్ల స్థాయిలను పెంచుతుంది. ఇది మంచి నిద్ర, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.. దీని వినియోగం ఒత్తిడి లేదా నిద్రలేమితో బాధపడేవారికి చాలా ప్రయోజనకరం. రాత్రి పడుకునే ముందు నానబెట్టిన గుమ్మడికాయ గింజలను తింటే, నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. ఈ విత్తనాలలో ఎముకల ఆరోగ్యానికి అవసరమైన మెగ్నీషియం, జింక్ పుష్కలంగా ఉంటాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకల బలాన్ని పెంచుతుంది. ఇది ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలను నివారిస్తుంది. వయసు పెరిగే కొద్దీ ఎముకల బలహీనతతో బాధపడే అవకాశం ఎక్కువగా ఉన్నందున ఇది మహిళలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గుమ్మడి గింజల్లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. అలాగే, ఫైబర్ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. జింక్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే గుమ్మడికాయ గింజలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇది శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. గాయాలను త్వరగా నయం చేయడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, వాటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా చేస్తాయి. ఇది ముడతలు, అకాల వృద్ధాప్య సమస్యను తగ్గిస్తుంది. గుమ్మడి గింజలను రాత్రంతా నానబెట్టి తినడం మంచిది. దీని కోసం, 1 నుండి 2 టీస్పూన్ల విత్తనాలను నీటిలో నానబెట్టి, నిద్రపోయే ముందు తినండి.

# కిడ్నీ సమస్యలు రాకూడదంటే..!



ఆరోగ్యకరమైన ఆహారాల్లో కీర ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. అందుకే వైద్యులు కూడా దీన్ని క్రమం తప్పకుండా తినమని చెబుతారు. దీనిని సలాడ్, జ్యూస్ రూపంలో తీసుకోవచ్చు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి, విటమిన్ కె, పొటాషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. కీరతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని నిపుణులు అంటున్నారు. డయాబెటిస్ ఉన్నవారు తరచుగా మూత్ర విసర్జనకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటారు. వీరు తరచుగా మూత్ర విసర్జన చేయడం వల్ల శరీరంలో నిర్జలీకరణం జరుగుతుంది. ఈ సమస్యను నివారించడానికి కీర దోస క్రమం తప్పకుండా తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా కీర దోస తినే అలవాటు ఉన్నమారి ఆరోగ్యం పదిలంగా ఉంటుంది. ముఖ్యంగా మధ్యాహ్నం ఆహారం ముందు దానిని తీసుకోవడం మంచిదని పోషకాహార నిపుణులు అంటున్నారు. దోసకాయలో 95% నీరు ఉంటుంది. ఇది శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. కీర దోసలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణ ప్రక్రియకు సహాయపడుతుంది. దీన్ని తినడం వల్ల మలబద్ధకం వంటి సమస్యల నుండి బయటపడవచ్చు. రాత్రిపూట దోసకాయలు తినకపోవడానికి ప్రధాన కారణం దానిలోని శ్లేష్మం. మధ్యాహ్నం, సాయంత్రం తర్వాత శారీరక శ్రమ తగ్గుతుంది కాబట్టి, వీలైనంత వరకు మధ్యాహ్నం ముందు వాటిని తీసుకోవడం మంచిది. అంతేకాకుండా, రాత్రిపూట వీటిని తీసుకుంటే వాటిలోని ఫైబర్ కంటెంట్ జీర్ణం కావడం కష్టమవుతుంది. ఫలితంగా ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు పెరుగుతాయి. ఎక్కువగా నీరు తాగడం కుదరకపోతే కీర దోస తీసుకోవడం వల్ల శరీరంలో నీటి కొరతను అధిగమించడానికి సహాయపడుతుంది. ఇది చర్మ అలెర్జీలు, వడదెబ్బల నుండి ఉపశమనం అందిస్తుంది. ఈ సమస్యలు తలెత్తినప్పుడు కీర దోస తినడం చాలా మంచిది. అంతే కాదు ఇది మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కీర దోస తినడం వల్ల శరీరం నుండి విష పదార్థాలు తొలగిపోయి శరీర వ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. కీర దోస రసం తాగడం వల్ల మూత్రపిండాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.



# అరటి పండ్లు ఈ టైంలో తిన్నారంటే..

అరటిపండు చాలా మందికి ఇష్టమైన పండు. ఈ పండులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా మలబద్ధకం సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా అరటిపండు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అరటిపండ్లు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిలో పొటాషియం, విటమిన్ బి6, ఫైబర్, మెగ్నీషియం అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అరటిపండ్లను ఎక్కువగా తినడం డయాబెటిక్ రోగులకు అంత మంచిది కాదు. కానీ దాని ప్రభావం మీరు అరటిపండ్లు ఎప్పుడు, ఏ టైంలో తింటారనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఎలాగంటే..? ఉదయం బ్రేక్ ఫాస్ట్‌కి ముందు లేదా బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా అరటిపండు తినడం వల్ల ఉదయం ఆకలిని నియంత్రించవచ్చు. అరటిపండులో దాదాపు 3 గ్రాముల ఫైబర్ ఉంటుంది. అరటిపండ్లలోని ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మీ కడుపు అధిక సమయం పాటు నిండి ఉండేలా చేస్తుంది. అరటిపండ్లలో పొటాషియం, విటమిన్ దీ6 కూడా అధికంగా ఉంటాయి. ఇవి శక్తి, జీవక్రియ, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. వ్యాయామం చేసే ముందు త్వరగా శక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. వీరికి అరటిపండ్లు సరైనవి. వాటిలోని కార్బోహైడ్రేట్లు కేవలం 15-30 నిమిషాల్లో జీర్ణమవుతాయి. త్వరగా శక్తిని పెంచుతాయి. అందుకే జిమ్‌కు వెళ్లేవారికి అరటిపండ్లు ఇష్టమైన పండు. వాటిలోని కార్బోహైడ్రేట్లు, పొటాషియం కండరాల పనితీరుకు సహాయపడతాయి. భోజనంతో పాటు అరటిపండ్లు తినడం వల్ల జీర్ణక్రియకు సహాయపడుతుంది. ప్రేగులలోని ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను పోషిస్తుంది. పచ్చి అరటిపండ్లలోని రెసిస్టెంట్ స్టార్చ్ ప్రీబయోటిక్‌గా పనిచేస్తుంది. కానీ అరటిపండ్లు మాత్రమే తింటే, రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరుగుతాయి. ముఖ్యంగా సున్నితంగా ఆరోగ్యం ఉన్నవారు ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలి. కాబట్టి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులతో (పెరుగు లేదా గింజలు వంటివి) అరటిపండ్లు తినడం వల్ల శక్తి నెమ్మదిగా విడుదల అవుతుంది. నిద్ర పట్టడం లేదా? అరటిపండు దీనికి సమాధానం కావచ్చు. దీనిలోని మెగ్నీషియం, పొటాషియం కండరాలను సడలిస్తాయి. విటమిన్ దీ6 మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది నిద్రను నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఖాళీ కడుపుతో బాగా పండిన అరటిపండు తినడం వల్ల అకస్మాత్తుగా శక్తి పెరుగుతుంది. ఆ తరువాత వేగంగా తగ్గుతుంది. దీనివల్ల శరీరం బలహీనంగా అనిపించవచ్చు. కొంతమందికి జీర్ణ సమస్యలు కూడా ఉండవచ్చు. కాబట్టి ఖాళీ కడుపుతో అరటిపండు తినడం కంటే దానితో పాటు కొంత ప్రోటీన్ తీసుకోవడం మంచిది. అరటిపండు నిస్సందేహంగా ఆరోగ్యకరమైన రోజువారీ చిరుతిండి. కానీ ఏ సమయంలో తీసుకుంటారు అనేది కూడా చాలా ముఖ్యం.

బిజినెస్ వాయిస్

# ఊహించని రీతిలో స్టాక్ మార్కెట్లు

## ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు




ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హెూల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జీఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

## జీఎస్టీ 2.0 సంస్కరణలు

## వినియోగ ఆధారిత వృద్ధికి చోదక శక్తి



జీఎస్టీ కౌన్సిల్ తాజా రేట్ల తగ్గింపు ప్రకటించిన నేపథ్యంలో ఆ మేరకు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేస్తామని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ గురువారం ప్రకటనలో తెలిపారు. కంపెనీ రిటైల్ విభాగంలోని అన్ని వస్తువులపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) రేట్ల తగ్గింపును అమలు చేయనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కేంద్రం తీసుకున్న జీఎస్టీ 2.0 సంస్కరణలను ముఖేష్ అంబానీ ప్రశమించారు. ఈ చర్యలు వినియోగ ఆధారిత వృద్ధికి చోదక శక్తిగా అభివర్ణించారు. జీఎస్టీ హేతుబద్ధీకరణ వల్ల వినియోగదారులకు ఉత్పత్తులు, సేవలు మరింత సరసమైనవిగా మారుతాయని, వ్యాపారాలకు కూడా నిర్వహణలోని సంక్లిష్టతను తగ్గిస్తాయని అన్నారు. పన్ను తగ్గింపు ఫలితంగా రిటైల్ రంగంలో వినియోగాన్ని పెంచేందుకు ఉత్ప్రేరకంగా ఉంటుందని, ముఖ్యంగా ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టేందుకు ఇది కీలకమని అంబానీ తెలిపారు. పన్ను తగ్గింపును వినియోగదారులకు అందించేందుకు రిలయన్స్ రిటైల్ కట్టుబడి ఉందని రిలయన్స్ రిటైల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ అన్నారు. ఈ సంస్కరణల ప్రయోజనాలను కస్టమర్లకు పారదర్శకంగా, తక్షణం అందేలా చూస్తామని ఆమె పేర్కొన్నారు.

**16 పైసల నుంచి రూ. 41 కి పెరిగిన షేర్ ధర..**

స్టాక్ మార్కెట్లలో కొన్ని స్టాక్స్ అద్భుతం చేస్తుంటాయి. ఊహించని రీతిలో అనతి కాలంలోనే పెరుగుతూ కాసుల పంట పండిస్తుంటాయి. అయితే ఇక్కడే మనం ఏ స్టాక్ ఎప్పుడు ఎందుకు పెరుగుతుందో అంచనా వేయగలగాలి. ఇందు కోసం.. స్టాక్ మార్కెట్లను జాగ్రత్తగా పరిశీలిస్తుండాలి. ఏదో ఎవరో చెప్పారని గుడ్డిగా నమ్మి ఇన్వెస్ట్ చేయవద్దు. నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం. మరీ ముఖ్యంగా ఆయా కంపెనీల నుంచి వచ్చేటువంటి ప్రకటనలు, ఫలితాలు, పెట్టుబడి వ్యూహాలు ఇలా అన్నింటినీ పరిశీలిస్తూ జాగ్రత్తగా పెట్టుబడి చేయాల్సి ఉంటుంది. ఇంకా స్టాక్ మార్కెట్లలో షార్ట్ టర్మ్ కంటే.. దీర్ఘకాలం మంచి రిటర్న్స్ వస్తుంటాయన్న సంగతి తెలిసిందే. ఇక్కడ ఆయా కంపెనీలు ప్రకటించే బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్, డివిడెండ్ ఇలా పలు కారణాల వల్ల అదనపు లాభాలు ఉంటాయని చెప్పొచ్చు. అందుకే వీటిని పరిగణనలోకి తీసుకోవడం మంచిది. ఇప్పుడు మనం.. దీర్ఘ కాలంలో ఇన్వెస్టర్ల సంపదను భారీగా పెంచిన ఒక స్టాక్ గురించి తెలుసుకుందాం. అదే హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్. ఇటీవలి కాలంలో స్టాక్ మార్కెట్లో ఎన్ని ఒడుదొడుకులు ఉన్నప్పటికీ ఈ స్టాక్ రాణించింది. ఈ కంపెనీ ను నమ్ముకొని ఇన్వెస్ట్ చేసి హెూల్డ్ చేసిన వారికి కాసుల వర్షం కురిపించింది. ఈ స్టాక్ ధర ఒకప్పుడు పైసల్లో ఉండేది. అక్కడినుంచి భారీగా పెరిగిందని చెప్పొచ్చు. 2015 సెప్టెంబర్ నెలలో.. కేవలం 16 పైసలుగా ఉన్న షేరు ధర.. అక్కడినుంచి ఏటా మల్టీ బ్యాగర్ రిటర్న్స్ ఇస్తూ వచ్చింది. ఇప్పుడు దీని ధర రూ. 41.40 వద్ద ఉంది. ఈ క్రమంలో.. అప్పుడు స్టాక్ కొనుగోలు చేసిన వారికి కళ్లుచెదిరే రాబడి



ఇచ్చింది. అంటే 10 సంవత్సరాల కిందట ఇందులో ఒకేసారి రూ. 1 లక్ష ఇన్వెస్ట్ చేసిన వారికి ఇప్పుడు రూ. 2.59 కోట్లు వచ్చాయి. 2024లో ఈ కంపెనీ 1:10 రేషియోలో బోనస్ షేర్లు ప్రకటించింది. అంటే ఇన్వెస్టర్ దగ్గర 10 ఈక్విటీ షేర్లు ఉంటే.. వారికి దానిపై ఒక్కో షేరు ఉచితంగా లభించేది. దీని వల్ల స్టాక్ ధర తగ్గి మరింత అందుబాటులోకి వచ్చింది. గురువారం సెషన్.. ఈ స్టాక్ ధర స్వల్పంగా పెరిగి రూ. 41.40 వద్ద స్థిరపడింది. గత ఐదేళ్లలో మరింత ఎక్కువగా ఏకంగా 41,130 శాతం పెరిగినా.. ఏడాది నుంచి చూస్తే పడిపోతోంది. ఏడాదిలో ఈ స్టాక్ 17 శాతం తగ్గింది. నెలలో 10 శాతం, 6 నెలల్లో 20 శాతం పతనమైంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 63.90 కాగా.. కనిష్ట ధర రూ. 32 గా ఉంది. ఇక కంపెనీ మార్కెట్ విలువ చూస్తే రూ. 948.78 కోట్లుగా ఉంది.

# వినియోగదార్లకు జీఎస్‌టీ ప్రయోజనాలు

జీఎస్‌టీ రేట్ల మార్పు వల్ల కలిగే పూర్తి ప్రయోజనాలను వినియోగదార్లకు కచ్చితంగా బదలాయించాలని పరిశ్రమకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి మంత్రి పీయూశ్ గోయల్ సూచించారు. స్వాతంత్ర్యం వచ్చాక.. అతిపెద్ద సంస్కరణ ఇదేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జీఎస్‌టీ సంస్కరణల వల్ల దాదాపు అన్ని రంగాల్లోనూ గిరాకీ పెరుగుతుందని, తద్వారా ఆర్థిక వృద్ధికి మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు. గురువారమిక్కడ జరిగిన మెడ్‌టెక్ ఎక్స్‌పో, ఐఫెక్స్ 2025, భారత్ న్యూట్రావర్స్ ఎక్స్‌పో 2025లో ఆయన మాట్లాడారు. 'వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. 2047 కల్లా ప్రస్తుత 4 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ నుంచి 30 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరుతుంది. జీఎస్‌టీ సంస్కరణలతో రైతు నుంచి ఎమ్ఎస్ఎమ్ఈల వరకు పలు రంగాలపై ప్రభావం కనిపిస్తుంది. దేశంలోని ప్రతీ వినియోగదారుకు లబ్ధి చేకూరుతుంది. 140 కోట్ల మంది పౌరులకు నాణ్యమైన జీవితాన్ని ఈ దీపావళి కానుక ఇస్తుంద'న్నారు. మేం బదిలీ చేస్తాం: దాదాపు ఎఫ్ఎమ్‌సీజీ కంపెనీలన్నీ వినియోగదార్లకు ప్రయోజనాన్ని బదిలీ చేస్తామని చెప్పాయి. మదర్‌డెయిరీ కూడా తమ అన్ని ఉత్పత్తులపై జీఎస్‌టీ తగ్గింపు ప్రయోజనాలను బదిలీ చేస్తామని తెలిపింది. తోలు ఉత్పత్తులపై పన్ను రేటును 12% నుంచి 5 శాతానికి తగ్గించిన నేపథ్యంలో, రూ.1,000లోపు ఉత్పత్తులపై ఈ ప్రయోజనాన్ని గడువుకన్నా ముందే వినియోగదారులకు బదిలీ చేస్తున్నట్లు బాటా తెలిపింది. 22 దాకా కొనుగోళ్లు ఆపాలా?: సబ్బుల నుంచి చిన్న కార్ల వరకు సుంకాలు తగ్గిన నేపథ్యంలో.. కారు కానీ టీవీ కానీ కొనాలంటే ఈ నెల 22 వరకూ ఆగాలా? అన్న అనుమానం రావొచ్చు. దీనిపై విశ్లేషకులు ఏమంటున్నారంటే.. 'చట్టప్రకారం.. 22 నుంచే ఇన్‌వాయిస్‌లలో సవరించిన జీఎస్‌టీ రేటు కనిపిస్తుంది. ఆ తేదీ తర్వాత పంపిణీదార్ల వద్ద ఏదైనా పెండింగ్‌లో ఉన్నా కూడా రిటైలర్లు మాత్రం పాత రేటును ఛార్జీ చేయలేరు.



అయితే వినియోగదార్లు, తగ్గిన రేట్లను పరిశీలించుకుంటే మంచిద'ని చెబుతున్నారు. 21 వరకూ ప్రస్తుత రేట్లు ఉంటాయి కాబట్టి.. దాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు.

---

# కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్.. ఓపెనర్లుగా బాబర్ ఆజం, జైశ్వాల్

ఆసియాకప్-2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో అబుదాబి వేదికగా అఫ్గానిస్తాన్, హాంకాంగ్ జట్లు తలపడనున్నాయి. ఈ టోర్నీ కోసం భారత జట్టు కూడా యూఏఈ గడ్డపై అడుగు పెట్టింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత బృందం.. శుక్రవారం సాయంత్రం దుబాయ్‌లోని ఐసీసీ ఆకాడమీలో తొలి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనుంది. టీమిండియా తమ మొదటి మ్యాచ్‌లో సెప్టెంబర్ 10న దుబాయ్ వేదికగా యూఏఈతో తలపడనుంది. అయితే ఈ ఖండాంతర టోర్నీకి చాలా మంది స్టార్ ప్లేయర్లు దూరమయ్యారు. ముఖ్యంగా భారత జట్టులో కీలక ఆటగాళ్లు యశస్వి జైశ్వాల్, శ్రేయస్ అయ్యర్.. పాక్ జట్టులో మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజం, నషీంలకు చోటు దక్కకపోవడం అందరని ఆశ్చర్యపరిచింది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న జైశ్వాల్‌ను సెలక్టర్లు స్టాండ్‌బై జాబితాలో చేర్చారు. అయ్యర్‌ను అయితే పూర్తిగా పరిగణలోకి తీసుకో లేదు. ఇప్పటికి భారత జట్టు సెలక్షన్‌పై విమర్శలు వస్తూనే



ఉన్నాయి. అయితే ఆసియాకప్‌కు ఎంపిక కాని ఆటగాళ్లతో కూడిన ప్లేయింగ్ ఎలెవన్ జాబితా ఒకటి సోషల్ మీడియాలో వైరలవుతోంది.

**కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్..**

ఈ ప్లేయింగ్ ఎలెవన్‌లో భారత్ నుంచి యశస్వి జైశ్వాల్, శ్రేయస్ అయ్యర్, వాషింగ్టన్ సుందర్, సిరాజ్‌కు చోటు దక్కగా.. పాక్ నుంచి రిజ్వాన్, బాబర్, కమ్రాన్ గుఆల్, నసీం షాకు అవకాశమిచ్చారు. అదేవిధంగా బంగ్లాదేశ్ నుంచి మెహది హసన్ మిరాజ్, నహిద్ రాణా.. శ్రీలంక నుంచి ఏంజులో మాథ్యూస్ ఈ తుది జట్టులో ఉన్నారు. ఈ జట్టుకు కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేశారు. ఓపెనర్లుగా జైశ్వాల్, బాబర్ ఆజం ఉండగా.. ఫస్ట్ డౌన్‌లో అయ్యర్‌కు ఛాన్స్ దక్కింది. ఇక మూడో స్థానంలో రిజ్వాన్, నాలుగో స్థానంలో కమ్రాన్ గులాం ఉన్నారు. ఆల్‌రౌండర్ల కోటాలో మాథ్యూస్, మెహది హసన్ మిరాజ్, సుందర్‌లకు అవకాశం దక్కింది. ఫాస్ట్ బౌలర్లుగా నసీం షా, సిరాజ్, రాణాలకు చోటు లభించింది.

యశస్వి జైస్వాల్, బాబర్ ఆజం, శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), మహ్మద్ రిజ్వాన్, కమ్రాన్ గులామ్, ఏంజెలో మాథ్యూస్, మెహిదీ హసన్ మిరాజ్, వాషింగ్టన్ సుందర్, నసీమ్ షా, మహ్మద్ సిరాజ్, నహిద్ రాణా

## ఇంగ్లండ్‌కు డేంజర్ బెల్స్.. వన్డే వరల్డ్ కప్‌కు డైరెక్ట్ ఎంట్రీ కష్టమే!?

ఐసీసీ వన్డే ప్రపంచకప్-2027కు ఇంగ్లండ్ జట్టు నేరుగా అర్హత సాధిస్తుందా? లేదా క్వాలిఫయింగ్ రౌండ్‌లో ఆడుతుందా? అన్న చర్చ ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో నెలకొంది. ఇటీవల కాలంలో ఇంగ్లండ్ జట్టు దారుణ ప్రదర్శన ఇందుకు కారణం. టీ20, టెస్టుల్లో పర్వాలేదన్పి స్తున్న ఇంగ్లీష్ జట్టు.. వన్డేల్లో మాత్రం పూర్తిగా తెలిపోతుంది. 2019 ఛాంపియన్స్ అయిన ఇంగ్లండ్ ప్రస్తుతం వరుస ఓటములతో సతమతమవుతోంది. తాజాగా గురువారం లార్డ్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో 5 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి పాలైంది. దీంతో 2-0 తేడాతో బ్రూక్ సేన సిరీస్‌ను కోల్పోయింది. 1998 తర్వాత సౌతాఫ్రికాపై ఇంగ్లండ్ వన్డే సిరీస్‌ను కోల్పోడం ఇదే తొలిసారి. వన్డే ప్రపంచకప్-2023 తర్వాత ఇప్పటివరకు 21 వన్డేలు ఆడిన ఇంగ్లండ్ కేవలం 7 మాత్రమే గెలిచింది. ఈ ఫలితాలు బట్టి వన్డే ఫార్మాట్‌లో ఇంగ్లండ్ ప్రదర్శన ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో కూడా ఇంగ్లండ్ గ్రూపు స్టేజిలోనే ఇంటిముఖం పట్టింది. దీంతో జోస్ బట్లర్ కెప్టెన్సీ తప్పుకొన్నాడు. అతడి స్థానంలో యువ హ్యారీ బ్రూక్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. అయినప్పటికి ఇంగ్లీష్ జట్టు తలరాత మారలేదు. ఇప్పుడు సౌతాఫ్రికాతో సిరీస్‌ను కోల్పోవడంతో 2027 వరల్డ్ కప్ కు నేరుగా అర్హత సాధించే అవకాశాలను ఇంగ్లండ్ సంక్లిష్టం చేసుకుంటుంది. వన్డే ప్రపంచకప్-2027కు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ మెగా టోర్నీలో మొత్తం 14 జట్లు పాల్గొంటాయి. వీటిని రెండు



గ్రూపులుగా విభజిస్తారు. ప్రతీ గ్రూపులో ఏడు జట్లు చొప్పున ఉంటాయి. ఇందులో ఎనిమిది జట్లు ర్యాంకింగ్, మరో రెండు జట్లు ఆతిథ్య హెూదాలో అర్హత సాధిస్తాయి. మరో నాలుగు జట్లు క్వాలిఫయర్ రౌండ్స్ నుంచి ప్రధాన టోర్నీలో అడుగుపెడతాయి. ఆతిథ్య హెూదాలో దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్ అర్హత సాధిస్తాయి. అయితే నమీబియా ఆతిథ్యమిస్తున్నప్పటికి ఇంకా ఐసీసీ సభ్య దేశం కాకపోవడంతో క్వాలిఫయర్స్ ఆడాల్సిందే.

**ఆఖరి స్థానంలో ఇంగ్లండ్..**

ఇక ప్రస్తుతానికి ఐసీసీ వన్డే ర్యాకింగ్స్‌లో టాప్-8లో భారత్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, అఫ్గానిస్తాన్, ఇంగ్లండ్ ఉన్నాయి. సౌతాఫ్రికా ఎలాగో నేరుగా అర్హత సాధిస్తుంది కాబట్టి ర్యాంకింగ్‌తో సంబంధం లేదు. అయితే ఇంగ్లండ్ మాత్రం 86 రేటియింగ్ పాయింట్లతో ఎనిమిదో స్థానంలో ఉంది. ఇంగ్లండ్ తర్వాతి స్థానంలో వెస్టిండీస్(80), బంగ్లాదేశ్(77) ఉంది. ఇంగ్లండ్, విండీస్, బంగ్లాదేశ్‌కు మధ్య పెద్దగా రేటింగ్ పాయింట్లు తేడా లేవు. ఇప్పటినుంచి అయినా ఇంగ్లండ్ వన్డేల్లో మెరుగైన ప్రదర్శన చేయకపోతే పదో స్థానానికి పడిపోతుంది. దీంతో ఇంగ్లీష్ జట్టు క్వాలిఫయర్స్ ఆడాల్సి వుంటుంది. ఒకవేళ రాబోయో సిరీస్‌లలో విజయాలు సాధిస్తే ఇంగ్లండ్ నేరుగా అర్హత సాధిస్తుంది. ప్రపంచకప్‌కు ముందు ఇంగ్లండ్ న్యూజిలాండ్, శ్రీలంక, భారత్‌తో సిరీస్‌లో ఆడనున్నారు. శ్రీలంకతో రెండు సార్లు వన్డే సిరీస్‌లో ఇంగ్లండ్ తలపడనుంది.

క్రీడా వాయిస్

## ఏడో వరల్డ్ కప్‌పై గురి.. ఆల్‌రౌండర్లతో వచ్చేస్తున్న ఆస్ట్రేలియా..!



ఐసీసీ టోర్నీల్లో తిరుగులేని ఆస్ట్రేలియా మరోసారి వన్డే వరల్డ్ కప్ లక్ష్యంగా సిద్ధమవుతోంది. ఇప్పటికే ఏడుసార్లు విజేతగా నిలిచిన ఆసీస్ పటిష్టమైన స్క్వాడ్‌తో భారత్‌కు వస్తోంది. అలీసా హేలీ కెప్టెన్‌గా శుక్రవారం సెలెక్టర్లు పదిహేను మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేశారు. ఎప్పటిలానే ఇప్పుడు కూడా మ్యాచ్ విన్నర్లు అయిన ఆల్‌రౌండర్లకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. గాయం నుంచి కోలుకున్న లెఫ్టార్మ్ స్పిన్నర్ సోఫీ మొలినెక్స్ డార్సీ బ్రౌన్, జార్జియా వరేహమ్‌లను వరల్డ్ కప్ స్క్వాడ్‌లోకి తీసుకున్నారు. 'వరల్డ్ కప్ స్క్వాడ్ ఎంపికలో మేము అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకున్నాం. భారత్, శ్రీలంకలో స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారని తెలుసు. అందుకే.. సోఫీ మొలినెక్స్‌కు స్క్వాడ్‌లో చోటిచ్చాం. గాయం నుంచి కోలుకుంటున్న ఆమె వరల్డ్ కప్ వరకూ ఫిట్‌నెస్ సాధిస్తుందనే నమ్మకం మాకుంది అని ఆస్ట్రేలియా జాతీయ సెలెక్టర్ షాన్ ఫ్లెగ్లర్ వెల్లడించాడు. ప్రపంచ కప్‌లో అధిపత్యం చెలాయించే ఆసీస్ ఈసారి కూడా మెగా టోర్నీకి పక్కా ప్లాన్‌తో వస్తోంది. టాపార్డర్‌లో దంచికొట్టేందుకు అలీసా హేలీ, డార్సీ బ్రౌన్, ఫొబే లిచ్‌ఫీల్డ్ ఉన్నారు. తహ్లియా మెక్‌గ్రాత్, జార్జియా వరేహం, ఎలీసా పెర్రీ, అషే గార్డ్‌నర్ ఆల్‌రౌండర్లుగా ఇరగదీయడం ఖాయం. మేఘన్ షట్, సథర్‌లాండ్, జార్జియా వొల్‌తో కూడిన పేస్ దళం కూడా పటిష్టంగానే ఉంది. ఆస్ట్రేలియా స్క్వాడ్ : అలీసా హేలీ(కెప్టెన్), తహ్లియా మెక్‌గ్రాత్(వైస్ కెప్టెన్), డార్సీ బ్రౌన్, అషే గార్డ్‌నర్, కిమ్ గార్త్, గ్రేస్ హ్యారిస్, అలనా కింగ్, ఫొబే లిచ్‌ఫీల్డ్, సోఫీ మొలినెక్స్, బేత్ మూనీ, ఎలీసా పెర్రీ, మేగన్ షట్, అనాబెల్ సథర్‌లాండ్, జార్జియా వొల్, జార్జియా వరేహమ్. వరల్డ్ కప్ ముందు భారత జట్టుతో ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ఆడనుంది. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం వరల్డ్ కప్ స్క్వాడ్‌కు అదనంగా మరో ఇద్దరిని తీసుకున్నారు. ఆల్‌రౌండర్ చార్లీ నాట్, వికెట్ కీపర్ %-% బ్యాటర్ అయిన నికొలే ఫాల్టమ్‌ను ఎంపిక చేశారు. ఈ ఇద్దరూ వరల్డ్ కప్ టోర్నీ ప్రారంభం కాగానే స్వదేశానికి బయల్దేరుతారు. మెగా టోర్నీ లీగ్ దశలో అక్టోబర్ 1న న్యూజిలాండ్‌తో ఆసీస్ తలపడనుంది. ఇప్పటివరకూ ఆస్ట్రేలియా 1978, 1982, 1988, 1997, 2005, 2013, 2022లో వలర్డ్ కప్ ట్రోఫీని ముద్దాడింది.




# ఓటీటీలో హారర్, కామెడీ సినిమా..




టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సినిమా 'బకాసుర రెస్టారెంట్'.. ఆగష్టు 8న థియేటర్‌లోకి వచ్చిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన కూడా వచ్చేసింది. ఎస్‌జే శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటించాడు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్ ముఖ్యపాత్రల్లో నటించారు. 'బకాసుర రెస్టారెంట్' హారర్, థ్రిల్లర్, మైథాలజీ కాన్సెప్ట్‌తో స్టోరీ ఉంటుంది. అయితే, ప్రేక్షకులకు పెద్దగా కనెక్ట్ కాలేదు. కానీ, ఓటీటీ ప్రేక్షకులకు నచ్చే ఛాన్స్ ఉంది. సెప్టెంబర్ 12న 'సన్‌నెక్స్ట్' (%ాబఅ చీశు%)లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటన వచ్చేసింది. మన స్నేహితుడు అనివార్య కారణాల వల్ల మనకు దూరమైతే ఎంతటి బాధ ఉంటుందో ఈ సినిమాలో చూపించారు. ఆపై కామెడీ ఎటూ ఉండటంతో ఓటీటీ ప్రేక్షకులకు మంచి కాలక్షేపాన్ని ఇచ్చే సినిమా అని చెప్పవచ్చు. పరమేశ్వర్(ప్రవీణ్) ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. నలుగురు స్నేహితులతో కలిసి ఓ రూమ్‌లో ఉంటూ ఇష్టం లేకపోయినా డబ్బుల కోసం ఆ జాబ్ చేస్తుంటాడు. ఎప్పటికైనా ఓ రెస్టారెంట్ పెట్టాలనేది ఆయన కోరిక. ఓ సారి తన కోరికనే స్నేహితులతో పంచుకోగ.. డబ్బుల కోసం యూట్యూబ్ లో ఘోస్ట్ వీడియోలు చేద్దామని సలహా ఇస్తారు. అనుకున్నట్లే మొదటి వీడియో బాగా వైరల్ అవుతుంది. రెండో వీడియో కోసం ఓ హౌాస్ట్ హౌస్‌కి వెళ్తారు. అక్కడ వీరికి ఒక తాంత్రిక పుస్తకం దొరుకుతుంది. దాన్ని వాడి డబ్బులు సంపాదించుకోవాలనుకుంటారు. అందులో రాసి ఉన్నట్లుగా మంత్ర పూజ చేయగా.. నిమ్మకాయలోకి 200 ఏళ్ల క్రితం నాటి ఆత్మ వస్తుంది. ఆ ఆత్మకు ఆకలి ఎక్కువ. ఇంట్లో ఉన్న ఫుడ్ అంతా తినేస్తుంది. ఆ

# భగత్ సింగ్ వేగం బాగుందయ్యా

ఎప్పుడు ఏ సమయంలో పవన్ కళ్యాణ్ బిజీ అవుతారో తెలియదు కాబట్టి తనకిచ్చిన బంగారం లాంటి డేట్లను వృథా చేయకుండా దర్శకుడు హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్ సింగ్ ని పరుగులు పెట్టిస్తున్నారు. ఈ ఏడాది విడుదల లేకపోయినా పోస్ట్ ప్రొడక్షన్ కి ఎక్కువ సమయం కేటాయించి ప్రమోషన్ల కోసం ప్రత్యేక ప్లానింగ్ లో ఉన్నట్టు ఇన్ సైడ్ టాక్. ఇటీవలే ఒక పాట షూట్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మొన్న పవన్ పుట్టినరోజుకి విడుదల చేసింది దాని స్టిల్లే. నిజానికి స్టెప్పుతో కూడిన చిన్న వీడియోని వదలాలనే ఆలోచన వచ్చిందట గాని ఓజి ఫీవర్ లో ఉన్న ఫ్యాన్స్ ని డిస్టర్బ్ చేయడం ఇష్టం లేక పోస్టర్ తో సరిపెట్టారు.ఇప్పుడు మరో సాంగ్ కోసం రంగం సిద్ధమైపోయింది. దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో శనివారం నుంచి దీని షూట్ మొదలుపెట్టబోతున్నట్టు సమాచారం. ఇందులో కూడా క్రేజీ నృత్య భంగిమలు ఉంటాయని తెలిసింది. హరీష్ శంకర్ ముందు పలు సవాళ్లున్నాయి. తేరి రీమేకనే ప్రచారం ఉస్తాద్ భగత్ సింగ్ హైప్ మీద తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిది ఒరిజినల్ కథని ఆయన చెబుతున్నారు కానీ తెరమీద చూశాక తప్ప అభిమానులు నమ్మలేని పరిస్థితి. ఇదలా ఉంచితే హైప్ లో పీక్స్ ని చూసిన ఓజి తర్వాత వస్తున్న సినిమాని హరీష్ శంకర్ డైరెక్ట్ చేశారు. సో ఆ హిట్టుని హీటుని అదే రీతిలో కొనసాగించాలి. అందుకే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండేలా స్క్రిప్ట్ లో పలు మార్పులు చేసుకున్న హరీష్ శంకర్ మీద గబ్బర్ సింగ్ రేంజ్ విజయం ఇవ్వాల్సిన అతి పెద్ద బాధ్యత నెత్తి మీద ఉంది. ఇవి కాకుండా మిస్టర్ బచ్చన్ చేసిన గాయం పెద్దదే. రవితేజకో మర్చిపోలేని హిట్టు పడుతుందనుకుంటే పెద్ద డిజాస్టర్ దక్కింది.



# హైప్ పెంచుతున్న హీరోయిన్ పోస్ట్

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ చిత్ర శుక్ల 'దక్ష' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెడికల్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాలో మంచు లక్ష్మీ ప్రసన్న, సిద్ధిఖీ, కలెక్షన్ కింగ్, పద్మశ్రీ అవార్డు గ్రహిత మోహన్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. డైమండ్ రత్నబాబు అందించిన కథతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విశ్వంత్, మహేష్, విరేన్, తంబి దొరై, సముద్రఖని, కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మంచు ఎంటర్టైన్మెంట్స్, శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అచ్చు రాజమణి సంగీతం అందిస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ మూవీ మేకర్స్ హీరోయిన్ చిత్ర శుక్ల పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. ఇందులో ఆమె 'మిథిలా' పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ చిత్ర ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "మిథిలా ముఖం అమాయకంగా కనిపిస్తుంది. కానీ మీరు తెలుసు అనుకున్న.. ప్రతి దాన్ని బద్దలు కొట్టే రహస్యాలతో ఆమె పాత్ర ఉండబోతుంది. ప్రపంచంలో సున్నితమైన స్వరంతో ఉంటుంది. కానీ ఆమె సైలెన్స్‌ను బలహీనతగా పొరపాటు పడకండి. నియమాలను తిరగరాయడానికి 'దక్ష' మీ ముందుకు వస్తోంది" అనే క్యాప్షన్ జత చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రేక్షకుల్లో హైప్ పెంచుతోంది.

# ఓనం స్పెషల్.. దిల్ రాజు భార్య చీరకట్టులో మెరిసిపోయిందిగా..!

ఈ ఏడాది సెప్టెంబర్ 5న మూడు పండుగలు ఒకేసారి రాగా, దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. నేడు ఉపాధ్యాయ దినోత్సవం, మిలాద్-ఉన్-నబి, కేరళ రాష్ట్రంలో ఓనం.. ఈ మూడు వేడుకలు ఒకే రోజు రావడం విశేషం. ఇందులో ఓనం పండుగ కేరళలో చాలా ఫేమస్. కేరళలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ పండుగని మలయాళీలు చాలా సంతోషంగా జరుపుకుంటారు.అయితే ఈ పండుగ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు భార్య తేజస్వినీ ఎంతో అందంగా ముస్తాబై సోషల్ మీడియాలో మెరిసింది. కేరళ ట్రెడిషనల్ వైట్ అండ్ గోల్డ్ చీరకట్టులో తేజస్వినీ ఆకట్టుకుంది. తన పండుగ లుక్ ఫొటోలు సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ, అందరికీ "ఓనం శుభాకాంక్షలు" తెలిపింది. ఓనం పండుగను పురస్కరించుకుని పలువురు సినీ ప్రముఖులు కూడా బ్యూటీఫుల్ మూమెంట్స్ ని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటున్నారు. తేజస్విని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. "అందం అంటే ఇదే", "సింపుల్ అండ్ ఎలిగెంట్", "మలయాళ అమ్మాయి అనిపిస్తోంది" అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. గతంతో పోలిస్తే తేజస్వినీ ఇప్పుడు సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా మారింది. తన పర్సనల్ మరియు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను తరచూ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటోంది. ఓనం అంటే కేవలం పండుగ మాత్రమే కాదు, అది కేరళ సంస్కృతి, సంప్రదాయం.ఇది మహాబలి చక్రవర్తి ఆగమనాన్ని స్వాగతించే సందర్భం. సంప్రదాయ వస్త్రధారణ, పూకలం (పూల ముగ్గులు), సద్య (విందు భోజనం)లతో మలయాళీలు ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ విధంగా, దిల్ రాజు భార్య తేజస్వినీ తన ట్రెడిషనల్ లుక్‌తో ఓనం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతంలో ఎక్కువగా భర్త దిల్ రాజు, తనయుడు అన్వి రెడ్డితో కలిసి దిగిన ఫోటోలు లేదా వీడియోలు షేర్ చేసేది తేజస్విని. కానీ ఇప్పుడు ఆవిడ పర్సనల్ ఫోటోలు ఎక్కువగా షేర్ చేస్తున్నారు.అవి తెగ వైరల్ అవుతున్నాయి.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com